అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 18-8-2023

సంపుటి : 9 | సంచిక : 229 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

మరో కీలక విజయం

చంద్రయాన్-3 నుంచి విడిపోయిన ల్యాండర్ మాడ్యూల్ విక్రమ్



న్యూఢిల్లీ : భారత్ ప్రయోగించిన చంద్రయాన్-3 మిషన్ మరో కీలక విజయం సాధించింది. ఈ అంతరిక్ష నౌకలోని ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విక్రమ్ గురువారం విజయవంతంగా ...11లో



ఆట మొదలైంది...



ఎన్నికల కోసం బీఆర్ఎస్..కాంగ్రెస్ వ్యూహాలు... క్షేత్రస్థాయిలో ఆశావహుల హడావుడి

అసెంబ్లీ ఎన్నికలకు అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ వడివడిగా అడుగులేస్తున్నాయి. ప్రజలకు ఇచ్చే హామీలు, వాగ్దానాల దగ్గర్నుంచి అభ్యర్థుల ఎంపిక, జాబితాల ప్రకటన వరకూ ఒకరి మీద మరొకరు పై చేయి సాధించేందుకు ఆ రెండు పార్టీలూ వ్యూహ ప్రతివ్యూహాలను పన్నుతున్నాయి. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కేసీఆర్... శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నారని సమాచారం. కుదరకపోతే సోమవారం (ఈనెల 21న) ఆయన లిస్టును కచ్చితంగా విడుదలచేస్తారని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలంతా కారెక్కటం వంటి కారణాల రీత్యా.. ఈసారి అలాంటి చేదు అనుభవం ఎదురుకాకుండా ఉండేందుకు కాంగ్రెస్ తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. లీడర్లు, ముఖ్యులు చేజారకుండా చూసుకునేందుకు 'బాండ్ పేపర్' పాలసీని ఆ పార్టీ ముందుకు తెచ్చింది. ఈ రెండు పార్టీలకు చెందిన సీనియర్లు, సిట్టింగులు, ఆశావహులు మాత్రం... సీటు తమకే దక్కుతుందనే ఆశతో క్షేత్రస్థాయిలో హడావుడి చేస్తుండటం గమనార్హం.

కారులో సీటెవరికో..?

అభ్యర్థుల ఖరారుపై సీఎం కేసీఆర్ కసరత్తు పూర్తి : నేడు తొలి జాబితా...?

- బీఆర్ఎస్ నేతల గుండెల్లో గుబులు
- మొత్తం 105 మందితో ఫస్ట్ లిస్టు
- కుదరకపోతే 21న అంటున్న నేతలు
- వర్కింగ్ ప్రెసిడెంట్ చుట్టూ సిట్టింగుల చక్కర్లు
- అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు నానా పాట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిట్టింగులది ఒక బాధ.. సీటు కోసం ఎదురు చూస్తున్న వారిది మరో బాధ...' అన్నట్టుంది అధికార బీఆర్ఎస్‌లో పరిస్థితి. కేసీఆర్ సారు మనసులో ఏముందో..? ఆయన ఈసారి ఎవరిని కరుణిస్తారో.. ఎవరికి సీటిస్తారో తెలియక నేతలు సతమతమైపోతున్నారు. ప్రజలతో మమేకం కావటం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయటంతోపాటు సర్వేలు, బలాబలాలు, గెలుపోటముల ఆధారంగానే ఈసారి అసెంబ్లీ టిక్కెట్లను కేటాయిస్తామంటూ బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ మొదటి నుంచీ చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో ఏయే ప్రాతిపదికల ఆధారంగా తమకు సీటు దక్కుతుందో..ఏయే కొలమానాల ఆధారంగా అది దూరమవుతుందో తెలియక ఎమ్మెల్యేలు, ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఎలాగైనా సీటు దక్కించుకోవాలనే ఉద్దేశంతో ప్రగతి భవన్ చుట్టూ వారు చక్కర్లు కొడుతున్నారు. కుదిరితే సీఎం కేసీఆర్‌ను, కుదరకపోతే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసేందుకు తహతహలాడుతున్నారు. తద్వారా వారిని ప్రసన్నం చేసుకునేందుకు నానాపాట్లు పడుతున్నారు. అయితే గత కొద్ది రోజులుగా ప్రచారంలో ఉన్నట్టుగా అధినేత కేసీఆర్... శుక్రవారం 105 మంది పేర్లతో తొలి జాబితాను ప్రకటిస్తారనే వార్తలు జోరందుకున్నాయి. మంచి రోజులు, తిథులు, నక్షత్రాలు, మూఢాలు తదితరాంశాలపై నమ్మకమున్న కారు సారు... శుక్రవారమే (శ్రావణ మాసం మంచిదనే నమ్మకంతో) తొలి జాబితాను విడుదల చేసే అవకాశముందని బీఆర్ఎస్‌లోని సీనియర్లు చెబుతున్నారు. మరోవైపు ఆయన అదృష్ట సంఖ్య ఆరు కాబట్టి.. అది కలిసొచ్చే విధంగా 105 (ఒకటి ప్లస్, సున్నా ప్లస్, ఐదు) మందితో ఫస్ట్ లిస్టును విడుదల చేయనున్నారని వారు చెబుతున్నారు. 2018లో ముందస్తు వెళ్లినప్పుడు కూడా ...11లో

బాండ్ ఇస్తేనే బీ ఫారం

స్పీకర్ ఫార్మాట్‌లో లేఖ కూడా... ఎంపికైన అభ్యర్థులకు కాంగ్రెస్ కొత్త మెలిక

- గతానుభవాల నేపథ్యంలో అధిష్టానం ఆలోచన
- అంతర్గత సర్వేల మేరకే అభ్యర్థుల ఎంపిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికలకు కాంగ్రెస్ తన టీమ్‌ను సిద్ధం చేసుకుంటున్నది. ఇప్పటికే మొదటి జాబితా రెడీ అయ్యిందనే ప్రచారం జరుగుతున్నది. అధికార పార్టీని ఎదుర్కొనేందుకు మెరికల్లాంటి అభ్యర్థులను ఎంపిక చేసుకోబోతున్నట్టు పార్టీలు నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో వారికి కొన్ని షరతులు వర్తిస్తాయన్న చర్చ పార్టీ నేతల్లో ఉన్నది. పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు బీ ఫారం ఇచ్చే క్రమంలో బాండ్ పేపర్, స్పీకర్ ఫార్మట్‌లో పార్టీకి లేఖ సమర్పించాలనే మెలిక పెట్టే యోచన చేస్తున్నట్టు తెలుస్తున్నది. వాటిని కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర నాయకత్వానికి అధిష్టానం సంకేతాలిస్తున్నట్టు వినిపిస్తున్నది.కాగా అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఆయా నియోజకవర్గాల్లో పోటీ పడుతున్న అభ్యర్థుల పనితీరుపై అంతర్గత సర్వేలు చేయిస్తున్నది. ఆ నివేదిక ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామంటూ ఇప్పటికే రేవంత్‌రెడ్డితోపాటు ఏఐసీసీ నేతలు కూడా ప్రకటించారు. అంగ, అర్థబలంతోపాటు ప్రజల్లో పలుకుబడి ఉండాల్సిందే...అదనంగా పార్టీ విధించిన షరతులను అంగీకరించాల్సిందేనంటూ ఏఐసీసీ సంకేతాలిస్తున్నది. పార్టీ పెడుతున్న షరతులను కొంత మంది నేతలు లైట్‌గా తీసుకుంటున్నట్టు కనిపిస్తున్నది. ఇలాంటి షరతులతో పోయే వాడిని ఆపగలమా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అధిష్టానం చెబుతున్న కారణాలు మరోలా ఉన్నాయి.

పాయలా వచ్చి వరదలా మారిన బీఆర్ఎస్

కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో బీఆర్ఎస్ పాయలా అధికారంలోకి వచ్చి క్రమంగా వరదలా మారింది. 63 స్థానాలను గెలుచుకుని అధికారం చేపట్టి తర్వాత కాంగ్రెస్, టీడీపీ, స్వతంత్ర్య సభ్యులను కారెక్కించుకున్న విషయం తెలిసిందే. 2014 ఎన్నికల్లో 21 మంది కాంగ్రెస్ అభ్యర్థులు విజయసాధించారు. అందులో ఏడుగురు గులాబీ కండువా కప్పుకున్నారు. 2018లో 19 మంది అభ్యర్థులు గెలుపొందితే, ఏకంగా 12 మంది సభ్యులు కట్టకట్టుకుని కారెక్కారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష ...11లో



19న స్టీల్ బ్రిడ్జి ప్రారంభం

నాయిని నర్సింహారెడ్డి పేరు ఖరారు

నవతెలంగాణ - అడిక్ మెట్

హైదరాబాద్ నగరంలో వీఎస్టీ నుంచి ఇందిరాపార్క్ వరకు నిర్మించిన అతిపెద్ద స్టీల్ బ్రిడ్జిని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈనెల 19న ప్రారంభించనున్నారు. గురువారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రకటించారు. రూ. 426 కోట్లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణం విశ్వ నగరానికి తలమానికంగా నిలుస్తుందన్నారు. ఇదిలా ఉండగా, పొడవైన స్టీల్ బ్రిడ్జికి తెలంగాణ తొలి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరును ఖరారు చేశారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. నాయిని సేవలను దృష్టిలో ఉంచుకొని ఆయన పేరును బ్రిడ్జికి పెట్టేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

ద్వేషపూరిత ప్రసంగాలపై

సుప్రీంకోర్టుకు సీపీఐ(ఎం)

పిటిషన్ దాఖలు చేసిన బృందాకరత్, కెఎం తివారీ





వివరాలు 11లో..

మణిపూర్‌కు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

నేటి నుంచి మూడు రోజుల పాటు పర్యటన

వివరాలు 11లో..



న్యాయశాఖకు ఆర్టీసీ బిల్లు

- ఆ శాఖ సిఫారసుల మేరకు నిర్ణయం
- స్పష్టంచేసిన రాజ్‌భవన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్ఆర్టీసీ బిల్లు-2023తో పాటు మరో నాలుగు బిల్లుల విషయంలో గతంలో గవర్నర్ సూచించిన సూచనలపై న్యాయశాఖ కార్యదర్శి సిపార్సుల మేరకే నిర్ణయం ఉంటుందని రాజ్‌భవన్ స్పష్టంచేసింది. ఆర్టీసీ బిల్లును రాష్ట్రపతి సమ్మతి కోసం పంపినట్టు మీడియాలో వస్తున్న వార్తలను రాజ్‌భవన్ వర్గాలు ఖండించాయి. అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలు, ఆర్టీసీ ఉద్యోగులకు రాజ్‌భవన్ సూచించింది.టీఎస్ ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఆర్టీసీ బిల్లు-2023ను రూపొందించింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఆ బిల్లును గవర్నర్ పరిశీలన కోసం అసెంబ్లీ కార్యదర్శి రాజ్‌భవన్‌కు ...11లో

సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం తాడోపేడో

15లక్షల రవాణా కార్మికుల కుటుంబాల సత్తా చూపిస్తాం..

- ఓలా, ఊబర్, పోర్టర్ యాప్‌లను నిషేధించాలి
- కేరళ తరహాలో ప్రభుత్వమే ఒక యాప్‌ను తేవాలి
- తొమ్మిదేండ్లుగా ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు ఏం చేశారు?
- సమస్యలు పరిష్కరించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తాం : తెలంగాణ రాష్ట్ర రవాణారంగ కార్మిక సంఘాల జేఏసీ





మాట్లాడుతున్న తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్

నవతెలంగాణ-సిటీబ్యూరో

"ఆటో, మోటారు రవాణారంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తొమ్మిదేండ్లుగా ఎదురు చూస్తున్నాం.. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఇక ప్రభుత్వంతో తాడో.. పేడో తెల్చుకుంటాం. 15 లక్షల మంది కార్మికుల కుటుంబాల సత్తా ...11లో

దేశంలోనే మన పోలీసులు భేష్

- విపత్కర స్థితిలోనూ పని చేసే స్థైర్యం పోలీసులది
- పతకాలు పొందిన అధికారులను సన్మానించిన డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా నిలబడి సత్తా చాటుకునేవాడే పోలీసనీ, ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు దేశంలోనే ప్రఖ్యాతి సాధించారని డీజీపీ అంజనీకుమార్ అన్నారు. గురువారం డీజీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటించిన రాష్ట్రపతి పోలీసు గ్యాలంటరీ పతకాలను సాధించిన 38 మంది పోలీసు అధికారులను అంజనీకుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి విశిష్ట పతకాలను పొందం పోలీసుల విధి నిర్వహణకు ఒక మచ్చు తునక అని అన్నారు. రాష్ట్రంలో గ్రేహౌండ్స్, ఎస్ఐబీ, కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాలు తమకు కేటాయించబడ్డ ప్రత్యేక అసైన్‌మెంట్లను సమర్థవంతంగా పూర్తి చేయటంలో సక్సెస్ రేటును సాధించాయని ఆయన అన్నారు. వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొని వారి కార్యకలాపాలను అణచివేయటంలో ఈ మూడు విభాగాలతో పాటు రాష్ట్ర పోలీసులు మంచి ఫలితాలను సాధించి ఇతర రాష్ట్రాల పోలీసులకు మార్గదర్శకులుగా నిలిచారని ఆయన కొనియాడారు. శాంతిభద్రతలను కాపాడటంతో పాటు విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి వారిని ఆదుకోవటంలోనూ పోలీసులు ఘనత వహించారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించి తమ వ్యక్తిగత ప్రతిష్టతో పాటు రాష్ట్ర పోలీసు శాఖ ఇమేజీని కూడా పెంచాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ప్రతిష్టాకరమైన రాష్ట్ర పోలీసు పతకాన్ని పొందిన రాష్ట్ర గ్రేహౌండ్స్, ఆపరేషన్స్ విభాగం అదనపు డీజీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. అంకితభావంతో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బందికి పతకాలు వాటంతట అవే వరిస్తాయని అన్నారు.కార్యక్రమంలో వ్యాఖ్యాతగా రాష్ట్ర ప్రొవిజన్స్, లాజిస్టిక్స్ ఐజీ రమేశ్ వ్యవహరించగా, సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్, ఐజీలు షానావాజ్ ఖాసీం, చంద్రశేఖర్‌రెడ్డి, తరుణ్‌జోషి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు అధిక నిధులివ్వాలి

మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సమస్యలు పరిష్కారం చేయాలె..
- విజ్ఞాన తెలంగాణ కావాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు
- హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో విద్యార్థి మహా పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

"ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి పరిరక్షించాలి.. విద్యాసంస్థల్లో సమస్యలను పరిష్కరించి మౌలిక సదుపాయలు కల్పించాలి.. బంగారు తెలంగాణలా కాదు.. విజ్ఞాన తెలంగాణ కావాలి" అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, టి.నాగరాజు అన్నారు. పభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలను తెలుసుకునేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో విద్యార్థి మహా పాదయాత్రను ప్రారంభించారు. హైదరాబాద్‌లో పాదయాత్ర ప్రభుత్వ జూనియర్ గ్లర్స్ కాలేజీ మలక్‌పేట నుంచి హిమాయత్‌నగర్ మీదుగా అంబర్‌పేట్ బీసీ హాస్టల్ వరకు కొనసాగింది. యాత్రను రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ప్రారంభించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నేరేడ్‌మెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి యాత్రను రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభలో నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నా సర్కారు పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్స్ నాలుగేండ్లుగా విడుదల చేయలేదన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, కళాశాలు పాత భవనాల్లో సమస్యల్లో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉంటే ఒక్క కళాశాలలోనూ ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదని, యూనిఫాం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కమిటీ వేశారని, ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. తక్షణమే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్, గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, వాటిలో సరైన వసతులు లేవని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నా హెల్త్ చెకప్ కూడా నిర్వహించడం లేదని, విద్యార్థులకు కండ్ల కలత వచ్చినా డాక్టర్లు వెళ్లడం లేదన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో యాత్ర ప్రారంభం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు, వాష్ రూమ్స్, ఇతర సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అమ్మాయిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యార్థులకు పౌష్టికాహారం కావాలని స్వయంగా కేసీఆర్ చెప్పారు కానీ మన్న ట్రస్టు ద్వారా నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలల్లో తాగునీరు సరిగ్గా లేక అనారోగ్యం పాలవుతున్నారని, అయినా విద్యాధికారులు పట్టించుకోవట్లేదని అన్నారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను వెళ్లొద్దని పత్రిక ప్రకటన చేయడం కాదన్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రల ద్వారా విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. అప్పటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ మనవడు తినే భోజనంలాగా పెట్టకపోయినా కనీసం నాణ్యమైన భోజనం పెట్టండి అని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఆర్టీసీపై ఎంప్లాయిస్ యూనియన్ సమగ్ర నివేదిక

రవాణశాఖ మంత్రికి అందజేసిన నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీని విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత లాభనష్టాలపై ఏపీలో అధ్యయనం చేసిన ఎంప్లాయిస్ యూనియన్ నేతలు సమగ్రమైన నివేదిక తయారు చేశారు. ఈ నివేదికను రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ విలీన కమిటీ చైర్మెన్, రోడ్లు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శులకు గురువారం సచివాలయంలో అందజేశారు. దీంతోపాటు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్)లకు బస్‌భవన్‌లో అందజేశారు. విలీనం తర్వాత అక్కడ ఉన్న సాదకభాదకాలు, లోపాలు కార్మికుల ఇబ్బందులను గమనించిన విషయాలపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి మెమోరాండం ఇచ్చినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు. 2021వేతన సవరణలు చేయకుండా, పాత బకాయిలు చెల్లించకుండా చైర్మెన్ పదేపదే చెబుతున్నట్టు వేతనాలు ఇవ్వడం సరికాదన్నారు.

నాన్‌టీచింగ్ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి

అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఉద్యోగుల ప్రదర్శన, సభ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఇదే విషయంపై రాజేంద్రనగర్‌లోని ఆ యూనివర్సిటీ ప్రాంగణంలో నాన్‌టీచింగ్ సిబ్బంది ప్రదర్శన చేసి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాన్‌టీచింగ్ సిబ్బందికి ఒక్కో వర్సిటీలో ఒక్కో విధంగా వేతనాలు చెల్లించడమేంటని ప్రశ్నించారు. అగ్రికల్చరల్ వర్సిటీలోని టైమ్ స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, మిగతా సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు చెల్లించాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నాడు బ్రిటీష్ ఏజెంట్లు..

నేడు దేశభక్తులంటే ఎట్టా..!

- బీజేపీ మతోన్మాదం సమాజానికి పెను ప్రమాదం



ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడం దేశభక్తా..? : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా బ్రిటీష్, సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరించినవారు నేడు తామే దేశభక్తులమని ప్రకటించుకోవడం సిగ్గు చేటని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. '76 ఏండ్ల స్వాతంత్ర్యం-ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు కావస్తున్నా దేశంలో ఇంకా ఆర్థిక అంతరాలు, సమాజిక అసమానతలు, కుల వివక్ష కొనసాగుతున్నాయని చెప్పారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో.. ప్రజల మధ్య విద్వే శాలు పెంచడం.. రెచ్చగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీరుతో ప్రజాస్వామ్యం, ఫెడరల్ స్ఫూర్తి, లౌకిక విధానానికి పెను ప్రమాదం ఏర్పడిందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అనుకూల విధానాలు అమలు చేస్తున్న బీజేపీ దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. విద్య, వైద్య రంగాల్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ సామాజిక తరగతులు పొందుతున్న రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలకు పాల్పడు తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరముం దన్నారు. బీజేపీ మతోన్మాదాన్ని తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు, సామాజిక వర్గాలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరముం దన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫల మైందన్నారు. కంప్యూటర్ యుగంలోనూ చేత బడులు, బాణామతుల పేరిట దళితులు, బలహీన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు అనంతయ్య, నాయ కురాలు లక్ష్మీ, బస్వరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు కొటారి నర్సిం హులు, శివకుమార్, నాయకులు మల్లేశం, ప్రభాకర్, దాసు, మహేష్, నాగభూషణం, పవన్, భానుతేజ, శ్రీనివాస్, దత్తు, రాజేందర్, దివాకర్, సాగర్ పాల్గొన్నారు.

ఎండుతున్న పంట పొలాలను కాపాడాలి

ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

- 19న ఎన్ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా : మాజీ ఎమ్మెల్యే జూలకంటి
- వరి పొలాలను పరిశీలించిన నేతలు



నవతెలంగాణ- మిర్యాలగూడ

సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని నందిపాడు, వాటర్ ట్యాంక్ తండా.. వివిధ గ్రామాల్లో ఎండుతున్న పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు.

రైతులతో మాట్లాడారు. ఖరీఫ్ పంట కోసం రైతులు నాట్లేసుకొని సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వర్షాలు రాక, సాగర్ నీరు విడుదల చేయక పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్నా ఆశించిన మేరకు వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి కరువుఛాయలు అలుముకున్నాయన్నారు. వరి నాట్లు తొలి దశలోనే ఎండిపోతున్నాయన్నారు. రైతన్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని భూగర్భ జలాలు పెంచేందుకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. భూగర్భ జలాలు పెరిగితే సాగు, తాగునీరు కొంతమేరకు అందుతాయని, ఎండుతున్న పంట పొలాలకు జీవం పోసినట్టు అవుతుందని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతుందని, వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేయాలన్నారు. డెడ్ స్టోరేజ్‌కంటే సాగర్ ప్రాజెక్టులో నీరు అధికంగానే ఉందని, ముందుగా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. ప్రభుత్వం స్పందించి సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న ఎన్ఎస్పీ కార్యాలయం ఎదుట నీటి విడుదల కోసం ధర్నా చేయనున్నట్టు తెలిపారు. కష్టకాలంలో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే నీటి విడుదలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి రవినాయక్, సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గం కోకన్వీనర్ పతని శ్రీను, బిక్షం, మోహన్‌రెడ్డి ఉన్నారు.

పైరవీలకు చెక్

గెలుపు గుర్రాలకే 'హస్తం' అభయం

- ప్రజల్లో ఆదరణ, బలమున్న వారికే టిక్కెట్లు
- ఈనెల 18 నుంచి ఆశావహుల దరఖాస్తులు ఆహ్వానించిన స్క్రీనింగ్ కమిటీ
- 26వ తేదీ నుంచి హైకమాండ్ సర్వే

ఎక్కువ చోట్ల పాతవారికే ఇచ్చే ఛాన్స్

టిక్కెట్ల కేటాయింపుపై కేరళ నాయకునికి బాధ్యతలు

వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునేందుకు గెలుపు గుర్రాలకే 'హస్తం' అధిష్టానం అభయం ఇవ్వబోతోంది. సీనియర్ నేతల పైరవీలకు చోటివ్వకుండా ప్రజల్లో ఆదరణ, బలం ఉన్న వారికే అవకాశం ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చింది. అందుకు అభ్యర్థుల ఎంపిక స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్‌గా కేరళకు చెందిన మురళీధరన్‌ను నియమించింది. ఈనెల 18 నుంచి కమిటీ ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. 26 నుంచి చేయించే సర్వేలో వచ్చే లెక్కల ఆధారంగా గెలుపుగుర్రాలకే టిక్కెట్ ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు మూడు చోట్ల తప్ప మిగిలిన స్థానాల్లో దాదాపు అభ్యర్థులు ఎవరనేది స్పష్టత ఉండగా.. ఇప్పటికే పలువురు గడపగడపకూ కాంగ్రెస్ పేరుతో ప్రచారంలోకి దిగారు.



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో కరీంనగర్, హుజూరాబాద్ మినహా మిగిలిన చోట్ల అభ్యర్థులు మారే పరిస్థితి కనిపించడం లేదు. గత రెండు ఎన్నికల్లో మంథని మినహా అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ గెలవగా.. కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. ధర్మపురి, పెద్దపల్లిల్లో స్వల్ప తేడాతోనే ఓటమిపాలైంది. ఆ అభ్యర్థులే నియోజకవర్గాలను అంటిపెట్టుకుని ప్రజల్లో తిరుగుతుండగా.. వారికి పోటీగా ఆశావహులు పెద్దగా లేరనే చెప్పొచ్చు. చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం టీడీపీ నుంచి 2014లో మూడో స్థానంలో నిలిచారు. తరువాత కాంగ్రెస్‌లో చేరి 2018లో హస్తం టిక్కెట్‌పై పోటీ చేసి 48,963ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు.

అయినా పట్టు వీడకుండా ఏ సమస్య వచ్చినా పార్టీ తరపున పోరాడుతూనే ఉన్నారన్న అభిప్రాయం కార్యకర్తల్లో ఉంది. ఆయనకు ఈసారి కూడా పార్టీ టిక్కెట్ ఖాయమని ప్రచారం జరుగుతోంది. వేములవాడలో సిట్టింగ్ ఎమ్మెల్యే రమేష్‌బాబుపై ప్రతి ఎన్నికల్లోనూ తలపడుతూ రెండోస్థానంలో నిలుస్తున్న ఆది శ్రీనివాస్‌కు ప్రజల్లో ఆదరణ, సానుభూతి ఎక్కువగానే ఉంది. ఈసారి తప్పకుండా గెలుస్తానన్న ధీమాతో ఉన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్న ఆయనకు వేములవాడ టిక్కెట్ ఖాయమని ఆ పార్టీ నేతల నుంచి వినిపిస్తోంది. మంథని నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు టిక్కెట్ విషయమై తిరుగులేదు. రామగుండం నుంచి డీసీసీ అధ్యక్షుడు ఠాకూర్ మక్కాన్‌సింగ్ సింగ్ గత ఎన్నికల్లో మూడోస్థానంలో నిలిచినప్పటికీ ప్రస్తుత ఎమ్మెలే కోరుకంటి చందర్ ఏఐఎఫ్‌బీ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి ఓటమిపాలైన సోమారపు సత్యనారయణ బీజేపీలో ఉన్నారు. ఈసారి తన గెలుపును పరీక్షించుకునేందుకు మక్కాన్‌సింగ్ నియోజకవర్గంలో ప్రతి స వం స్ ్య ె ్ల స ఉద్యమిస్తుండగా.. ఆయనకే టిక్కెట్ అవకాశాలు కనిపిస్తున్నాయి


. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణరావును ఈసారి గెలిపించాలని స్వయంగా పార్టీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఓ వేదికపై ప్రకటిస్తూ ఆయన టిక్కెట్‌ను ఖాయం చేశారు.

జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న జీవన్‌రెడ్డికి పోటీ ఎవరూ లేరు. ఆయన సీనియర్ నేతకావడం, ప్రజల్లో బలమైన కేడర్ ఉండటం వల్ల ఆయనకే టిక్కెట్ రానుంది. కోరుట్ల నుంచి మాజీ మంత్రి రత్నాకర్‌రావు తనయుడు జువ్వాడి నర్సింగరావుకు కూడా ఎవరూ రేసులో లేకపోవడం ఆయనకు కలిసివస్తోంది.

కరీంనగర్, హుజూరాబాద్‌లోనే భిన్న పరిస్థితులు..

కరీంనగర్ నియోజకవర్గం.. కాంగ్రెస్ ఆశావహులతో హాట్‌టాపిక్‌గా మారింది. ఇక్కడి నుంచి గతంలో పోటీ చేసిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ స్థానం కోసం ఎంఎస్ఆర్ మనువడు రోహిత్‌రావు పోటీ పడుతున్నారు. పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కూడా టిక్కెట్ రేసులో ఉన్నారు. ఈ ముగ్గురూ స్థానిక మంత్రి గంగులను టార్గెట్‌గా విమర్శలు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై వేర్వేరుగా ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నారు. త్రిముఖ ఆశావహుల్లో పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం ఇస్తుందో వేచిచూడాల్సిందే. హుజూరాబాద్‌లో గత ఎన్నికల్లో పోటీ చేసి రెండోస్థానంలో నిలిచిన కౌశిక్‌రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా ఉన్నారు.

ఇటీవలి ఉప ఎన్నికల్లో అనూహ్యంగా తెరమీదకు వచ్చిన కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకుడు బల్మూరి వెంకట్ పోటీ చేసినా ఆయనకు కనీసం డిపాజిట్ రాలేదు. అక్కడ పత్తి కృష్ణారెడ్డి టిక్కెట్ రేసులో ఉన్నా ఈసారి కూడా వెంకట్ ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది.



నూతన రేషన్ కార్డుల జారీపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన రేషన్ కార్డుల జారీపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక మాధ్యమాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై తప్పుడు సమాచారం వస్తున్నదని తెలిపారు. గత కొన్ని రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచారాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైందని వస్తున్న అసత్య ప్రచారాల్ని ఎవరూ నమ్మొద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల్ని అయోమయానికి గురిచేసేలా ఈ ప్రకటనలను ఎవరు ప్రచారంలోనికి తీసుకురావద్దని పేర్కొన్నారు.

సామూహిక లైంగికదాడిపై పోలీసుల విచారణ ముమ్మరం

- అదుపులో అనుమానితులు
- బాలిక అంత్యక్రియలకు ఒత్తిడి చేసిన కాంట్రాక్టర్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి జిల్లా అప్పన్నపేటలో బాలికపై జరిగిన సామూహిక లైంగికదాడి కేసులో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మైనర్‌పై నలుగురు యువకులు లైంగికదాడి చేయడంతో.. తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను చికిత్స కోసం ప్రయివేటు వాహనంలో స్వరాష్ట్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. నాలుగు రోజుల కిందట(ఆగస్టు 14) అప్పన్నపేట శివారులోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ పనులు పర్యవేక్షిస్తున్న సూపర్‌వైజర్ ఫయాజ్ బాలికకు మాయమాటలు చెప్పి శివార్లలోకి తీసుకెళ్లాడు. అతడితోపాటు మరో ముగ్గురు కలిసి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ విషయం బిల్డింగ్ కాంట్రాక్టర్ గోపాల్‌కు తెలియడంతో ఈ సమస్య తన మెడకెక్కడ చుట్టుకుంటుందోనని బాలికను, ఆమె కుటుంబ సభ్యులను తిరిగి మధ్యప్రదేశ్‌కు పంపించే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యలో బాధితురాలు మృతిచెందింది. దీంతో మధ్యప్రదేశ్‌లోని కజరీకి తీసుకెళ్లి బాలిక అంత్యక్రియలు పూర్తి చేయాలని బిల్డింగ్ కాంట్రాక్టర్ కుటుంబీకులను బలవంత పెట్టాడు. అయితే, హైదరాబాద్‌లో పనిచేస్తున్న బాలిక సోదరుడి రాక కోసం కుటుంబీకులు అంత్యక్రియలు నిలిపివేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితుడు ఫయాజ్‌తోపాటు మరో నిందితుడు హరీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. సామూహిక లైంగికదాడి తర్వాత ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని బెదిరించినట్టు బాలిక చివరి మాటలను బంధువులు ఆడియో రికార్డు చేశారు. గురువారం ఉదయం రామగుండం సీపీ రెమా రాజేశ్వరి అప్పన్నపేటలో స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పెద్దపల్లి పోలీసులు బాలిక స్వగ్రామం వెళ్లి బంధువులను విచారిస్తున్నారు.

మహిళపై పోలీసుల దాడి..

- రాత్రంతా స్టేషన్‌లో పెట్టి కొట్టారంటున్న బాధితురాలు
- కేసు నమోదు
- ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-హయత్ నగర్

హైదరాబాద్ ఎల్బీనగర్‌లో దారుణ ఘటన జరిగింది. తనను రాత్రంతా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచి పోలీసులు లాఠీలతో కొట్టారని ఓ మహిళ తీవ్ర ఆరోపణలు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేటలోని నందిహిల్స్‌లో నివాసం ఉంటున్న ఓ మహిళ ఈనెల 15న అర్ధరాత్రి ఇంటికి వెళ్తుండగా ఎల్బీనగర్ సర్కిల్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో లాఠీలతో కొట్టారు. రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచి 16న తెల్లవారుజామున ఆమెను విడుదల చేశారు. తన తల్లిని పోలీసులు కొట్టి రూ. 3 లక్షలు, కొంత బంగారం అపహరించారని, నిందితులను అరెస్టు చేయాలని బాధితురాలి కూతురు ఈ మేరకు 16న ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణలను ఎల్బీనగర్ పోలీసులు ఖండించారు. ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ మాట్లాడుతూ.. ఎల్బీనగర్ జంక్షన్ వద్ద ముగ్గురు మహిళలు పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం వచ్చిందని.. ఈ మేరకు 16న తెల్లవారుజామున మహిళను తీసుకొచ్చి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ ఘటనపై స్పందించిన రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్.. మహిళపై దాడికి పాల్పడిన హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఈ ఘటనపై మంత్రి సత్యవతి పోలీసులను ఆరాతీసినట్టు సమాచారం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిసింది.

యర్రవరం వచ్చిన సినీ హీరో శ్రీకాంత్ దంపతులు



నవతెలంగాణ-కోదాడరూరల్

సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో దుళ్ళగుట్టపై స్వయంభుగా వెలిసిన బాలఉగ్ర నర్సింహాస్వామిని సినీ హీరో శ్రీకాంత్-ఊహ దంపతులు, కుమారుడు రోషన్ గురువారం దర్శించుకు న్నారు. దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినీ హీరో రావడంతో సందర్శకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. శ్రీకాంత్ దంపతులతో సెల్ఫీలు దిగారు. అనంతరం శ్రీకాంత్ కుటుంబ సభ్యులను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

దీపంలాంటి కేసీఆర్ ఉండగా..

శాపం లాంటి కాంగ్రెస్.. పాపం లాంటి బీజేపీ అవసరమా?

వైద్య రంగానికి కేసీఆర్ పెద్దపీట వేశారు

- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమంటోంది బీజేపీ
- వీఓఏ, ఆర్‌పీలకు త్వరలో తీపి కబురు: వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలో రైతులు, మహిళల సంక్షేమం కోసం దీపంలాంటి కేసీఆర్ ఉండగా, శాపంలాంటి కాంగ్రెస్, పాపంలాంటి బీజేపీ అవసరమా అని వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్, యాచారం మండలాల్లో రూ. 68.21 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంగ్లూర్ గేటు సమీపంలోని కళ్లెం జంగారెడ్డి గార్డెన్‌లో జరిగిన సభలో మంత్రి మాట్లాడారు.

ఓ వైపు కేంద్రంలో బీజేపీ మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమంటోందని, శాపంగా మారిన కాంగ్రెస్ మూడు గంటల విద్యుత్ చాలంటుందని అన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం మాత్రం 24 గంటల విద్యుత్ ఇచ్చి మూడు పంటలు పండించమంటోందని చెప్పారు. ప్రజలకు ఎవరు కావాలో తేల్చుకోవాలని సూచించారు. ఎన్నికల ముందు ఖద్దరు చొక్కాలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నేతలను నమ్మొద్దన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత కూడా వ్యవసాయానికి ఎనిమిది గంటల విద్యుత్తు ఇవ్వడం లేదన్నారు. బెంగళూరులో నాలుగు గంటల కరెంటు కోత ఉందని, ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలకు కరెంటు కోత వెంటాడుతోందని అన్నారు. కానీ తెలంగాణలో కరెంటు కోత లేదన్నారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లల చదువుల కోసం 1200 గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. విదేశీ విద్య కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద విద్యార్థులకు రూ. 20లక్షలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఆడపిల్లలు చదువుకునేందుకు ఒక గురుకుల పాఠశాల కూడా నెలకొల్పలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం 80మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసిందని, అందులో ఇబ్రహీంపట్నంలో ఒకటుందన్నారు. మరోవైపు వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 77.8శాతానికి ప్రసవాలు పెంచామన్నారు.

రాష్ట్రంలో 200 కేంద్రాల్లో మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్‌మెట్, దండుమైలారంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఇక్కడ అటెండర్ మొదలు, డాక్టర్ వరకు అందరూ మహిళా సిబ్బందినే నియమిస్తున్నామన్నారు. ప్రతి మంగళవారమూ ఈ కేంద్రం పని చేస్తుందని వివరించారు. ఇబ్రహీంపట్నం ఆస్పత్రిని 100 పడకల కేంద్రంగా మార్చి రూ. 30లక్షలతో సొంత భవనం నిర్మిస్తామన్నారు.

వారం రోజుల్లో వీఏఓ, ఆర్‌పీలకు తీపి కబురు అందిస్తామన్నారు. త్వరలోనే 89వేల మందికి అభయహస్తం డబ్బులు వాపస్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, ఎంపీపీలు కృపేష్, నర్మద, మున్సిపల్ చైర్మెన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంజక్షన్ వికటించి బాలుడు మృతి

- ప్రయివేట్ ఆస్పత్రిలో బంధువుల ఆందోళన




ఫైల్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఇంజక్షన్ వికటించి బాలుడు మృతి చెందారు. దీంతో సంబంధిత ప్రయివేట్ ఆస్పత్రిలో బాధితులు ఆందోళన చేశారు. ఈ ఘటన ఆసిఫాబాద్-కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌లో గురువారం జరిగింది. విషయం తెలుసుకున్న బాలుని బంధువులు పెద్ద ఎత్తున ప్రయివేట్ ఆస్పత్రికి వచ్చి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..

దహెగాం మండలం చౌక పంచాయతీ పరిధిలోని హేటిగూడ గ్రామానికి చెందిన సుకుం సాకేత్(9) ఇదే మండలంలోని ప్రయివేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. రెండ్రోజులుగా కండ్ల కలకతో బాధపడుతున్న సాకేత్‌కు గురువారం ఉదయం స్వల్ప జ్వరం రావడంతో తండ్రి ఓదేలు ద్విచక్రవాహనంపై కాగజ్‌నగర్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకొచ్చాడు. బాలుడిని పరీక్షించిన వైద్యుడు గ్లూకోజ్ ఎక్కించాలని సూచించగా.. తమ గ్రామం వెళ్లి పెట్టించుకుంటామని తండ్రి చెప్పాడు. దాంతో వైద్యులు యాంటిబయాటిక్ ఇంజక్షన్ ఇచ్చారు. బాలునికి వాంతులు అవ్వడంతో తండ్రి ఎత్తుకొని బాత్రూం వైపు తీసుకెళ్లాడు. అప్పటికే పరిస్థితి విషమించి తండ్రి చేతుల్లోనే ప్రాణం కోల్పోయాడు. విషయం తెలుసుకున్న బాలుని తల్లి శ్రీదేవి వెంటనే ఆస్పత్రికి వచ్చి విగతజీవిగా ఉన్న కొడుకుని చూసి గుండెలవిసేలా రోదించింది. తన కుమారున్ని డాక్టర్, నర్స్ కలిసి చంపేసారని తండ్రి ఆరోపించడంతో, వారి బంధువులు ఆస్పత్రికి వచ్చి ఆందోళన చేపట్టారు. టౌన్ సీఐ బుద్దె స్వామి, ఎస్ఐలు కళ్యాణ్, అంజయ్య, దహెగాం ఎస్ఐ సనత్‌రెడ్డి బాలుని బంధువులతో మాట్లాడారు. రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే డాక్టర్‌పై విచారణ జరుపుతామని పోలీసులు చెప్పడంతో.. ఫిర్యాదు చేశారు. దీనిపై వైద్యుడు హసీబ్ ఉల్ హక్‌ను వివరణ కోరగా.. తాను బాలుడిని అడ్మిట్ కావాలని సూచించినట్టు తెలిపారు. వారు వెళ్లిపోతామనడంతో యాంటిబయాటిక్ ఇంజక్షన్ ఇచ్చే క్రమంలోనే షుగర్ లెవల్స్ పడిపోయి బాలుడు చనిపోయాడని తెలిపారు.

ఆరోగ్యకరమైన ఆహారం కూరగాయలు

ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఆధునిక పద్ధతులతో సాగు : ప్రపంచ కూరగాయల సంస్థ డైరెక్టర్ డాక్టర్ మార్క్ వోపెరీస్

ఘనంగా అంతర్జాతీయ కూరగాయల పరిశోధన వార్షికోత్సవం



నవతెలంగాణ- రామచంద్రాపురం

రైతులు కూరగాయల ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆరోగ్యకరమైన ఆహారం కూరగాయలని ప్రపంచ కూరగాయల సంస్థ డైరెక్టర్ డాక్టర్ మార్క్ వోపెరీస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటేబుల్ రిసార్చ్ డైరెక్టర్ డాక్టర్ బెహరా అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో గురువారం అంతర్జాతీయ కూరగాయల పరిశోధన కేంద్రం 50వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక పద్ధతులను అనుసరించి ఆరోగ్యకరమైన ఆహారం పొందేందుకుగాను కూరగాయలు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడి పొందే విధంగా రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజురోజుకూ ఆహార నియమాలు మారుతున్నాయని, మంచి ఆరోగ్యం కోసం మంచి పోషకాహార పదార్థాలతో కూడిన కూరగాయలు తినేందుకు అందరూ ఆసక్తి చూపుతున్నారని అన్నారు. వందల రకాల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నప్పటికీ కొన్ని మాత్రమే వాడుకలో ఉన్నాయన్నారు. ఏ కూరగాయలు ఏ దానికి అవసరమో తెలుసుకొని వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపాలన్నారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు కూరగాయల ఉత్పత్తి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని చెప్పారు. వ్యవసాయ సైంటిస్టులు కూరగాయల ఉత్పత్తిపై అనేక రకాల పరిశోధనలు చేస్తూ ఆధునిక పద్ధతుల ద్వారా ఎలా సాగు చేయాలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. భారతదేశంలో కూరగాయల ఉత్పత్తి గణనీయంగా ఉన్నదని, అది సరైన పద్ధతిలో చేసినట్లయితే మరెన్నో విజయాలు సాధించగలుగుతారని చెప్పారు. అనంతరం ఇక్రిశాట్‌లోని ప్రపంచ కూరగాయల ఉత్పత్తి సంస్థలో చేపడుతున్న కూరగాయల ఉత్పత్తి వ్యవసాయ క్షేత్రాన్ని సభ్యులందరూ వీక్షించారు. అక్కడ వివిధ రకాల కూరగాయలను ఏ విధంగా ఉత్పత్తి చేస్తున్నారో వివరించారు. తెలంగాణ సంప్రదాయ పండుగలో ఒకటైన బతుకమ్మను మహిళలు ఆడారు. ఈ కార్యక్రమంలో టాయ్ పై ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బిచ్చర్డ్ చెన్, భారీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డెబాసిష్ సర్కార్, ప్రపంచ కూరగాయల ఉత్పత్తి సంస్థ బోర్డ్ మెంబర్ డాక్టర్ ఏకే సింగ్, డాక్టర్ సీతారాం అన్నదాన, చెఫ్ అక్షయ్ కుల్కర్ని, డాక్టర్ సంధ్య కుమార్, డాక్టర్ రవి శంకర్ మణికం, జూనియర్ సైంటిస్టులు, రైతులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఉక్రెయిన్‌పై 'నాటో' అంతరంగం బహిర్గతం!

నాటో కూటమి పెద్దన్న అమెరికా చేతిలో పావుగా మారిన ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు గురువారం నాటికి 540రోజులు. ఇది ఇంకా ఎన్నిరోజులు సాగుతుంది, ఎలా పరిష్కారం అవుతుంది అని అనేక మంది అడగటం తెలిసిందే. తమ దేశ భద్రతకు ముప్పు తెచ్చేందుకు చూస్తున్న నాటో కూటమికి దూరంగా ఉండేందుకు అంగీకరిస్తే తమ దాడులను విరమిస్తామని రష్యా చెబుతోంది. 2014లో విలీనం చేసుకున్న

> ప్రతిఘటన దాడుల పేరుతో ఉక్రెయిన్ మిలిటరీ గత మూడు నెలలుగా సాధించిందేమీ లేకపోవటం, రానున్న రోజుల్లోనైనా అది జరుగుతుందనే ఆశ నాటోలో లేదన్నది జెన్‌సన్ మాటలు స్పష్టం చేస్తున్నాయి.రష్యాకు ధీటుగా దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రయిన్ మిలిటరీకి అందించేందుకు అమెరికా, నాటో కూటమి సిద్ధంగా లేదు. జెలెన్‌స్కీ అడుగుతున్నట్లు ఎఫ్-16 విమానాలను కూడా ఇప్పటికిప్పుడు అందించలేమని అమెరికా చేతులెత్తేసింది. ఒక వేళ అలా అందించటమంటే సంక్షోభం మరో తీవ్ర మలుపు తిరిగినట్లే.

క్రిమియా ప్రాంతంతో సహా, ఇతరంగా స్వతంత్రం ప్రకటించుకున్న ప్రాంతాలకు రష్యా మద్దతు ఇవ్వటం మానుకొని తమకు అప్పగిస్తే తప్ప చర్చలు జరిపేది లేదని ఉక్రెయిన్ అంటోంది. కోల్పోయిన తమ ప్రాంతాలను తిరిగి తెచ్చుకొనేందుకు మేనెల నుంచి ప్రతిదాడులను ప్రారంభించినట్లు చెబుతున్న ఉక్రెయిన్ మిలిటరీ కబుర్లు తప్ప ఇంతవరకు సాధించిందేమీ లేదు. మరోవైపు అధునాతన క్షిపణి దాడులతో పుతిన్ సేన ఉక్రెయిన్ ఆయువు పట్టు అనుకున్న వాటిని వరుసగా దెబ్బతీస్తోంది. ఈ పూర్వరంగంలో నాటోలో సభ్యత్వం పొందాలంటే కొంత ప్రాంతాన్ని ఉక్రెయిన్ త్యాగం చేయాల్సి ఉంటుందని,ఇలాగే జరగాలని తాను చెప్పటం లేదుగానీ ఉన్నంతలో పరిష్కారం ఇదే అని మంగళవారంనాడు ఒక సభలో, తరువాత నార్వే పత్రిక వెర్డెన్స్ గాంగ్‌తో మాట్లాడుతూ నాటో ప్రధాన కార్యదర్శి కార్యాలయ సిబ్బంది డైరెక్టర్ స్టియాన్ జెన్‌సన్ అన్నాడు. దీని గురించి ఎప్పుడు, ఏషరతులతో చర్చించాలనేది నిర్ణయించు కోవాల్సింది ఉక్రెయినేనని కూడా చెప్పాడు. ఇది తమకు అంగీకారం కాదని ఆ మాటలను అర్థం లేనివంటూ జెలెన్‌స్కీ యంత్రాంగం తీవ్రంగా మండిపడింది. దీని అర్థం ప్రజాస్వామ్య ఓటమిని బుద్ధి పూర్వకంగా ఎంచుకోవటమేనని, ఒక అంతర్జాతీయ నేరగాణ్ని ప్రోత్సహించటం, రష్యా పాలకులను రక్షించటం, అంతర్జాతీయ చట్టాన్ని నాశనం చేయటం, మరికొన్ని తరాలకు యుద్ధాన్ని అందించటమే అని జెలెన్‌స్కీ సలహాదారు పోడోల్యాక్ మండిపడ్డాడు. తమ మాదిరే నాటో కూటమి దేశాలు కూడా తమ ప్రాంతాలను ఇతర అవసరాల కోసం ఇతర దేశాలకు అప్పగిస్తాయని తాము అనుకోవటం లేదని, నాటో గొడుగు కోసం తమ ప్రాంతాలను అమ్ముకుంటామా అంటూ అర్థం లేనిదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పాడు. తెలివి ఉండిగానీ లేకగానీ నాటో అధికారులు మాట్లాడే మాటలు



రష్యా పలుకులను వల్లించినట్లుగా ఉన్నాయని, యూరో-అట్లాంటిక్ భద్రత కోసం ఉక్రెయిన్ విజయాన్ని త్వరిత పరిచే మార్గాలు, తమకు నాటోలో పూర్తి సభ్యత్వం ఇవ్వటం గురించి చర్చించాలని అన్నాడు.

నాటో అధికారి చేసిన వ్యాఖ్యలు ఆ కూటమిని కుదిపివేశాయంటే అతిశయోక్తి కాదు. కొద్ది గంటలు కూడా గడవక ముందే నష్ట నివారణలో భాగంగా సదరు అధికారి నోటితోనే తాను తప్పు మాట్లాడినట్లు చెప్పించటమే గాక ఉక్రెయిన్ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు పూర్తి మద్దతు ఇస్తామని జూలైలో జరిగిన విలినస్ శిఖరాగ్ర సమావేశంలో నేతలు చేసిన ప్రకటనకు కట్టుబడే ఉన్నట్లు నాటో బుధవారంనాడు ఒక ప్రకటన చేసింది. నిజానికి అందరూ ఆశించినట్లుగా ఒక నిర్దిష్టత లేకుండా కూటమి దేశాలు అంగీకరించినపుడు, షరతులను నెరవేర్చినప్పుడు ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇస్తామని మాత్రమే ఆ సభలో చెప్పారు. తాను చెప్పిన మాటలకు క్షమాపణలు చెబుతున్నానని ప్రకటించిన జెన్‌సన్ విస్తృత చర్చలో భాగంగా అలా అన్నానని, తాను చెప్పిన అంశాన్ని పూర్తిగా కాదనలేరని కూడా చెప్పటం విశేషం. రష్యాతో సంప్రదింపులకు నాటో సభ్యత్వాన్ని తురుపుముక్కగా వాడుకుంటారన్న తమ ఆందోళన నిజమే అని ఈ వ్యాఖ్యలు రుజువు చేశాయని ఉక్రెయిన్ అధికారి ఒకరు అన్నట్లు వార్తలు. ఇదంతా కొన్ని రాజకీయ లక్ష్యాల కోసం కావాలని చెప్పిన మాటలు తప్ప వేరు కాదని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియ జఖరోవా పేర్కొన్నది. జెన్‌సన్ చిన్నా చితక వ్యక్తికాదు. నాటోలో పది సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. నాటోలో చర్చల తీరుతెన్నుల గురించి బాగా తెలిసిన వాడే. అంతర్గతంగా అనుకుంటున్నవాటిని బహిర్గతంగా చెప్పి ఉక్రెయిన్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాడన్నది స్పష్టం. ఇలాంటి మాటలు చాలా రోజుల నుంచి నడుస్తున్నాయి గానీ, బహిరంగంగా చెప్పటం ఏమిటని ఒక నాటో అధికారి స్పందించాడు. ప్రతిఘటన దాడుల పేరుతో ఉక్రెయిన్ మిలిటరీ గత మూడు నెలలుగా సాధించిందేమీ లేకపోవటం, రానున్న రోజుల్లోనైనా అది జరుగుతుందనే ఆశ నాటోలో లేదన్నది జెన్‌సన్ మాటలు స్పష్టం చేస్తున్నాయి.రష్యాకు ధీటుగా దీర్ఘశ్రేణి క్షిపణులను ఉక్రయిన్ మిలిటరీకి అందించేందుకు అమెరికా, నాటో కూటమి సిద్ధంగా లేదు. జెలెన్‌స్కీ అడుగుతున్నట్లు ఎఫ్-16 విమానాలను కూడా ఇప్పటికిప్పుడు అందించలేమని అమెరికా చేతులెత్తేసింది. ఒక వేళ అలా అందించటమంటే సంక్షోభం మరో తీవ్ర మలుపు తిరిగినట్లే. ఇప్పటి వరకు వెనుక నుంచి అవసరమైన ఆయుధాలను అందించుతున్న నాటో కూటమి నేరుగా రష్యాతో తలపడినట్లే అవుతుంది.

మతం ఊతకర్రల్ని దోపుకుని వచ్చిన 'దేశభక్తి'



డాక్టర్ దేవరాజు మహారాజు

12 మే 1940లో పశ్చిమ బెంగాల్, ఝర్‌గ్రాంలో జరిగిన బహిరంగసభలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఈ దేశ ప్రజలనుద్దేశించి చెప్పిన మాటల్ని మనం ప్రస్తుత పరిస్థితుల్లో గుర్తు చేసుకోవాల్సి ఉంది...

"హిందూ మహాసభ తమ సన్యాసులను, సన్యాసినులను తెచ్చి, పెద్ద ఎత్తున రాజకీయాల్లో ప్రవేశపెట్టింది. వారు ఓట్లు అడుగుతూ తిరుగుతున్నారు. వారు కనబడగానే హిందువులంతా ఒక పవిత్ర భావనకు లోనై, శిరస్సు వంచి నిలబడుతున్నారు. అది హిందూ మహాసభ వారికి బాగా ఉపయోగపడుతూ ఉంది. హిందువులంతా ఈ విషయాన్ని ఖండించాలి. ఆధ్యాత్మిక వాదులకు రాజకీయాలతోనూ, ఓట్లతోనూ పనేమిటీ? మత విశ్వాసాలు తెచ్చి రాజకీయాలకు పులమడం వల్ల, ఇప్పుడే కాదు, రాబోయే కాలాలలో కూడా చాలా ప్రమాదాలు జరుగుతాయి. ప్రజలందరూ దీన్ని గుర్తించాలి. అప్రమత్తంగా ఉండాలి. ఏ మతమైనా సరే, దాని పరిధిలో దాన్ని ఉండనివ్వాలి. అతిక్రమిస్తే మాత్రం సహించకూడదు" దార్శనికుడైన నేతాజీ, ఎనభైయేండ్లకు ముందే నేటి సమకాలీన పరిస్థితిని పసిగట్టారు. 'అతి సర్వత్ర వజ్రయేత్' అన్నది ఆర్యోక్తి. కానీ, వారు చెప్పిన దానికి విరుద్ధంగా వారే- బ్రాహ్మణార్యులు, బ్రాహ్మణిజాన్ని నెత్తిన మోస్తున్న బ్రాహ్మణేతరులు కలిసికట్టుగా ఈ దేశంలో అతిగా ప్రవర్తించారు. ఇప్పటికీ ప్రవర్తిస్తున్నారు. ఒకప్పటి హిందూ మహాసభ ఇప్పుడు లేదని అనుకోవద్దు. ఆర్ఎస్ఎస్ - బీజేపీలు దాని శాఖలే!

CNN - పోల్ ప్రపంచంలోని అత్యంత అవినీతి


> పక్షి ప్రాణాలు కాపాడినందుకు బీజేపీ ప్రభుత్వం ఆరిఫ్‌పై కేసు పెట్టింది. కారణం మరేమీలేదు, అతను ముస్లిం కావడమే. అలా కేసులు పెడితే పెద్ద పెద్ద వాళ్ళమీదే పెట్టాలి. ప్రధాని మోడీ తన నివాసంలో నెమళ్ళు పెంచుకుంటే కేసు ఉండాలి కదా? అలాగే యూపీ ముఖ్యమంత్రి యోగి తన కార్యాలయంలో పనిచేస్తూ ఉండగా, ఆయన ఒళ్ళో బుల్లి కోతి వచ్చి కూర్చుంటుంది. ఆయన దాన్ని ఆడిస్తూ ఉంటాడు. ఆయన మీద కేసు ఉండాలి కదా? వీళ్ళు ఆ జంతువుల / పక్షుల గాయాలు మాన్పలేదు. ఆరోగ్యంగా ఉన్నవాటినే పెంచుకుని ఆడుకుంటున్నారు. అటవీ చట్టం ప్రకారం అడవి జంతువుల్ని బలవంతంగా ఇంట్లో కట్టి పడేసుకోవడం నేరం.

మయమైన పది రాజకీయ పార్టీల జాబితాను విడుదల చేసింది. అందులో మన దేశంలోని అధికార పార్టీ భారతీయ జనతా పార్టీకి నాలుగోస్థానం లభించింది. ఈ లిస్ట్‌లో పాకిస్థాన్ ముస్లిం లీగ్ - నవాజ్‌కు PML (N) మొదటి స్థానం, నేషనల్ రెసిస్టెంట్ మూవ్‌మెంట్, ఉగాండాకు రెండోస్థానం, ప్రొగ్రెసివ్ యాక్షన్ పార్టీ - క్యూబాకు మూడోస్థానం దక్కాయి. ఆ తర్వాత నాలుగోస్థానం మనదేశంలోని బీజేపీదే. అయితే, కొమింటాంగ్ ఆఫ్ చైనా, నేషనలిస్ట్ ఫాసిస్ట్ పార్టీ ఆఫ్ ఇటలీ వంటివి కూడా అవినీతి రాజకీయ పార్టీల జాబితాలో ఉన్నాయి. దేశంలో బీజేపీ వారు చేస్తున్న అరాచక కార్యక్రమాలు రోజూ మీడియాలో చూస్తూనే ఉన్నాం. మీడియాను మోడీ ఎంతగా కొనేసినా ఇంకా నిజాలు నిర్భయంగా వెల్లడిస్తున్న వారు కొంత మందైనా ఉన్నారు. ఉత్తరప్రదేశ్ అయోధ్యలో అల్లర్లు సృష్టించిన ఏడుగురు బీజేపీ కార్యకర్తల్ని సి.సి. ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారు మహేశ్‌కుమార్ మిశ్రా, ప్రత్యూష్ శ్రీవాస్తవ, నితిన్‌కుమార్, దీపక్ కుమార్ గౌడ్, బ్రిజేష్ పాండే, శత్రుఘ్న ప్రజాపతి, విమల్ పాండే వీరు ముస్లిం టోపీలు ధరించి, ముస్లింల వేషధారణలో అయోధ్యలోని మసీదు వెలుపల అభ్యంతరకరమైన పోస్టర్లు అంటించారు. ఖురాన్ ప్రతుల్ని విసిరేశారు. ముస్లింలను నిందిస్తూ, ముస్లింలను దోషులుగా ప్రచారం చేస్తూ ముస్లింల వేషధారణలో అల్లర్లకు పాల్పడింది బీజేపీ కార్యకర్తలేనన్నది స్పష్టమైంది.

గడ్డం పెంచుకున్నంత మాత్రాన ఎవరూ రవీంద్రనాథ్ టాగూర్ అయిపోరు. అలాంటప్పుడు మరి ఇతనేనా మన విజయవంతమైన ప్రధాన మంత్రి? సర్దార్ పటేల్ విగ్రహానికి మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడు. కార్పొరేట్లకు అయిదు లక్షల యాభై అయిదు వేల కోట్లు రుణమాఫీ చేశాడు. ప్రధాని తన విదేశీ యాత్రలకు 25వేల కోట్లు బీజేపీ పార్టీ ఆఫీసుకి రూ.350 కోట్లూ, తమ పార్టీ వ్యాపార ప్రకటనలకు 500కోట్లు, ప్రధాని సెక్యూరిటీ 591 కోట్ల 30లక్షల ఖర్చు వస్తూ ఉంది. గడచిన ఐదేండ్లలో కుంభమేళాలకు 500కోట్లు, ట్రంప్‌కు నమస్కారం చెప్పడానికి వందకోట్లు ఖర్చు చేశాడు. ఇతని వల్లనే కదా ద్రవ్యోల్బణం పెరిగిందీ? ఇతని వల్లనే కదా పెట్రోల్, డిజిల్, గ్యాసు సిలెండర్ ధరలు ఊహించలేనంతగా పెరిగాయీ? గడచిన 30-40 సంవత్సరాలలో ఏనాడూ ఇంతమంది సైనికులు చనిపోలేదు. ఈయన గారి అధ్వాన్నపు పాలన ఎలా ఉందో చెప్పడానికి ఇంకా ఎన్ని ఉదాహరణలు కావాలీ? అంటూ ప్రతిపక్ష నేతలు పార్లమెంట్‌లోనే అనేకసార్లు గగ్గోలు పెట్టారు. సంసద్ టి.వి., ఇతర జాతీయ టెలివిజన్ చానళ్ళ ద్వారా దేశ ప్రజలు అన్నీ గమనిస్తూ వచ్చారు. తమ 'మన్‌కి బాత్' అక్కడ ప్రతిపక్షాలు గొంతెత్తి చెపుతున్నాయని అనుకున్నారు. ప్రత్యక్ష ప్రసారం చేసింది సంసద్ టి.వి.యే గనక, అది అధికార ప్రకటననే - అని దేశ ప్రజలు భావించారు!

కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతిల్ - "టిప్పు సుల్తాన్ అభిమానులు ఈ దేశంలో ఉండటానికి వీలులేదు. వారిని వెంటాడి వేటాడి చంపేయండి. లేదా అడవి ప్రాంతాలకు పారద్రోలండి. మనం హిందువులం శ్రీరాముడి భక్తులం!" అంటూ కర్నాటకలోని కొప్పాల్ జిల్లాలోని యెల్‌బుర్గాలో ఈ విద్వేష ప్రసంగం చేశాడు. ఫలితంగా కర్నాటక ప్రజలు తమ తీర్పు నిచ్చారు. ఎవరిని పారదోలాలన్నది బహుశా వారికి తెలిసినట్టుంది! ఆంగ్లేయులను ఎదిరించి పోట్లాడిన భారతీయ పాలకుడు టిప్పు సుల్తాన్‌ను వీరు దేశద్రోహి అని అంటారు. ఎందుకూ? అంటే - అతను ముస్లిం రాజు కాబట్టి! ఆంగ్లేయుల బూట్లు నాకి క్షమాభిక్ష అడుక్కున్న సావర్కర్ వీరి దృష్టిలో గొప్ప దేశభక్తుడు. ఎందుకూ? హిందూ మహాసభ / ఆరెస్సెస్ / బీజేపీల సభ్యుడు గనక! గాంధీని హత్యచేసిన గాడ్సేకు వెనక ఉన్నది సావర్కరేనన్న విషయం కావాలనే దాచిపెడతారు.

ఉత్తర ప్రదేశ్ అమేథికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ కొన్నేళ్ళ క్రితం తన పొలంలో గాయపడి పడిపోయిన 'సారస్' రకం కొంగకు చిన్నపాటి కట్టుగట్టి వైద్యం చేసి కాపాడాడు. అలా ఆ కొంగ అతని దగ్గరే ఉండిపోయింది. అటవీశాఖ అధికారులు వచ్చి ఆ కొంగను స్వాధీనం చేసుకుని సమస్‌పూర్ పక్షుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. అంతవరకు బాగానే ఉంది. కానీ ఆరిఫ్‌పై అధికారులు కేసు నమోదు చేయడం వివాదాస్పదమైంది. పక్షి ప్రాణాలు కాపాడినందుకు బీజేపీ ప్రభుత్వం ఆరిఫ్‌పై కేసు పెట్టింది. కారణం మరేమీలేదు, అతను ముస్లిం కావడమే. అలా కేసులు పెడితే పెద్ద పెద్ద వాళ్ళమీదే పెట్టాలి. ప్రధాని మోడీ తన నివాసంలో నెమళ్ళు పెంచుకుంటే కేసు ఉండాలి కదా? అలాగే యూపీ ముఖ్యమంత్రి యోగి తన కార్యాలయంలో పనిచేస్తూ ఉండగా, ఆయన ఒళ్ళో బుల్లి కోతి వచ్చి కూర్చుంటుంది. ఆయన దాన్ని ఆడిస్తూ ఉంటాడు. ఆయన మీద కేసు ఉండాలి కదా? వీళ్ళు ఆ జంతువుల / పక్షుల గాయాలు మాన్పలేదు. ఆరోగ్యంగా ఉన్నవాటినే పెంచుకుని ఆడుకుంటున్నారు. అటవీ చట్టం ప్రకారం అడవి జంతువుల్ని బలవంతంగా ఇంట్లో కట్టి పడేసుకోవడం నేరం. ప్రాణాలు కాపాడి, ఆహారం



పెట్టినందుకు ఓ కొంగ ముస్లిం యువకుడికి దగ్గరయ్యింది. అంతే - అది అతని పెంపుడు పక్షి కాదు. బలవంతంగా దాన్ని తన దగ్గర ఉంచుకోలేదు. విషయం క్షుణ్ణంగా పరిశీలించక, దురుద్దేశంతో కక్షపూరితంగా కేసులు పెట్టడం నేటి బీజేపీ ప్రభుత్వానికి అలవాటైపోయింది. MEMORY GARBAGE IS FULL - CLEAN అంటూ తరచూ మనం మన మొబైల్‌లో ఒక మెసేజ్ చూస్తుంటాం కదా? అయితే అది, నేటి మన కేంద్ర ప్రభుత్వానికి కూడా పనికొచ్చేట్లుగా ఉంది! మన కేంద్ర ప్రభుత్వపు పోకడ చూస్తే ఒక ఉరుదూ కవి ఇలా అన్నాడు... "ఓ చైన్ సె సోరహేఁ హై షహర్ బేచ్‌కర్ / కొయీ సుహాగ్ బచారహే జేవర్ బేచ్‌కర్ / బాప్ నె ఉమర్ గుజారీ థీ ఘరొందే బనానే మె / బేటా ఉస్‌కి సాంసే ఖరీద్ రహాహై ఘర్ బేచ్‌కర్ / బర్బాద్ హెూగయే కయీఁ ఘర్ దవా ఖరీద్ నే మే / కుచ్ లోగోంకి తిజోరీ భర్‌గయీ జహర్ బేచ్‌కర్".

భారత ప్రధాని అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడు "మై యుద్ధ్‌కి దేశ్ సే నహీఁ ఆయా/ మై బుద్ధ్‌కి దేశ్ సే ఆయా హూఁ" అని గొప్పగా చెప్పుకున్నాడు. అంటే నేను యుద్ధాలు చేసే దేశం నుండి రాలేదు. నేను బుద్ధుడు పుట్టి పెరిగిన దేశం నుండి వచ్చాను - అని అర్థం! అలా చెప్పుకోవడం బాగుంది. కానీ, నేను ముఖం నుండి మనుషులు పుట్టే దేశం నుండి వచ్చాను. భుజాల నుండి మనుషులు పుట్టే దేశం నుండి వచ్చాను - అని ఎందుకు చెప్పుకోలేదూ? వినాయకుడికి ప్లాస్టిక్ సర్జరీ జరిగిన దేశం నుండి వచ్చాను అని కదా చెప్పుకోవాలి? మరి అలా ఎందుకు చెప్పుకోలేకపోయారూ? అలా చెప్పుకుంటే, ప్రపంచ పౌరులు నవ్వుకుంటారని భయం. ఒకప్పుడు గుజరాత్‌లో ఇప్పుడు మళ్ళీ మణిపూర్‌లో నరమేధం జరుగుతూ ఉంటే దేశ ప్రధాని మౌనవ్రతం చేపట్టడమేమిటీ? దేశ ప్రజలకు భరోసా ఇచ్చి, ధైర్యం చెప్పి, సమస్యను పరిష్కరించాల్సింది ఎవరూ? గత్యంతరం లేక నిండు పార్లమెంట్‌లో విపక్ష నేత - 'తమరు దేశభక్తులు కారు. దేశ ద్రోహులు' అని గొంతెత్తి అరవాల్సిన పరిస్థితి వచ్చింది కదా?

> ఈ దేశ పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటున్నారా? లేక మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారా? ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఎంతకాలం అధికారం వెలగబెట్టగలరూ? 'మీ విద్వేషపు బజారులో మేం ప్రేమ దుకాణాలు తెరుస్తూ వెళతాం' అని అన్నారు విపక్షనేత రాహుల్. "డెమొక్రసీ హమారీ డిఎన్ఏ మై హై" అని దేశ ప్రధాని అమెరికా వైట్‌హౌస్‌లో గొంతు చించుకుని వచ్చారు. అసలు ఆయనకు డెమాక్రసీ అనే పదం ఉచ్చరించే అర్హత ఉందా? అని దేశ పౌరులు ఆలోచనలో పడ్డారు. వాస్తవాల్ని తొక్కిపెట్టి గాలి కబుర్లు చెప్పేవారిని ఈ ఆధునిక - ఆలోచనా యుగంలోని జనం విశ్వసించరు.

ఈ దేశ పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటున్నారా? లేక మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారా? ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఎంతకాలం అధికారం వెలగబెట్టగలరూ? 'మీ విద్వేషపు బజారులో మేం ప్రేమ దుకాణాలు తెరుస్తూ వెళతాం' అని అన్నారు విపక్షనేత రాహుల్. "డెమొక్రసీ హమారీ డిఎన్ఏ మై హై" అని దేశ ప్రధాని అమెరికా వైట్‌హౌస్‌లో గొంతు చించుకుని వచ్చారు. అసలు ఆయనకు డెమాక్రసీ అనే పదం ఉచ్చరించే అర్హత ఉందా? అని దేశ పౌరులు ఆలోచనలో పడ్డారు. వాస్తవాల్ని తొక్కిపెట్టి గాలి కబుర్లు చెప్పేవారిని ఈ ఆధునిక - ఆలోచనా యుగంలోని జనం విశ్వసించరు. మణిపూర్‌లో ఇద్దరు కుకీ తెగ మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటనపై అగ్రరాజ్యం అమెరికా ఆగ్రహించింది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపింది. మానవ హక్కుల్ని కాపాడాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. "మణిపూర్ మె భారత్ మాతాకి హత్యా హు ఈ హై" అని విపక్షనేత గొంతు చించుకుని అరిచిన అరుపు పార్లమెంట్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రతిధ్వనించింది. జాతుల మధ్య, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్ల కోసం కుట్రలు చేసే పాలకులు మతాన్ని దోపుడు కర్రలుగా చేసుకుని, ప్రభుత్వాన్ని నడిపిస్తూ ఉంటే ఏమనుకోవాలీ? అదొక వికలాంగ ప్రభుత్వమనుకోవాలి! మతం వేరు - ప్రజాస్వామ్యం వేరు అని పాలకులు గ్రహించినప్పుడు కదా మళ్ళీ దేశ ఆరోగ్యం పునరుద్ధరించబడేదీ? రాహుల్ గాంధీ ఆక్రోశాన్ని పార్లమెంట్ రికార్డుల్లోంచి తొలగించుకోగలరు. కానీ, ప్రపంచ పౌరుల మనుసుల్లోంచి తొలగించలేరు.

- వ్యాసకర్త సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.



'సామాజిక విప్లవకారుడు సర్వాయి పాపన్న'

పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన పోరాట యోధుడు, సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350ఏండ్ల కిందనే కృషి చేసిన నాయకుడాయన. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగ దొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు. రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన ధీరుడతడు. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవరి. పాపన్న ఉమ్మడి వరంగల్ (జనగామ)జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో ధూళ్మిట్ట శాసనం ప్రకారం 18 ఆగస్టు 1650లో జన్మించాడు. బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనిస్తూ స్నేహితులతో చర్చించేవాడు. దీంతో చిన్నతనం నుంచే ఆధిపత్య బ్రాహ్మణ భావజాల వ్యతిరేక బీజాలు పాపన్నలో ఏర్పడ్డాయి. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. కానీ బహుజన రాజ్యం కోసం పోరడతానని తల్లితో ప్రతిజ్ఞ చేశాడు. పాపన్న ఎక్కువగా ఇతర కులాల వారితో కలిసి తిరిగేవాడు. వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహేబ్ పాపన్న ప్రధాన అనుచరులేగాక వీరంతా బహుజనులు. ఆయన ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి.

తెలంగాణలో మొఘల్ రాజుల ఆధిపత్యాన్ని అంతం చేయాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి బానిసత్వ విముక్తి కల్పించాలని గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగురవేయాలని నిర్ణయించాడు పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. పన్నెండు వేల మందితో గెరిల్లా సైన్యాన్ని, మూడు వేల మందితో పదాతి దళాలు, ఐదు వందల మందితో రక్షకదళాలను ఏర్పాటు చేసుకున్నాడు. దళిత, గిరిజనులను చేరదీసి వారికి యుద్ధ విద్యలను నేర్పాడు. మొగలుల సైన్యంపై తన సైన్యంతో దాడిచేసి తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ని రాజధానిగా చేసుకుని 1675లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. ఛత్రపతి శివాజీకి సమకాలికుడు పాపన్న. ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో శివాజీ ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణలో మొగలుల పాలన అంతానికి పోరాడారు. 1687-1724 వరకు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా ఉద్యమించాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు, కోటలు 21వరకు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. కనుచూపు మేరలో శత్రువులను కనిపెట్టేలా కోటలు నిర్మించాడని చరిత్రకారుల విశ్లేషణ.ఆధునిక ఆయుధాలు కూడా ఉపయోగించినట్లు చారిత్రక ఆనవాళ్ళు లభించాయి. కోటకు నాలుగు వైపులా బురుజులు, మధ్యలో ఎత్తైన మరో బురుజు, దాని నుంచి మరో బురుజు వైపు నడిచి వెళ్లేందుకు సరిపడా వెడల్పైన స్థలం ఉండేలా నిర్మించాడు. శత్రువులను ఎదుర్కొనేందుకు వీలుగా కోటగోడపై పిట్టగోడలకు అనువైన రంధ్రాలు, ఈ కోట నుంచి బయటకు వెళ్లేందుకు మూడు సొరంగాలను, కోటలను శత్రువులకు అంతు చిక్కకుండా కట్టించాడు.

1700-1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కోమెట్టూ ఎక్కుతూ చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకున్నాడు. మొగలు రాజు పాపన్న పరాక్రమాన్ని గుర్తించి గోల్కొండ ప్రభువుగా ప్రకటించాడు. ఆయన ఏడు నెలలపాటు అధికారం చెలాయించాడు. పాపన్న ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలుల తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేశారు. ఒక సామాన్య గీత కార్మికుడు గోల్కొండ ప్రభువుగా ఉండటం గిట్టని అగ్రకుల ఆధిపత్య వర్గాలు ఢిల్లీ బహదూర్‌షాకు పాపన్నపై అసత్య ప్రచారాలు చేశారు. పాపన్న ప్రయత్నాన్ని ద్వంద్వ తిరుగుబాటుగా అభివర్ణించారు అగ్రవర్ణ చరిత్రకారులు. దోపిడీదొంగగా చిత్రీకరించారు. ఆ విషయాలు నమ్మిన ఢిల్లీ బహదూర్‌షా పాపన్న సైన్యంపై దాడి చేసి ఆరునెలలు పోరాడినట్లు సమాచారం. యుద్ధం జరుగుతున్న రోజుల్లోనే (1710)లో ఓ రోజు రాత్రి పాపన్న ఉద్యమద్రోహి చేత పట్టుపడినట్లు, కొద్దిరోజుల తర్వాత పాపన్నను ఉరితీసి మృతదేహాన్ని ముక్కలుగా చేసి తలను ఢిల్లీకి పంపారని చరిత్రకారులు రిచర్డ్స్, హనుమంతరావులు తెలిపారు. చరిత్రను వక్రీకరించొచ్చు కానీ ప్రజల హృదయాల్లో సంపాదిం చుకున్న పాపన్న స్థానాన్ని ఎవరూ చెరపలేరు. మొగలు ప్రభువుల అరాచకాలకు, మతఛాందస విధానాలకు వ్యతిరేకంగా దాదాపు ఇరవై ఏండ్లపాటు పోరాడిన మహాపోరాట యోధుడు. బహుజన రాజ్య విస్తరణకు(ఓరుగల్లు నుండి గోల్కొండ వరకు) కృషి చేసిన వీరుడు. ఆయన మరణించినా పాపన్న చరిత్రను వీరగాదలుగా, జానపద కళా రూపాల ద్వారా ఊరురా చెప్పేవారు. పాపన్న ఆశయ సాధనలో పాలుపంచుకోవడమే ఆయనకు మనమిచ్చే నివాళి.

(నేడు సర్వాయి పాపన్న 373వ జయంతి)

- పాకాల శంకర్ గౌడ్, 9848377734

పుష్పా శ్రీనివాస్

విలీనం సరే... సీసీఎస్ డబ్బు సంగతేంది?

కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఆసియా ఖండంలోనే ప్రతిష్టాత్మక కో-ఆపరేటివ్ సొసైటీలలో రెండవ స్థానంలో ఉన్న సంస్థ టీఎస్ఆర్‌టీసీ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) దేశదేశాల నుండి అనేక సంస్థలు అధ్యయనం కోసం సందర్శించిన సంస్థ. అటువంటి ప్రతిష్టాత్మక సంస్థ నేడు తన వాటాదారులకు ఒక్క రూపాయి కూడా లోన్ ఇవ్వలేని స్థితికి ఎందుకు వచ్చింది? సీసీఎస్ డిపాజిట్ చేసుకున్న దానిపై వచ్చే వడ్డీ డబ్బులతో జీవనం గడుపుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు వడ్డీ చెల్లించలేని స్థితి ఎందుకు వచ్చింది? కూతురు పెండ్లి, పిల్లల చదువులకు ప్రయివేటు వడ్డీలు తెచ్చుకొని వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఎందుకు? మాతృసంస్థ ఆర్‌టీసీ నుండి రిటైరైన/ వీఆర్ఎస్ తీసుకున్న వారికి చెల్లించాల్సిన డబ్బులు కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసే పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి కారణమెవరు? ప్రయివేటు అప్పుల నుండి రక్షించుకోవడం, అవసరమైన సమయంలో తేలికగా రుణం పొంద డం కోసం 05 ఏప్రిల్ 1952లో ఏర్పాటు చేసుకున్నదే ఈ సీసీఎస్ సంస్థ. రాష్ట్ర విభజన అనంతరం టీఎస్ఆర్‌టీసీ సీసీఎస్‌గా పని చేస్తున్నది. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాతృసంస్థ ఆర్టీసి యాజమాన్యం కార్మికుల బేసిక్ పే నుండి ఏడు శాతం మూలధనం వాటా, కార్మికులు తీసుకున్న లోన్‌ల నెలవారీ రికవరీలను జీతం నుంచి స్వాధీనం చేసుకుని 15 రోజుల లోపు సీసీఎస్‌కు జమ చేస్తారు. సీసీఎస్ నిర్వహణ అనేది పూర్తిగా కార్మికుల ఆధ్వ ర్యంలో ఎన్నికైన మేనేజింగ్ కమిటీ. దీన్ని కార్యదర్శి ద్వారా నిర్వహణ చేస్తారు. ఇది లాభాపేక్షతో కాకుండా కార్మికులకు ఇచ్చే అప్పుపై తీసుకుంటున్న వడ్డీకి, డిపాజిట్‌లపై వచ్చే వడ్డీకి మధ్య ఉండే ఒక శాతం వడ్డీతోనే నడుస్తున్నది.

సీసీఎస్ డబ్బును వాడుకున్న ఆర్‌టీసీ

ఆర్‌టీసీ యాజమాన్యం చేసిన రికవరీలను 60రోజుల లోపు చెల్లించవచ్చని, 60 రోజులు దాటిన పీరియడ్‌కు వడ్డీతో చెల్లించాలని 2012లో సీసీఎస్ మేనేజింగ్ కమిటీతో ఒక అవగాహన కుదిరింది. గత కొన్నేండ్లుగా ఆర్‌టీసీ యాజమాన్యం ఆర్‌టీసీకి చెల్లించాల్సిన డబ్బులను తన స్వంతం కోసం వాడుకోవడం ప్రారంభించి, సీసీఎస్‌కు మాత్రం చిల్లర విదిల్చడం ప్రారంభించింది. దాంతో సీసీఎస్‌కు ఆర్‌టీసీ సంస్థ చెల్లించాల్సిన అసలు, వడ్డీ డబ్బులను చెల్లించకుండా ఇబ్బంది పెడ్తూ వస్తున్నది. ఆర్‌టిసి సంస్థ తమకు డబ్బులు చెల్లించాలని 2019లో కూడా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. కోర్టు తీర్పు ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఒక్కసారిగా ఇవ్వకుండా ఇన్‌స్టాల్ మెంట్స్‌గా ఇచ్చారు. మరి ఆ తర్వాతనైనా తమ తప్పు తెలుసుకొని, కార్మిక కుటుంబాల ప్రయోజనాల దృష్టితోనైనా సీసీఎస్ కోసం రికవరీ చేసిన డబ్బులను సీసీఎస్‌కు చెల్లించాల్సిన ఆర్‌టీసి సంస్థ, ఆ పని చేయకుండా నిస్సిగ్గుగా వ్యవహ రించింది. ఈ పరిస్థితి వల్ల సీసీఎస్‌కు ఆర్‌టీసీ సంస్థ ఇవ్వాల్సిన డబ్బులు రూ.670 కోట్లు కాగా, నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన వడ్డీ సుమారు రూ.400 కోట్లు, వెరసి మొత్తం రూ.1070 కోట్లు ఆర్‌టీసీ వాడుకొని, సీసీఎస్‌ను దివాళా వైపునకు నెటింటి. ఆర్టీసీ తప్పుకు 45వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడటమేగాక తీవ్ర అభద్రతకు లోనవుతున్నారు.ఈ స్థితిలోనే సీసీఎస్ మేనేజింగ్ కమిటీ మరోసారి రాష్ట్ర హైకోర్టు మెట్లెక్కింది. దీనిపైన 25 నవంబర్ 2022న మధ్యంతర ఉత్తర్వులనిస్తూ, ఉత్తర్వులు ఇచ్చిన రోజు నుండి నాలుగు వారాలలోపు రూ.100 కోట్లు ఇవ్వాలని, మరో నాలుగు వారాల తర్వాత రూ.100 కోట్లు ఇవ్వాలని ఆర్డరు ఇచ్చింది. ఆర్‌టీసీ యాజమాన్యం ఆ డబ్బులు చెల్లించకుండా కోర్టు తీర్పు ఉల్లంఘనకు పాల్పడింది. కోర్టు తీర్పు అమలు కాకపోవడం మరో పిటీషన్‌ను 15మార్చి2023న హైకోర్టులో సీసీఎస్ యాజమాన్యం ఫైల్ చేసింది. దీనిపైన స్పందించిన కోర్టు 15మే2023 లోపు రూ.50 కోట్లు చెల్లించాలని, 25నవంబర్ 2022 నుండి ఆరు నెలలలోపు మరో రూ.100 కోట్లు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని కూడా



యాజమాన్యం అమలు చేయలేదు. యాజ మాన్యం చర్యను కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనగా పరిగణించి చర్యలు తీసుకోవాలని సీసీఎస్ యాజమాన్యం కోర్టులో కేసు ఫైల్ చేసింది.

ఆందోళనలో కార్మిక కుటుంబాలు...

సీసీఎస్ సంస్థకు చెల్లించాల్సిన డబ్బులు ఆర్‌టీసీ చేస్తున్న దానం కాదు. సీసీఎస్ కోసం రికవరీ చేస్తున్న డబ్బులను సకాలంలో సీసీఎస్‌కు చెల్లించమని మాత్రమే. ఆర్‌టీసీ ఆ పని చేయకుండా 45వేల మంది కార్మికుల కుటుంబాలతో ఆటలాడుకుంటున్నది. సీసీఎస్‌కు డబ్బులు జమ చేయడం ఆలస్యం చేస్తూనే, అధికారులందరూ తమ సభ్యత్వాన్ని రద్దు చేసుకుని డబ్బులు తీసుకున్నారు. తాము చేసిన డిపాజిట్లను కూడా ఉపసంహరించుకున్నారు. అయినా ఇప్పటికి సీసీఎస్ పైన ఉన్న నమ్మకంతో 35వేల మంది రెగ్యులర్ కార్మికుల, 8వేల మంది రిటైరైన కార్మికులు వాటాదారులుగా ఉన్నారు. కార్మికుల కుటుంబాల ప్రయోజనాలే ముఖ్యమనుకుంటే కోర్టు జోక్యం చేసుకున్న తర్వాతనైనా సీసీఎస్ కోసం చేస్తున్న రికవరీలను ప్రతి నెలా జమచేయాలి. సీసీఎస్ సొమ్మును ఆర్‌టీసీ తన సొంత అవసరాలకు వాడుకొని సీసీఎస్ సంస్థను సంక్షోభం వైపు నెట్టడం అత్యంత దుర్మార్గం. కోర్టులో యాజమాన్యం వేసిన అఫిడవిట్‌పైన కూడా అసంబద్ధమైన వాదనలు చేశారు. రోజుకి రూ.5 కోట్లు నష్టం వస్తుంది కాబట్టి చెల్లించలేక పోతున్నామని, మరో ఆరు నెలల సమయం ఇవ్వాలని కోరారు. 'నీదికాని డబ్బులు సంవత్సరాల తరబడి వాడుకోవడమే ఒక తప్పు.. ఆ చర్యను సమర్థించుకొనే క్రమంలో అడ్డగోలు వాదనలు చేయడం మరో తప్పు' అనే విషయం ఆర్‌టీసీ యాజమాన్యం గుర్తించడం లేదు. ఆర్‌టీసీ వాడుకొన్న డబ్బులపై నిబంధనల ప్రకారం చెల్లిం చాల్సిన వడ్డీ మరో ప్రధానమైన సమస్య. అంతకుముందున్న నిబంధనను మార్చి 60 రోజుల తర్వాత చెల్లించకపోతే నిబంధనల ప్రకారం వడ్డీ చెల్లించాలని అంగీకరించిన ఆనాటి మేనేజింగ్ కమిటీది తప్పే. దానిని సరైన అర్థంతో అమలు చేయకుండా, నేడు ఆర్‌టీసీ యాజమాన్యం రూ.400 కోట్లు వడ్డీ చెల్లింపు గురించి మాట్లాడటం లేదు. ఆర్‌టీసీ సంస్థ బ్యాంకుల నుండి తెస్తున్న అప్పులకు 12శాతం వరకు వడ్డీ చెల్లిస్తూ, సీసీఎస్ డబ్బులుపై వడ్డీ చెల్లించడంపై పిల్లిమొగ్గలు వేయడం సరైంది కాదు.

ప్రభుత్వ బాధ్యత లేదా?

ఆర్‌టీసీ సంస్థ చెల్లించాల్సిన అసలు రూ.670 కోట్లు (ప్రతి నెలా రూ.18 కోట్లు కలుపుకోవాలి), వడ్డీ డబ్బులు రూ.400 కోట్లు చెల్లించాలి. ఒకవేళ అనేక ఆందోళనల అనంతరం అసలు చెల్లించి, వడ్డీకి ఎగనామం పెట్టినా వాటాదారులు అందరూ లక్షకు పైగా నష్టపోతారు. సీసీఎస్ వద్ద డబ్బులు భద్రంగా ఉంటాయని నమ్మిన పేద కార్మికుల కుటుంబాలు మరీ ముఖ్యంగా రిటైరై వడ్డీ మీద ఆధారపడి బతికే కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారు. 2019 సమ్మె ముగిసిన అనంతరం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ పిఎఫ్ మరియు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ బకాయిలు వాయిదాలలో చెల్లించబడతాయి అని హామీ ఇచ్చారు. కానీ నాలుగు సంవత్సరాలు గడిచినా అది అమలుకాక పోవడంపై ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించదా? ఆగస్టు 6న శాసనసభలో జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, ఆర్టీసికి వున్న లయబిలిటీస్, అప్పులన్నీ ఆర్‌టీసీనే చెల్లిస్తుంది అని అనడానికి అర్థమేంటి? ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు, ఆర్‌టీసీ కార్మికుల దృష్టి మొత్తం ఆర్‌టీసీ విలీన ప్రక్రియపై ఎక్కువగా ఉంది. సీసీఎస్‌ను బతికించుకోకపోతే మనకి మనమే నిర్మించుకొన్న ప్రయోజనకర కో-ఆపరేటివ్ వ్యవస్థను కోల్పోతాము. అందుకని కార్మిక ప్రయోజనాల దృష్ట్యా ఆర్‌టీసీ యాజమాన్యం సీసీఎస్‌కు చెల్లించాల్సిన అసలు, వడ్డీ చెల్లించాలి. అందుకు అవసరమైతే ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు కల్పించాలి, ఇప్పటి నుండైనా రికవరీ మొత్తాలను సీసీఎస్‌కు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే కార్మిక కుటుంబాల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది.

నవతెలంగాణ

మూసీ నిర్వాసితులకు 'డబుల్' ఇండ్లు

10 వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు

- వచ్చే వారం పంపిణీ ప్రక్రియ మొదలు
- మూసీ ఆక్రమణల తొలగింపు, మూసీ అభివృద్ధి
- ప్రభుత్వానికి హైదరాబాద్ నగర ఎమ్మెల్యేల ఏకగ్రీవ వినతి
- ఎమ్మెల్యేలతో మంత్రి కేటీఆర్ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మూసీ పరిధిలోని పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యేలతో పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కోసం ప్రత్యేకంగా చేస్తున్న అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై ఈ సమావేశంలో ఎమ్మెల్యేలంతా సంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో వరదల నివారణ కోసం చేపట్టిన ఎస్.ఎన్.డీ.పీ కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందని, గతంలో భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయన్నారు. ఈ సంవత్సరం భారీగా వర్షాలు కురిసినా వరద ప్రమాదం లేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎస్.ఎన్.డీ.పీ కార్యక్రమంతోపాటు మూసీ నదిని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా ఉంటామని ఎమ్మెల్యేలు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 10 వేలకు పైగా ఇండ్లను మూసీ నది ఒడ్డున దుర్భర పరిస్థితుల్లో నివసిస్తున్న పేదలకు అందించాలని కోరారు. మూసీపైన కబ్జాలను తొలగించేలా ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని మంత్రికి ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేశారు.

దాంతో మూసీ నదికి అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపుతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించనున్నట్టు మంత్రి హామీ ఇచ్చారు. దీంతోపాటు మూసీ నది వరద నివారణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు, భవిష్యత్తు ప్రణాళికలకు ఈ ఆక్రమణల బెడద తగ్గుతుందన్నారు. మూసీ వెంట వరదకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని తెలిపారు. ఇప్పటికే మూసీ ప్రాజెక్టు అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాథమిక ప్లానింగ్ పూర్తి చేసిందన్నారు.

వచ్చే వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో గుర్తించిన లబ్దిదారులకి ఇండ్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నచోటనే నిర్వహిస్తామని తెలియజేశారు. తమ నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి, రానున్న ఎన్నికల్లో మద్దతు అడగాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.

మరణించిన జర్నలిస్టుల ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు.. : అల్లం నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జర్నలిస్టుల సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోసం మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు నిర్ణీత నమూనాలో పూర్తి చేసి సంబంధిత జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా ధృవీకరించి పంపాలని సూచించారు. దరఖాస్తుతోపాటు జర్నలిస్టు మరణ ధృవీకరణ, ఆదాయ, కుటుంబ ధృవీకరణ పత్రాలతో పాటు జర్నలిస్టు గుర్తింపు కార్డు తదితర వివరాలు ఉండాలని పేర్కొన్నారు. ప్రమాదం బారిన పడిన జర్నలిస్టు లేదా అనారోగ్య కారణాలతో పని చేయలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులు కూడా ఆర్థిక సహాయార్థం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తుతోపాటు ప్రభుత్వ సివిల్ సర్జన్ డాక్టరు ఇచ్చిన "జర్నలిస్టు పని చేసే స్థితిలో లేడు **(INCAPACITATION)**" అనే సర్టిఫికేట్‌తో పాటు ఆదాయ, జర్నలిస్టు గుర్తింపు కార్డు తదితర వివరాలతో జిల్లా పౌర సంబంధాల అధికారి ధృవీకరణతో పంపాలని సూచించారు.

బహుజన ఆత్మగౌరవానికి సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికీ, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని సీఎం కేసీఆర్ అన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. సర్వాయి పాపన్న జయంతి (ఆగస్టు 18) సందర్భంగా వారి కృషిని, పోషించిన చారిత్రక పాత్రను సిఎం కేసీఆర్ స్మరించుకున్నారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ స్వయం పాలనలో సబ్బండ వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించామనీ, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాలను అమలు చేస్తున్నామని సిఎం కేసీఆర్ తెలిపారు.

లిక్కర్ స్కాంలో కవిత పాత్ర

- ఆమె ఎప్పుడైనా అరెస్టు కావొచ్చు : బీజేపీ జాతీయఅధికార ప్రతినిధిసయ్యద్‌జాఫర్ ఇస్లామ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఉందనీ, ఆమె ఎప్పుడైనా అరెస్టు కావొచ్చని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లామ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పదేండ్ల నుంచి కేసీఆరే అధికారంలో ఉన్నారనీ, ప్రశ్నలేమో మమ్మల్ని అడగటం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు కేసీఆర్ కుటుంబానికి మనీ మేకింగ్ మిషన్స్‌గా తయారయ్యాయని ఆరోపించారు. తాము అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. యూపీఏ హయాంలో దేశంలో 12 లక్షల కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు.

జర్నలిస్టు బాబాయి ఇకలేరు

క్యాన్సర్‌తో సీహెచ్‌ఎంవీ కృష్ణారావు కన్నుమూత

- రాజకీయ విశ్లేషకులుగా ప్రసిద్ధి
- విలేకరి నుంచి సంపాదకుడిగా ఎదిగిన వైనం
- సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్, పలువురు ప్రముఖులు


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మీడియా రంగంలోని జర్నలిస్టులు, రాజకీయ నాయకులు 'బాబాయి' అని అప్యాయంగా పిలుచుకునే సీనియర్ జర్నలిస్టు సీహెచ్‌ఎంవీ కృష్ణారావు(64) ఇకలేరు. క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన పరిస్థితి విషమించి గురువారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలను నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఆయన పూర్తిపేరు చిర్రావూరు వెంకట మాణిక్య కృష్ణారావు 1959లో ఏలూరులో జన్మించిన ఆయన 1975లో స్ట్రింగర్‌గా జర్నలిజంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ తెలుగు దినపత్రికలతో పాటు డెక్కన్ క్రానికల్, ది న్యూ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఇంగ్లీషు మీడియాలోనూ పనిచేశారు. ది న్యూ ఇండియా ఎక్స్‌ప్రెస్ పత్రికకు సంపాదకులుగా పనిచేశారు. ఆయన సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ బీట్ రిపోర్టర్‌గానూ, డీసీలో బ్యూరో చీఫ్‌గానూ పనిచేశారు. అన్ని అంశాలపైనా సమగ్ర పట్టున్న రాజకీయ విశ్లేషకులుగా పేరుపొందారు. న్యూస్ ఛానళ్లల్లో తన విశ్లేషణలతో ఆయన ప్రసిద్ధి చెందారు. 64 ఏండ్ల జీవిత ప్రస్థానంలో 47 ఏండ్లు జర్నలిజం రంగానికే ఆయన సేవలందించారు. ఆయన్ను జర్నలిస్టులు, రాజకీయ నాయకులంతా బాబాయి అని పిలిచేవారు.

అభ్యుదయ భావాలున్న వ్యక్తి కృష్ణారావు : సీఎం కేసీఆర్

సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్‌ఎంవీ కృష్ణారావు మరణం పట్ల సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. అభ్యుదయ భావాలు కలిగిన ఆయన సీనియర్ జర్నలిస్టుగా చేసిన సేవలను స్మరించుకున్నారు. పలు రంగాల్లో లోతైన అవగాహనతో ప్రజా ప్రయోజనాల కోణంలో వారు చేసిన రచనలు, విశ్లేషణలు, కొనసాగించిన టీవీ చర్చలు ఆలోచన రేకెత్తించేవిగా ఉండేవని గుర్తుచేశారు. జర్నలిజం రంగానికి నిజాయితీగా సేవలందించిన ఆయన మరణం పత్రికా రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు

సీహెచ్‌ఎంవీ కృష్ణారావు మరణం పత్రికా రంగానికి తీరని లోటు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఏపీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యదర్శి, కమిషనర్ అశోక్‌రెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తదితరులున్నారు.

గోల్కొండ కోటను జయించిన మొనగాడు పాపన్న

సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పరిచయం చేసింది కల్లుగీత కార్మిక సంఘమే : కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాపన్న పోరాట జీవిత చరిత్రపై ఎగ్జిబిషన్ ఏర్పాటు

- పాపన్న చరిత్రను తొక్కాలని చూస్తే విత్తనమై మొలకెత్తాడు : జయరాజు




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భూస్వాములకు, మొగల్ రాజులకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించిన మొనగాడు సర్దార్ సర్వాయి పాపన్న అని తెలంగాణ కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. ఆయన చరిత్రను తెలంగాణ సమాజానికి పరిచయం చేసిన ఘనత తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘానికే దక్కుతుందని కొనియాడారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో సర్దార్ సర్వాయి పాపన్న జీవన పోరాట చిత్రాలతో కూడిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..చరిత్రలో తనకంటూ పేజీలేని వీరున్ని తన కుంచెతో నవ తెలంగాణ ఆర్టిస్టు భాస్కర్ అద్భుతంగా చిత్రీకరించారని ప్రశంసించారు. ఛత్రపతి శివాజీ అంతటి చరిత్ర కలిగిన పాపన్న చరిత్రను కూడా వెలుగులోకి తీసుకొచ్చారన్నారు. పాపన్న విగ్రహం లండన్ విక్టోరియా మ్యూజియంలో ప్రజల సందర్శనార్థం ఉంచిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన పోరాట చరిత్రను పల్లెపల్లెకూ తీసుకెళ్లి ప్రజలను చైతన్య పర్చాలని కల్లు గీత కార్మిక సంఘాన్ని కోరారు. ప్రకృతి కవి, ప్రజావాగ్గేయకారులు జయరాజు మాట్లాడుతూ పాపన్న చరిత్రను భావితరానికి అందకుండా భూస్థాపితం చేయాలని కొందరు చూశారని విమర్శించారు. కానీ, ఆయన చరిత్ర శుద్ధి చేసిన విత్తనమై భూమిని చీల్చుకొని మొలకెత్తిందన్నారు. పాపన్న చరిత్రను నేటి యువత భుజానికెత్తుకుని ఊరూరా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. పాపన్న పౌరుషాన్ని జానపదుల గుండెల్లో వాళ్ళ గొంతులో పదిలంగా ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత జానపదులదేనని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీత రాములు మాట్లాడుతూ పాపన్న చరిత్ర ను ప్రచారం చేయడం, కల్లు ప్రయోజనాలను పాట ద్వారా తెలపడం చాలా బాగుందన్నారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.వి.రమణ మాట్లాడుతూ పాపన్న జీవిత చిత్రాలను మూడేండ్ల నుంచి సేకరించిన కృషి ఫలితమే ఈ ఎగ్జిబిషన్ అని చెప్పారు. మన దేశంలో నేటికీ 85 శాతం అణగారిన సామాజిక తరగతుల ప్రజలు రాజ్యాధికారం కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. 370 ఏండ్ల కిందనే సామాన్య కల్లుగీత కార్మికుడైన పాపన్న కత్తి పట్టి మొగల్ చక్రవర్తులకు ముచ్చెమటలు పట్టించారనీ, 12,000 సైన్యంతో అశ్వక,పిరంగి, రహస్య గూడాచారి వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటకు రాజయ్యాడని వివరించారు. అలాంటి గొప్ప చరిత్రకు భాస్కర్ తన కుంచెతో ఊపిరి పోశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా 'తాటికల్లులో ఔషధాలు పుల్లు' అనే పాటల క్యాసెట్‌ను జయరాజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. చిత్రకారుడు భాస్కర్, పాట రచయిత, సింగర్ పల్లె నరేందర్‌ను సత్కరించారు.

కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కవి రచయిత కేవీఎల్, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సుప్రజ హాస్పిటల్ ఎమ్‌డీ శిగ విజయ్ కుమార్ గౌడ్, భీమగోని చంద్రయ్య, వి వెంకట నరసయ్య, కుర్ర ఉప్పలయ్య, అంబాల శ్రీనివాస్ , బోయపల్లి సుధాకర్, కుర్ర అనిల్ ,సురుగు రాజేష్, సిద్దిపేట శ్రీనివాస్ వివిధ గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణ గౌడ్, బూర మల్సూర్ గౌడ్, ప్రభులింగం గౌడ్, రామ్మోహన్ గౌడ్, కొండల్ గౌడ్, ఎస్‌ఆర్ గ్రూప్ జోనల్ ఇన్‌చార్జి కృష్ణ గౌడ్ తదితరులు మాట్లాడారు.

నేను కాంగ్రెస్‌లోనే ఉంటా...

- జూపల్లి, దామోదర్‌రెడ్డి ఇప్పుడొచ్చి టికెటంటే ఎలా : కాంగ్రెస్ సీనియర్ నేత నాగం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నేను పార్టీ మారుతాననే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే ఉంటానని తెలిపారు. ఐదేండ్లుగా నాగర్‌కర్నూల్‌లో పార్టీని కాపాడుకుంటూ వస్తున్నట్టు చెప్పారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, దామోదర్‌రెడ్డి ఇప్పుడొచ్చి టికెట్ నాదేనంటున్నారని ఎద్దేవా చేశారు. దామోదర్‌రెడ్డి ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే అధికారికంగా చేరనేలేదని చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక బీఆర్‌ఎస్‌లోకి వెళ్ళరని గ్యారంటీ ఏంట ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'అందరూ టికెట్ కోసం దరఖాస్తు పెడిదే, నేను కూడా దరఖాస్తు చేస్తా.' అని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 48వేల కోట్ల కుంభకోణం జరిగింది. తనకు, గాంధీభవన్‌కు దూరం పెరగలేదు. అవినీతిపై సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లదే బాధ్యత. ఆ ప్రాజెక్టు అవినీతిపై తాడో, పేడో పేల్చుకోవాలని కాంగ్రెస్ ఎంపీలకు విజ్ఞప్తి. కర్నాటక 40 శాతం అవినీతి సరే... రాష్ట్రంలో 70శాతం కమిషన్‌పై మా పార్టీ కాంగ్రెస్ పోరాటం చేయాలి. రాజకీయ నాయకులు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకుని మౌనంగా ఉంటున్నారు.రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చీడ పురుగుగా మారారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నిధుల లూటీని ఆపే బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? అని ప్రశ్నించారు. 2004లో సబ్ కాంట్రాక్టర్‌గా పని చేసిన కష్టారెడ్డి...దేశంలోనే పెద్ద కాంట్రాక్టర్‌గా ఎలా ఎదిగారో చెప్పాలని నాగం ప్రశ్నించారు.

వరదలకు 49 మంది మృతి

హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక



నవతెలంగాణ-హైదరాబాద్

ఇటీవల సంభవించిన వరదల్లో 49 మంది మృతి చెందారని ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. 23 మంది మృతుల కుటుంబాలకు రూ. 4లక్షలు చొప్పున సాయం అందజేశామనీ, మిగిలిన 26 కుటుంబాలకు చెందిన వారసులను గుర్తించాక సాయం అందజేస్తామని చెప్పింది. వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పింది. ఈ మేరకు విపత్తుల నివారణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. జాతీయ విపత్తుల సహాయక నిబంధనలకు అనుగుణంగా వరద బాధితులను ఆదుకోవడం లేదని పేర్కొంటూ చెరుకు సుధాకర్ దాఖలు చేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. గవర్నమెంట్ స్పెషల్ ప్లీడర్ హరేందర్ పరిషద్ వాదనలు వినిపిస్తూ, వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలను వేగంగా తీసుకోవడం ద్వారా ప్రభుత్వం భారీ ప్రాణ నష్టం లేకుండా చేసిందన్నారు. ఇప్పటి వరకూ పంట సర్వే పూర్తి అయ్యాక నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 20,387 మంది వరద బాధితుల్ని గుర్తించామనీ, బాధితులను ఆదుకుంటామన్నారు. మళ్లీ వర్షాలు పడతాయనే హెచ్చరికల కారణంగా ఈసారైనా ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది ప్రభాకర్ కోరారు. మృతుల సంఖ్య 51 గా నమోదైందని వివరించారు. భారీ వర్షాల హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ, గత అనుభవాలను బేరీజు వేసుకుని లోటుపాట్లు సవరించాలని హైకోర్టు సూచించారు. వరద సాయంపై సమగ్ర తాజా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విచారణను 22కి వాయిదా వేసింది.

సీసీ కెమెరాల ఏర్పాట్ల గురించి చెప్పండి

సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లల్లో సీసీ కెమెరాలను ఏ మేరకు ఏర్పాటు చేశారనే విషయమై అఫిడవిట్ దాఖలు చేయాలని హోం శాఖను హైకోర్టు ఆదేశించింది. బీహార్ నుంచి వలస వచ్చిన భవన నిర్మాణ కార్మికుడు నితీష్ కుమార్ నగరంలోని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో మరణించిన ఘటనను హైకోర్టు సుమోటోగా స్వీకరించి, విచారించింది. ఈ క్రమంలో పైవివరాలు అందజేయాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది.

పోలీస్ కస్టడీలో ఉండగా గుండెపోటు వచ్చి మరణించాడనీ, దీనికి చెందిన సీసీ కెమెరా పుటేజీ ఉందని ప్రభుత్వం విచారించింది. ఈ పుటేజీతోపాటు అన్ని పోలీస్ స్టేషన్లల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై సమగ్ర నివేదికతో అఫిడవిట్

'ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం'



నవతెలంగాణ-చైతన్యపురి

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాం గుప్తా అన్నారు. ఎన్టీఆర్ నగర్ లోని దర్గా వద్ద శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో గురువారం ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పేరు ఓటర్ లిస్ట్‌లో ఉందో లేదో సరి చూసుకోవాలి సూచించారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అడ్రస్, చిరునామా, పేరులలో తప్పులుంటే సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రఫీక్ బాబా, శంకర్ మహరాజ్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేత



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు గురువారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల్ల పాండు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నల్లోల్ల పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధిలో మంత్రి హరీశ్ రావు సేవలు అభినందనీయమని కొనియాడారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ- చైతన్యపురి

కొత్తపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దయానంద గుప్త, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు పని దొరకకపోవడంతో పిల్లలను చదివించడం కష్టంగా మారిందని అన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే కార్మిక పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆటో ట్రాన్స్పోర్ట్ సంఘం యూనియన్ జిల్లా అధ్యక్షులు కే రాములు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. మనోహర్, సరూర్నగర్ సీఐటీయూ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సరూర్నగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండ్లి కూతుళ్లకు అండగా ఉప్పల ఫౌండేషన్



నవతెలంగాణ- నాగోల్

పేద పెళ్లి కూతుళ్ళకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఈ మేరకు గురువారం మహబూబాబాద్‌కు చెందిన శిరీష తల్లీదండ్రులు, హైదరాబాద్ నగరంలోని జగద్గిరిగుట్ట బాలానగర్‌కు చెందిన శ్రీలత తల్లీదండ్రులు నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస గుప్త క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస గుప్తను కలిశారు. తర్వాత ఆ తల్లీదండ్రులు వారి బిడ్డల పెండ్లిలకు సహాయం చేయాలని కోరారు. స్పందించిన శ్రీనివాస్ గుప్త ఆ అమ్మాయిల పెండ్లిలకు మంగళసూత్రం, మెట్టెలు, గాజులు, చీరలను ఉప్పల ఫౌండేషన్ కో- చైర్మన్ ఉప్పల స్వప్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లికూతుళ్లు, వారి తల్లీదండ్రులు, బంధువులు, ఐవీఎఫ్ నాయకులు గంప సత్యనారాయణ గుప్త, కందికొండ యాదగిరి గుప్త, పాలెల వీరేశం గుప్తా పాల్గొన్నారు.

మెట్రోరైల్ భూములను అమ్ముకోవడానికి
ప్రభుత్వం ఎలా అనుమతించింది?

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రోరైల్ భూములను ఎల్ అండ్ టీ అమ్ముకోవడానికి ప్రభుత్వం ఎలా అనుమతించిందని సీపీఐ(ఎం) ప్రశ్నించింది. గురువారం సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైల్‌ను నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సంస్థ ఎల్ అండ్ టీకి రాయదుర్గంలో ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని ఎల్ అండ్ టీ సంస్థ అమ్ముకున్నట్టు, దానికి రాష్ట్ర ప్రభుత్వమూ అనుమతించినట్టు తెలిసిందన్నారు. మెట్రో రైల్ నిర్వహణను 35ఏండ్లపాటు కాంట్రాక్టు పొందిన ఎల్ అండ్ టీ సంస్థ ఒప్పందం ప్రకారం తనకు కేటాయించిన భూములను అభివృద్ధి చేసి వాణిజ్యప రంగా వినియోగించుకునే హక్కును మాత్రమే కలిగి ఉందన్నారు. భూములను అమ్ముకునే అవకాశం ఒప్పందం ప్రకారం లేదన్నారు. ఒప్పందానికి విరుద్ధంగా భూములను అమ్ముకునేందుకు ప్రభుత్వం ఎలా అనుమతించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒప్పందంలో లేకపోయినా ఎల్ అండ్ టీకి అత్యంత విలువైన 15ఎకరాల భూమిని కేటాయించడం దారుణమన్నారు. కేటాయించిన భూమి విలువ మార్కెట్లో రూ.2000కోట్లకుపైగా ఉంటుందని, ఇదో కుంభకోణం మాదిరిగా ఉందన్నారు. ఎల్ అండ్ టీ మెట్రోరైల్ సంస్థ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ ఉల్లంఘిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహిస్తోందన్నారు. ఇప్పుడు భూములు అమ్ముకునే విషయంలో ప్రభుత్వంతోడు దొంగలాగా నిలబడిందన్నారు. రాయదుర్గంలో మెట్రోరైల్ భూముల అమ్మకాలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బంగారు తెలంగాణ కాదు, విజ్ఞాన తెలంగాణ కావాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు



నవతెలంగాణ-సిటీబ్యూరో/సంతోష్‌నగర్

ప్రభుత్వ విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విద్యా సంస్థలలో సమస్యలను తెలుసుకునేందుకు విద్యార్థి మహా పాదయాత్రను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీ మలక్‌పేట నుంచి హిమాయత్‌నగర్ మీదుగా అంబర్‌పేట్ బీసీ హాస్టల్ వరకు కొనసాగింది. దాదాపు 30కి.మీ మేర ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా అధ్యక్షతన జరిగిన సభలో నాగరాజు మాట్లడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పెండింగ్ స్కాలర్ షిప్స్ రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయలేదని.. 4 ఏండ్ల నుండి ఈ సమస్యలను పరిష్కారం చేయకపోవడం మూలంగా ఎంతోమంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలు, కేజీబీవీలు, కళాశాలలు పాత భవనాల్లో నడుస్తున్నాయని..ఇరుకు గదుల్లో చదువులు కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉంటే ఒక్క కళాశాలలో కూడా ఇప్పటికీ పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్స్ ఇవ్వలేదని అన్నారు. 2018లో మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో ఇంటర్ విద్యార్థులకు భోజనం అందించేందుకు కమిటీ వేశారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు మధ్యాహ్నం భోజనంపై ఎలాంటి నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్, గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని..వాటిలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఖాళీలను కూడా భర్తీ చేయడం లేదని విమర్శించారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి యాత్ర రథసారథి కె.అశోక్ రెడ్డి మాట్లడుతూ..హైదరాబాద్ ఉమెన్ యూనివర్శిటీని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూని వర్సిటీ ప్రకటించిన నిధులు ఇవ్వలేదన్నారు. తక్షణమే రూ.100 కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్డినరీ బస్సు పాసులను కూడా మెట్రో బస్సులలో అనుమతించాలని కోరారు. ఈ పాదయాత్ర నాలుగు రోజుల పాటు పలు విద్యాసంస్థలను సందర్శిం చనుందని తెలిపారు. అనంతరం ఈ పాదయాత్రకు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.డి.జావేద్ సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో యాత్ర బృందం నాయకులు జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, నాయకులు పవిత్ర, నాగేం దర్, స్టాలిన్, సునీల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం : సురేందర్ గుప్తా



నవతెలంగాణ - చైతన్యపురి

అన్నదానం మహాదానం అని లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కనెక్ట్ సుప్రీం అధ్యక్షుడు, శ్రీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా అన్నారు. గురువారం చైతన్యపురిలోని భవాని మాత ఆలయం వద్ద దాదాపు 600 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సురేందర్ గుప్తా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నుండి ఎంతో మంది పేదలకు అన్నదానం తోపాటు వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సుధాకర్, నల్లపాటి బసంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- సీఐటీయూ
సౌత్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నాగేశ్వర్



నవతెలంగాణ - ధూల్ పేట్

సొంత ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నాగేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీయగూడలోని సోనా హెూటల్ ఆటో స్టాండ్ వద్ద గురువారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్ లు ప్రస్తుతం పెరిగిన చమురు ధరలతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కిరాయికి తెచ్చుకుని నడిపించే వారికి వాటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దున్నుంచీ ఆటో నడిపినా చాలి చాలనీ రాబడితో కుటుంబాన్ని పోషించలేక, ఇంటి అద్దెలు కట్టలేక రోడ్డున పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అందించే డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆటో డ్రైవర్లకు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ స్థానిక నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు చెప్పుకోవడాని వస్తే అరెస్టు చేశారు

సీపీఐ(ఎం) అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ శాఖ కార్యదర్శి శివకుమార్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మంత్రి హరీశ్ రావుకు ప్రజా సమస్యలను వివరించడానికి వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ శాఖ కార్యదర్శి గుండె శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అబ్దుల్లాపూర్ మెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శివ కుమార్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండల తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావుకు అబ్దుల్లాపూర్‌మెట్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడానికి వెళ్ళగా పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. ఇలా అరెస్టు చేయడం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని మధురపురి కాలనీకి చెందిన రాజుకు రూ.2.5లక్షల విలువ గల సీఎం సహాయ నిధి నుంచి చెక్కు మంజూరైంది. ఈ మేరకు గురువారం లబ్దిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పేదలు నాణ్యమైన అధునాతమైన వైద్య సేవలు పొందేందుకు ఈ పథకం అండగా ఉంటుందన్నారు. అర్హులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గండి సన్నియాదవ్, కిరణ్, ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.

విశ్లేషణాత్మక విద్యనభ్యసించాలి : శ్రీకాంత్ శ్రీనివాసం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

విశ్లేషణాత్మక నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసించాలని ఎన్‌పి ఎస్ఎస్‌సీఓఎం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శ్రీనివాసం అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపల్, తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 13వ ఓరియంటేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాంత్ శ్రీనివాసం హాజరై మాట్లాడారు. ప్రతిభ ఆధారంగానే భవితవ్యం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకొని ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే తన కలలను సాకారం చేసుకోవడానికి లక్ష్యసాధనను ఎంచుకోవాలన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ చింతల రవీంద్రనాథ్ యాదవ్, చైర్మన్ హృదయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ.. కోర్సుల వివరాలు, నూతన టెక్నాలజీ, విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు అనుసంధాన విధానం గురించి వివరించారు. 2022-23 సంవత్సరానికి గాను 600 మంది పాస్ట్ అవుట్ విద్యార్థులకు 12 లక్షల అత్యధిక ప్యాకేజీ రావడం హర్షణీయమన్నారు. శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్ తరాలకు దిక్సూచి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయి సత్యనారాయణ రెడ్డి, హెచ్వోడీలు, ఫ్యాకల్టీ, ఏవో రాజు విద్యార్థులు, తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



లయన్ కాచం శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా నిరుపేద వైశ్య కుటుంబానికి కుట్టు మిషన్‌ను గురువారం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాచం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ, కాచం సాయి, కండే రామ్ నరేష్, నంగునూరు రమేష్, ఇరుగు శ్రీధర్, ఇతర ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చైతన్యపురి

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేత



నవతెలంగాణ- హయత్ నగర్

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హెూల్డర్ (4 టైమ్స్), రచయిత, సమాజ సేవకులు డా.పెండెం కృష్ణకుమార్ జన్మదినం సందర్భంగా..మన్సూరాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, డ్రాయింగ్ పెయింటింగ్ పెన్సిల్స్, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సివి రామన్ చిత్రపటాలు, వరల్డ్, ఇండియా, తెలంగాణ మ్యాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 సంవత్సరాల నుండి సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా అనాథాశ్రమం, ప్రభుత్వ పాఠశాలలకు సాయం చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం సొంతంగా సుమారు 30 వేల వరకు సంచులను తయారు చేయించి, వాటిపై నీటి పొదుపు, మొక్కలు నాటడం అనే కాన్సెప్ట్‌తో కొటేషన్స్ పెట్టి ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయనకు హెడ్మాస్టర్ ఎస్. సరిత, టీచర్స్ ఎ. శ్రీనివాస్, ఎల్.రజిత, వి.ఆంజనేయులు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధురాలు దారుణ హత్య





నవతెలంగాణ - మీర్ పేట్

ఓ వృద్ధురాలు తలపై సుత్తెతో దాడి చేసి హత్య చేశారు. ఈ ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నల్లకుంటకు చెందిన బరిగెల బొజ్జమ్మ(55).. భర్త లింగయ్యతో కలిసి మీర్‌పేట్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలోని ఇండో అమెరికన్ పాఠశాలలో వాచ్‌మెన్ పని చేస్తూ నివాసం ఉంటున్నారు. 20 సంవత్సరాల క్రితం రెండోవ పెళ్ళి చేసుకుందని అప్పటి నుండి తన బంధువులకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. వారం రోజుల క్రితం తన భర్త కూడా ఏటో వెళ్లిపోయాడని అతన్ని వెతికినట్లు పక్కన ఉన్న వాళ్లు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం అక్క కొడుకు వచ్చాడని కూడా బొజ్జమ్మ చెప్పిందని అంటున్నారు. బొజ్జమ్మ తలపై సుత్తెతో దాడి చేసి, ఆపై దుప్పటి కప్పి కాల్చి వేసే ప్రయత్నం చేశాడు. కానీ కాళ్ల వరకే కొంచెం కాలిపోయింది. సీసీ కెమెరాను పరిశీలిస్తే ఒక వ్యక్తి వచ్చినట్లు తెలుస్తుందన్నారు. అతన్ని బొజ్జమ్మ అక్క కొడుకుగా గుర్తించామని తెలిపారు. ఈ హత్య అతడే చేశాడా..లేక వేరే ఇంకెవరైన చేశారా.. అనేది బొజ్జమ్మ అక్క కొడుకును అదుపులోకి తీసుకుని విచారిస్తే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, వనస్థలిపురం ఏసీపీ బీంరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితుడి ఆచూకి కోసం వెతుకున్నట్లు సీఐ కిరణ్ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - ధూల్ పేట్

ట్రాన్స్ ఫార్మర్‌ను పట్టుకుని ఓ వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. జిర్ర ప్రాంతానికి చెందిన జావిద్‌కు భార్య, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురై పోలీస్ స్టేషన్ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను పట్టుకున్నాడు. దీంతో కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని..మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'అందని ద్రాక్షలా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు'



నవతెలంగాణ - హయత్ నగర్ / సంతోష్ నగర్

అందని ద్రాక్షలాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, రేషన్ కార్డులు, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి పథకాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేషన్ కార్డు లేకపోవడంతో అర్హులు తదితర పెన్షన్లకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హయత్ నగర్ మండల పరిధిలో 30 వేలమంది డబుల్ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా కేవలం వందలలో నిర్మించారని..అవి కూడా బీఆర్ఎస్ కార్యకర్తలకు, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచరులకు కట్టబెట్టారని ఆరోపించారు. లక్ష రూపాయల ఆర్థిక సాయం బీసీలలోని కొన్ని కులాలకు కాకుండా అన్ని కులాలకు వర్తింపజేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని..ఈ మధ్యకాలంలో డబుల్ బెడ్ రూముల ధరఖాస్తుదారుల అప్లికేషన్లను మున్సిపల్ ఆఫీస్‌లో రివ్యూ చేస్తున్నామని మరొక నాటకానికి తెరలేపారన్నారు. ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దింపడం బీజేపీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నరసింహా రెడ్డి, కళ్లెం నవ జీవన్ రెడ్డి, వంగ మధుసూదనరెడ్డి, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, ఎల్లప్ప, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



'గత ఎన్నికల హామీలను అమలు చేయాలి'

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఫించన్లు, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కారెక్కిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి..నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో నిధులు తీసుకురాలేక పోయారని ఆరోపించారు. జల్ పల్లి మున్సిపాలిటీలో యూట్యూబర్ భావజీర్‌ను ఎంఐఎం మున్సిపల్ చైర్మన్, కొంత మంది బీఆర్ఎస్ గుండాలు హత్య చేస్తే ఇప్పటివరకూ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, ధీరజ్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తర్రె మల్లేష్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

'అర్హులకు డబుల్ ఇండ్లు కేటాయించాలి'

నవతెలంగాణ-సంతోష్‌నగర్



అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం బండ్లగూడ మండల ఆఫీస్ ఎదుట బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి పాల్గొని తహసీల్దార్ జయమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో భాగ్యనగర్ జిల్లా నాయకులు మహేందర్ ప్రధాన కార్యదర్శి, జమాల్‌పూర్ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి, ప్రభాకర్ చంద్రాయన్ గుట్ట కన్వీనర్, ధీరజ్ లాల్ యాకుత్‌పురా కన్వీనర్, ప్రశాంత్ బహదూర్‌పురా కన్వీనర్, సీనియర్ లీడర్ సహదేవ్ యాదవ్, రూప్ రాజ్ ఉపాధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు దశరథ లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.93.61 లక్షలతో స్మశాన వాటిక నిర్మాణం

- కార్పొరేటర్ సుజాతా నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

రూ.93.61 లక్షల నిధులతో నందనవనంలో స్మశాన వాటికను నిర్మిస్తున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్మశాన వాటిక అందుబాటులో లేక పోవడంతో నందనవనం ప్రజానీకం చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. నగర మేయర్ జి.విజయ లక్ష్మి చొరవతో డివిజన్ స్మశాన వాటికకు రూ.93.61లక్షలల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేసి, కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకొని రావాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి మాట్లాడుతూ..ఎల్బీనగర్ నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి, మేయర్ విజయలక్ష్మిల సహకారంతో డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ హేము నాయక్, డీ.ఈ కనకయ్య, బిక్కు నాయక్ స్మశాన వాటిక అధ్యక్షుడు దయ్యాల వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.శ్రీనివాస్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, రాజు గౌడ్, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కాప్రా సర్కిల్ పరిధిలో రోనాల్డ్ రోస్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా చెరువును, కొన్ని కాలనీలను గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గార్బేజ్ వనరబుల్ పాయింట్ లేకుండా చేసినందుకు ఎస్ఎఫ్ఐ మంజుల టీంకు రూ.10వేల రివార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాప్రా సర్కిల్ పరిశుభ్రతగా ఉందన్నారు. ఇదే విధంగా మెయింటైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి, స్వప్నరెడ్డి, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.



డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్లలో వీధి దీపాల నిర్వహణలో భాగంగా వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి అమర్చుతూ, మరమ్మత్తులు చేయించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు గురువారం బహుమతులను ప్రదానం చేశారు. ఈసీఐఎల్ కమలానగర్ ఏపీఐఐసీ కాలనీలోని లైయన్స్ క్లబ్ హాల్‌లో నిర్వహించిన సభకు స్ఫూర్తి గ్రూపు బాధ్యులు కె. కె. ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హిమబిందు మాట్లాడు తూ..స్వాతంత్ర ఉద్యమ వీరుల ను స్మరిస్తూ వ్యాసరచన, భగత్‌సింగ్ డిబేట్ పోటీలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఎంతో మంది త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యాన్ని నేటి పాలకుల సరైన విధానం లో అమలు చేయడంలేదన్నారు. నేటి యువత సెల్‌ఫోన్‌లకు బందీలుగా మారిపోతున్నాం"ని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో అందరికీ సమాన హక్కులు కలిగే విధంగా సమాజాన్ని రూపొందించాలని చెప్పారు. దేశంలో మహిళలను వివస్త్రను చేసి ఊరేగించే నీచమైన ఘటనలు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాములు మాట్లాడతూ.. విద్యార్థుల్లో అంకితభావంతో ఉండాలని చెప్పారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు స్ఫూర్తి గ్రూపు లక్ష్యాలు, దాని ఆచరించే విధానాలను చెప్పారు. కోమటి రవి, శారదలు విజేతలైన విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. పోటీలలో మొత్తం 11 విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు రుక్కయ్య, శ్రీమన్నారాయణ, శివరామకృష్ణ, ఆర్. ఎస్. ఆర్. ప్రసాద్, రాజమల్లు, శివ నారాయణ, సుధాకర్, గగన్ కుమార్, హెచ్.వీ స్వామి, నాగయ్య, సీహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా విద్యారంగం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పాదయాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవట్లేదని.. విద్యారంగంలో సమస్య పెరిగిపోయాని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు సంక్షేమ వసతి గహాల సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నేరేడ్‌మెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రారంభించారు. ఈ యాత్ర 19వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మన్న ట్రస్ట్ నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పంపించడం వల్ల భోజనం సరిగా ఉండట్లేదన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం కావాలని స్వయంగా కేసీఆర్ మీడియా సమక్షంలో మాట్లాడారు. కానీ ట్రస్టు ద్వారా నాణ్యమైన భోజనం పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక్క కర్రీ, అన్నం మాత్రమే విద్యార్థులకు పెడుతున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్ సరిగ్గా లేక అనారోగ్య పాలవుతున్నారని వాపోయారు. విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలను మీడియాలను వెళ్లొద్దని పత్రిక ప్రకటన చేయడం కాదని.. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తే బాగుంటుందని తెలిపారు. అధ్యయన యాత్ర ద్వారా విద్యార్థులు సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్తామన్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కేసీఆర్ మనవడు తినే భోజనంలాగా పెట్టకపోయినా కనీసం నాణ్యమైన భోజనమైన పెట్టండి అని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. కార్తీక్,రాథోడ్ సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్, జిల్లా సహాయ కార్యదర్శిలు అరుణ్, వంశీ, జిల్లా కమిటీ సభ్యులు భగత్,కార్తీక్, మహేశ్వర్, శ్యామ్, కార్తీక్, రాజు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లపై వేధింపులు అరికట్టాలి



నవతెలంగాణ-కాప్రా

ఆశా వర్కర్లపై వేధింపులను అరికట్టి, ఫిక్స్‌డ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నీకృష్ణన్ అన్నారు. గురువారం ఈసీఐఎల్‌లోని కమలానగర్‌లో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఉన్నీకృష్ణన్ మాట్లాడతూ..ప్రభుత్వం ఆశా వర్కర్లను పారితోషకం పేరు మీద మోసం చేస్తున్నట్లు చెప్పారు. ఆశా వర్కర్లకు సర్వేకు వెళ్లినప్పుడు వెళ్లినప్పుడు అవసం మైన వస్తువులను ఇవ్వడం లేదన్నారు. అనం తరం జిల్లా కార్యదర్శి రేవతి, కల్యాణి మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్‌కు పెంచిన పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. ఫిక్స్‌డ్ వేతనం చెలించి, ఆశా వర్కర్లపై వేధింపులు, అరికట్టి, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.

మద్యం దుకాణాలపై కార్పొరేటర్ ఫిర్యాదు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల కారణంగా పలు కాలనీల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ బోడుప్పల్ కమిషనర్, మేడిపల్లి పోలీసులకు గురువారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న కట్ట మైసమ్మ వైన్స్, షోలే బార్ నిర్వహణ కారణంగా మందుబాబులు ఇష్టానుసారంగా తాగి కాలనీ వాసుల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి ఎనిమిది గంటలు దాటితే వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. దీంతో మహిళలు, యువతులు రోడ్లపైకి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట కాలనీవాసులు ఉన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తి ఉప్పొంగేలా జవాన్ల తిరంగ యాత్ర



నవతెలంగాణ-జవహర్‌నగర్

స్వాతంత్ర్య స్ఫూర్తి ఉప్పొంగేలా సమరయోధులను స్మరించుకుంటూ సీఆర్పీఎఫ్ జవాన్లు నిర్వహించిన తిరంగ యాత్ర ఉత్సాహంగా సాగింది. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సీఆర్పీఎఫ్ డెన్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ఆజాదీకా అమృత్ మహెూత్సవాల్లో భాగంగా 100 మంది సీఆర్పీఎఫ్ జవాన్లతో తిరంగ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ అధికారులు మాట్లాడుతూ. జవాన్లు దేశం కోసం ప్రాణత్యాగానికైన వెనుకడుగు వేయరని, దేశ భద్రతే లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య స్ఫూర్తి ఉప్పొంగాలని, ఎందరో త్యాగధనుల పుణ్యమే పౌరులు స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. యువత దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. సీఆర్పీఎఫ్ నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ సచివాలయం వరకు సాగిన బైక్ ర్యాలీలో నినాదాలు చేస్తుండటంతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, 99బీఎన్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్, రాష్ట్ర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

హుడా భూముల్లో అక్రమ నిర్మాణం చేస్తే క్రిమినల్ కేసులు

- హెచ్ఎండీఏ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు



నవతెలంగాణ- జవహర్‌నగర్

కార్పొరేషన్‌లోని హుడా భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్టేట్ అధికారి రమణరెడ్డి హెచ్చరించారు.గురువారం జవహర్ నగర్‌లోని సీఆర్పీఎఫ్ అరుంధతీనగర్, మల్కారంలోని హుడా భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాల ను హెచ్ఎండీఏ ఎన్ఫోర్స్‌మెంట్ యంత్రాంగం, స్థానిక పోలీసుల సహకారంతో కూల్చేశారు.ఈ సందర్భంగా ఎస్టేట్ అధికారి రమణరెడ్డి మాట్లాడుతూ.. హుడా భూ ముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేయరాదన్నారు. కొంత మంది భూకబ్జాదారులు పేపర్‌పై లేవుట్లు వేస్తూ అమయాక ప్రజలకు అమ్ముతున్నారని చెప్పారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప సొసైటీ, మ్యాగీ స్కూల్ వెనుకాల హుడా భూములను అమ్ముతున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిందని, ఇకపై ఇటుక పెట్టనిచ్చేది లేదన్నారు. కార్యక్రమంలో హుడా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కార్పొరేటర్ కొత్త స్రవంతీ కిషోర్ గౌడ్ కోరారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కమిషనర్‌పై ఉందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి బీఎల్ఆర్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉండే వెంకటేశ్వరరావుకు యాక్సిడెంట్‌లో కాలికి గాయం కావడంతో నాచారం ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి గురువారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు లీతున్, అజిత్ బాబు, రాజేష్, నరేశ్, మృణల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వార్డు పాలన వ్యవస్థపై అవగాహన



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వార్డుపాలన వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ కర పత్రాలు ముద్రించి డివిజన్ పరిధి లో ఇంటింటికీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పౌరసేవలు మరింత మెరుగు పరిచి సమస్యల పరిష్కారం సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వార్డుపాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే మన డివిజన్ వార్డు కార్యాలయంలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు వార్డు పాలన కార్యాలయ అధికారి, సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. సంక్షేమ సంఘం, డివిజన్ వాసులు మంచినీటి సమస్య, డ్రయినేజీ సమస్య, విద్యుత్ సమస్య, దోమల నివారణ, నీటి బిల్లులు, వీధీ దీపాలు వెలగకపోవడం లాంటి సమస్యలను వార్డ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు అందజేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, వార్డు కార్యాలయ అధికారి షానవాజ్, స్థానిక నాయకులు భూపతి అశోక్, శేఖర్ గౌడ్, కోటూరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'సాగు భూములను శ్మశాన వాటికకు కేటాయించొద్దు'



నవతెలంగాణ-మేడ్చల్

సాగు భూములను శ్మశాన వాటికకు కేటాయించడం సరైనది కాదని హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు అన్నారు. గురువారం మేడ్చల్ మండల పరిధిలోని నూతన్‌కల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. భూములు కోల్పోతున్న రైతులను కలిసి మాట్లాడుతూ.. సర్వే నంబర్ 472లోని 36ఎకరాల 9 గుంటల భూమిని 60 ఏండ్ల క్రితం ఎస్సీ, బీసీ కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. అప్పటి నుంచి వారు ఆ భూములను సాగు చేసుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ భూములకు పట్టాపాస్ పుస్తకంతో రైతుబంధు డబ్బు పడుతున్నాయని వెల్లడించారు. సర్వే నంబర్ 472లోని మిగిలిన 15 ఏకరాల స్థలాన్ని గ్రామస్తులు పశువులు మేత మేపుకోవడానికి వాడుకుంటున్నట్లు చెప్పారు. కాగా ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో సీఎం కేసీఆర్ 472లోని 32 ఎకరాల స్థలాన్ని హైదరాబాద్ నగరంలోని ముస్లింలందరికీ శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం సరైనది కాదని విమర్శించారు. పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాలలకు పాల్పడుతున్న పట్టణ ముస్లింలకు నూతన్‌కల్ భూముల కేటాయింపును హిందూ బీసీ మహాసభ ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో జాతీయ కమిటీ ప్రధా న కార్యదర్శి దుబ్బ కోటి ఆంజనేయులు, జాతీ య ప్రచార కార్యదర్శి కుంటి విజయ్ కుమార్, రైతులు ఊసిగారి లక్ష్మణ్, కడగల పోచయ్య, కడగల కృష్ణ, గుడ్డోళ్ల యాదగిరి, నారాయణ పాల్గొన్నారు.

'భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-ఘట్కేసర్

అమ్మని భూమిలో అక్రమంగా ప్లాట్లు నిర్మించి కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని భూయజమానులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ శ్రీనిధి ఇంపియల్ పార్కులో సర్వేనెంబర్ 63, 67లోని 24 ఎకరాల్లో దొంగ డాక్యుమెంట్ సృష్టించి శ్రీనిధి శ్రీనివాస్‌రెడ్డి ప్లాట్లు చేశారని భూ యజమానులు సంజీవరెడ్డి బాల్‌రెడ్డిలు ఆరోపించారు. అక్రమంగా నిర్మించిన ప్లాట్లల్లో నిర్మాణాలు చేపడుతుంటే అడ్డుకున్న తమను భయపెడుతూ దాడులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణిలో కొత్త పాసు బుక్కులు వచ్చాయని, రైతుబంధు కూడా వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ప్లాట్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికులకు ఒక్క పూట పని కేటాయించాలి

- సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ కార్మికులకు ఒక్క పూట పని వెంటనే కేటాయించాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మున్సిపల్ కార్మికులకు ఎనిమి ది గంటల పని రెండు భాగాలు చేసి నాలుగు ట్రాన్స్‌ఫోర్ట్ ఖర్చులతో భారాలు మోపుతున్నారని అన్నారు. కార్మికులకు, రెండు పూటలా డ్యూటీలు కేటాయించడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. వచ్చీ.. పోయేందుకు కార్మికులకు రవాణా ఖర్చులు ఎక్కువైతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై చాలాసార్లు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిషనర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. 30తేదీలోపల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం రామంతపూర్ పబ్లిక్ స్కూల్ దగ్గర 48 గంటలు నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. తొమ్మిది ఏండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తానని మోసం చేసిందన్నారు. కేంద్రం నుంచి నిధులు ఇచ్చినా ఇండ్లు నిర్మించకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేదలకు రాజకీయ ప్రమేయం లేకుండా ఇండ్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, రామంతపూర్ అధ్యక్షులు బండారు వెంకటరావు,అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ ప్రధాన కార్యదర్శులు సుంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికులకు అండగా ఉంటా : తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-ఘట్కేసర్

గ్రామపంచాయతీ కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని క్యూ న్యూస్ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె వద్దకు వచ్చి కార్మికుల డిమాండ్స్‌ను కార్మిక సంఘాల యూనియన్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికులకు 25 కేజీల బియ్యం, 9 రకాల నిత్యావసర సరుకులను ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్‌లో అందజేశారు. అనంతరం మల్లన్న మాట్లాడుతూ.. ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ చేపిస్తానని హామీ ఇచ్చారు. అట్టడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యా, వైద్యం దక్కాలన్నారు. 36 రోజులుగా సమ్మె చేస్తుంటే అధికార పార్టీ నాయకులకు కండ్లు కనపడలేదా అని ప్రశ్నించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్మికుల డిమాండ్లను సీఎం పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఓటు వేసే ప్రజలకు గెలిచిన నాయకులు పని చేయకపోతే ఓటు వాపసు తీసుకునే హక్కు తీసుకురావాలన్నారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతల యాదయ్య, సీఐటీయూ జిల్లా నాయకు రాలు ఎన్. సబిత, సీపీఐ నాయకులు జయచంద్ర, సీఐటీయూ మండల కార్యదర్శి ఈశ్వర్, ఏఐటీయూ నాయకులు శివబాలు, తీన్మార్ మల్లన్న, గణేష్ టీం సభ్యులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

'శ్రీనిధి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులను మోసం చేసిన శ్రీనిధి కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని, ఘట్కేసర్ మండలంలో ఉన్న శ్రీనిధి కళాశాలకు ప్రభుత్వం నుంచి యూనివర్సిటీ అనుమతులు లేకున్నా 300పై చిలుకు విద్యార్థులను చేర్చుకుని విద్యార్థులను, వారి తల్లితండ్రులను కళాశాల యాజమాన్యం మోసం చేసిందన్నారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.2 నుండి 3లక్షల ఫీజు కట్టించుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల విద్యా సంవత్సరం కోల్పోకుండా వివిధ కళాశాలలో చేరే విధంగా ఉన్నత విద్యామండలి కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. అయినా శ్రీనిధి కళాశాల యాజమాన్యం ఇంతవరకు విద్యార్థులకు కట్టిన ఫీజు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులను, వారి తల్లితండ్రులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, సహాయ కార్యదర్శి చిన్న, ఉపాధ్యక్షులు హరీష్, ఘట్కేసర్ మండల నాయకులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ కాలనీ సమస్యలపై బొంతు శ్రీదేవి సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఆర్ కాలనీ ప్రజల సమస్యలపై కాలనీ వాసులతో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఒక వీధికి రోడ్డు, డ్రయినేజీ, 2 నూతన ఎలక్ట్రిక్ పోల్స్ కావాలని కాలనీవాసులు కోరడంతో అమె అధికారులతో మాట్లాడి త్వరగా సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు అలీ, రవికుమార్, శ్రీధర్‌రెడ్డి, కబీర్‌దాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హబీబ్ హేయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కాప్రాలో సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన హబీబ్ హేయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హబీబ్ సెలూన్ ఫౌండర్ హబీబ్ హమ్మద్, అమన్ హబీబ్‌లు హాజరై నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో 15వ శాఖను ఏర్పాటు చేశామన్నారు. దేశంలో సుమారు 150కిపైగా సెలూన్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 1980 ప్రారంభమైన దేశ వ్యాప్తంగా కస్టమర్ల మన్ననలు పొందుతున్నామన్నారు. అనంతరం విశాల్ వర్మ మాట్లాడు తూ.. నగరంలో రెండో శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతమ్ మంగాని, ప్రశాంత్‌లడ్డా, శ్రీకాంత్ రాటి, గాంధీ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణులు హక్కుల సాధనకు ముందుకు రావాలి

నవతెలంగాణ-కాప్రా

విశ్వ బ్రాహ్మణులు తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని తెలంగా ణ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎస్ చారి అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా విశ్వ బ్రాహ్మణ జర్నలిస్టుల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ ఆదేశాలతో ఉల్లోజు శ్రీనివాసా చారి అధ్యక్షతన కాప్రా ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాప్రా, మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొడపర్తి సదాచారి, ఉపాధ్యక్షులుగా కందారం సదానందచారీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వంగల శ్రీనివాస్ చారీ, ఆకారపు నట్రాజ్, గుడిపల్లి సోమయ్యచారి, ఎర్రోజు సత్యనారా యణ, సాతెల్లి చంద్రమౌళిచారి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - సదాచారి

కాప్రా,మల్కాజిగిరి మండల విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘానికి నిర్విరామంగా కృషి చేస్తామని మండల అధ్యక్షులు కొడపర్తి సదాచారి, సదానందచారిలు తెలిపారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జిల్లా స్థాయి పెద్దల ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు.



సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్రం ముందంజనలో ఉంది

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-మల్కాజిగిరి

పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్రం ముందు వరుసలో ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 66 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ ఎమ్మార్వో సుధా,డీవీ ఎమ్మార్వో రేణుక, సంగీత, వినోద్, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'మెడికల్ క్యాంపు'ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. గురువారం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వినాయక డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ క్యాంప్‌ను ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, సతీష్ కుమార్, సూరి, ఓం ప్రకాష్, బాలకృష్ణ గుప్త,పేపర్ శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో చిరస్థాయిగా కే.ఎం. పాండు నిలిచిపోతారు

- మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బహదూర్‌పల్లిలో కె.ఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్

పేదల హృదయాల్లో కె.ఎం పాండు నిలిచిపోతారని మంత్రి చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు, బహదూర్‌పల్లిలో రూ. 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన కె.ఎం. పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కె.ఎం.పాండు 78వ జయంతి సందర్భంగా ప్రారంభించారు. రూ. 1కోటి వ్యయంతో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సొంత నిధులతో నిర్మించిన కె.ఎం. పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.ఎం. పాండు 20 సంవత్సరాలు సర్పంచ్, మేడ్చల్ పంచాయితీ రాజ్ సమితి వైస్ ప్రెసెడెంట్ గాను, కుత్బుల్లాపూర్ మున్సిపల్ మొదటి చైర్మెన్‌గా, మూడు దశాబ్దాలపాటు నియోజ కవర్గ ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. రాజకీ యాలకు అతీతం గా పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తన తండ్రి పేరు మీద వారి జ్ఞాపకార్థం నియోజకవర్గ పరిధిలో పేద విద్యార్థులకు ఉపయో గపడే విధంగా ఒకేషనల్ కాలేజీ నిర్మాణానికి తలపెంచడం గర్వకా రణమని, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల అభ్యున్న తికి కృషి చేస్తూ తండ్రికి తగ్గ తన యుడిగా ఎమ్మెల్యే పేరు ప్రఖ్యాత లు సంపాదించుకున్నారు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి.





వివేకానంద్ మాట్లాడుతూ ఫీజు చెలించని స్థితిలో ఉన్న పేద విదార్థులు విద్య గురుంచి చింతించాల్సిన అవసరంలేదు అని, ఇప్పుడు నిర్మించిన ఈ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, త్వరలో నిర్మించబోతున్న డిగ్రీ మెడికల్ కాలేజ్ పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని నియోజకవర్గ విద్యార్థులు ఈ కాలేజీలను సద్వినియోగ పరుచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంద సం ఘాల నాయకులు సభ్యులు, మహిళ నాయకురాళు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

14 వ రోజు ఎమ్మెల్యే పాదయాత్ర



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో గురువారం 14 వ రోజు పాదయాత్ర ప్రారంభించారు. పైప్ లైన్ రోడ్డు, జవహర్ నగర్ కాలనీ, తెనుగు బస్తీ, హరిజనబస్తీ, నేతాజీ కాలనీ, సర్దార్ పటేల్ నగర్, ఆల్విన్ సొసైటీ తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ నేపథ్యంలో డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధికి ఎక్కడా నిధులు కొరత లేకుండా చూస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. పాదయాత్రలో ఎదురైన సమస్యలను సత్వరమే అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేస్తున్నామని, ఇప్పటికే 95 శాతం పనులు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ మొదటి దశ పూర్తవగా, రెండవ దశ కొనసాగుతోందని తెలిపారు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్ల కేటాయింపును అతి త్వరలో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి, రెవెన్యూ, విద్యుత్ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలి

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

దళితుల అభ్యున్నతికి, అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల తెలంగాణ దళిత సంక్షేమ సంఘం సల హాదారు కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిల ప్రమాణ స్వీకార కార్యక్రమం బాలానగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా ఆదిముల రాము తన ప్రత్యర్థిపై 189 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా గీడిమెట్ల రమేష్ 98 ఓట్లతో గెలుపొందగా, కోశాధికారిగా దండు రవి కుమార్ 141 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని సంఘం ఈ కార్యక్రమానికి ముఖ్య సలహాదారు నల్లవిల్సన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నోముల సుదీప్ పటేల్ హాజరైయ్యారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన



సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సల హాదారుల కమిటీ సభ్యులు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, జెరుపోతుల రవీందర్, మాదాసు నరసింహులు, ఎన్వీ.రత్నం, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షునిగా సుంకె.రామన్, కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా దీప్తి, రాష్ట్ర కోఆర్డినేటర్ మేడి అశోక్ కుమార్, మీడియా కార్యదర్శిగా రవి కుమార్ స్టీవెన్సన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మేరు ఇంటర్నేషనల్ స్కూల్‌లో మేరుత్సవ్ కాంపిటీషన్



- ఉత్సాహంగా పాల్గొన్న 65 పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాన-సిటీబ్యూరో

మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ఈవెంట్, మేరుత్సవ్-2023లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, స్నేహపూర్వక పోటీలతో పాఠశాల మైదానం సందడిగా మారింది. ఈ సంవత్సరం 'జీ20 సమ్మిట్ - ఒకటే భూమి, ఒకటే కుటుంబం, ఒకటే భవిష్యత్తు" అనే థీమ్‌తొ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరుసగా మూడేండుగా నిర్వహిస్తున్న ఈ మేరుత్సవ్‌లో ఈ ఏడాది నుంచి సంకేత మారియా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఒకరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, సూచిత్ర అకాడమీ, ఫోనిక్స్ గ్రీన్స్, గ్లోబల్ ఎడ్జ్, సమస్తీ, మెరిడియన్, చీరెక్ ఇంటర్నేషనల్, శ్రీరాం యూనివర్సల్ స్కూల్ వంటి 65 పాఠశాలల విద్యార్థులు పాల్గొనడంతో రికార్డు సృష్టించింది. మొత్తం 5500 మందికి పైగా విద్యార్థులు, 4 విభాగాలలో 85 వివిధ రకాల ఈవెంట్‌లలో తీవ్రమైన పోటీకి వేదికను సిద్ధం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 500 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. ఉల్లాసకరమైన క్రీడా కార్యక్రమాలు ముగియడంతో, మేరుత్సవ్ తదుపరి దశకు చేరుకుంది. యువ ప్రతిభావంతులు ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనలతో వేదికకు కట్టిపడేశారు. వివిధ పాఠశాలలకు చెందిన మ్యూజిక్ బ్యాండ్‌లు మాయాజాలానికి ఏమాత్రం తగ్గని మధురానుభూతులతో హోరెత్తిస్తూ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నాయి. ఈ సందర్భంగా మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యకి బెనర్జీ మాట్లాడుతూ "మేరుత్సవ్ మొదటి రోజున ఇటువంటి ఉత్సాహం, శక్తిని చూడటం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఒక చోట చేరి తమ ప్రతిభను కనబర్చడం హృదయాన్ని పులకింపజేస్తుంది అని తెలియజేశారు. మేరుత్సవ్ గెలుపొందడమే కాదు, పాల్గొనడం వల్ల కలిగే ఆనందం, ఆ క్రమంలో ఏర్పడిన స్నేహం ముఖ్యమైనది అని ఆయన అన్నారు ."

మాదిగ సంక్షేమ సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో హరిజనవాడలో కీ.శే శ్రీ కె.ఎం పాండు జయంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే సొంత నిధులతో కె.ఎం.పాండు జ్ఞాపకార్థం 9.5లక్షల వ్యయంతో నిర్మించిన మాదిగ చైతన్య సంక్షేమ సంఘం భవనాన్నిమంత్రి మల్లారెడ్డి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కె.ఎం. పాండు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బండ బస్తీ దవాఖాన తనిఖీ



నవతెలంగాన-సిటీబ్యూరో

ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాలు అనుసరిస్తూ గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఎల్లమ్మబండ బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బస్తీ, పల్లె దవాఖానాలలో కండ్లకలకతో సహా అన్ని అత్యవసర మందులను ఉంచుకోవాలని, లేకుంటే జిల్లా కార్యాలానికి చెబితే ఏర్పాటు చేస్తామని, వైద్య అధికారిణి ఆదేశించారు. బస్తీ దవాఖాన సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఓపీ, సాధారణ ఇమ్యునైజేషన్, రక్త నమూనాల సేకరణ, టీ-డయాగ్నోస్టిక్ సేవలు, టెలి-కన్సల్టేషన్ సేవలను మెరుగుపరచాలన్నారు. బస్తీ దవాఖాన ప్రాముఖ్యతలని ప్రజలకు తెలియచేసి, వైద్య సేవలను సద్వినియోగం చేసుకు నేలా చైతన్యపరచాలని డా. చిలుకల సౌమ్యను ఆదేశించారు.

మాదిగ జర్నలిస్టుల జాతీయసభను జయప్రదం చేయండి

- మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర యాకన్న

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ జర్నలిస్టుల జాతీయ సభను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర యాకన్న పిలుపునిచ్చారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా పంపిన సందేశం ప్రకారం జర్నలిస్ట్ సమస్యలు అయిన అక్రెడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, ట్రైన్ పాస్, బస్ పాస్, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పై జాతీయ సభలో చర్చలు, తీర్మానాలు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. హైదరాబాదులో జరిగే మాదిగ జర్నలిస్టుల మహాసభకు అన్ని రాష్ట్రాలకు చెందిన మాదిగ జర్నలిస్టులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగతో పాటు మరికొంతమంది ప్రముఖులు హాజరకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు డప్పు రామస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు లాలయ్య, జిల్లా సభ్యులు ఎర్రోళ్ల బాబు, కుతుబల్లపుర్ నాయకులు వెంకట్, మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షులు నవీన్, శామీర్ పేట మండలం తునికి విజయ్ పాల్గొన్నారు.

సయ్యద్ జహంగీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అల్ ఇండియా మైనారిటీ దళిత సేన అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలు గురువారం జహంగీర్ బస్తీలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ,కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ అధికార ప్రతినిధి కొలను హనుమంత్ రెడ్డి హాజరై కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, సిద్దనోళ్ళ సంజీవరెడ్డి, పండరి రావు, బోయని వెంకటేశ్, ఎండీ లాయక్, అజయ్, ఆజామ్, సముందర్ సింగ్ పాల్గొన్నారు.

శివాలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తులకు ఆహ్వానం

- కార్పొరేటర్ సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయం ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలని దేవదాయ శాఖ నిర్ణయించిందని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని ఫతేనగర్‌లో అతి పురాతన మైన శివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి ధర్మకర్తల మండలి ఏర్పాటులో సభ్యులుగా కొనసాగాలన్న ఆసక్తి గల భక్తులు తమ అప్లికేషన్లను వారి పూర్తి వివరాలతో డిప్యూటీ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంటలో నేటి నుండి 20 రోజులలోపు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్ అభివృద్ధి చేపడతాం



- మేయర్ నీలాగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ స్థలంలో ఆ స్థలం తమదేనంటూ కొందరు నిర్మాణం చేపట్టడం వివాదం గా మారి అభివృద్ధి పనులకు ఆటంకంగా మారింది. అయితే గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తుండగా ప్రతిపక్ష పార్టీలు, కాలనీ నాయకులు ప్రధాన గేటు వద్ద వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, ట్రాఫిక్ నియంత్రణ, మున్సిపల్ టాక్సీసమస్య ప్రధానంగా ఈ కౌన్సిల్లోనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని పాలకవర్గంతో తెలిపారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ , కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు మాట్లాడుతూ...ప్రగతి నగర్‌లో చాలా సంవత్సరాలుగా వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్ వాడుకలో తీసుకరావడానికి స్థలం కేటాయించడం జరిగిందని, అయితే ఈ మధ్యనే కొంతమంది ప్రయివేటు వ్యక్తులు ఆ స్థలం తమదే అన్నట్టు షంశీగూడ సర్వే నెం.57 పేరు చెప్పి కోర్టు జడ్జిమెంట్ ఉన్న తప్పుడు పత్రాలతో అనుమతులు పొందారని, భూమి కబ్జాకు దిగారని, భయభ్రాంతులకు గురి చేస్తూ డంపింగ్ యార్డ్‌ను పూడ్చి వేసారని అదే విధంగా స్మశాన వాటికను ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్న విషయం అందరికీ తెలిసిందన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే కేపీ వివేకానంద, దృష్టికి తీసుకెళ్లగా అట్టి వివాద స్థలంలో వారు పర్యటించారని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రగతి నగర్ వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ అభివృద్ధి పనులను చేపట్టి అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్ ఆస్తి పన్ను శాతం హెచ్చు తగ్గులు ఉన్నందున, ఇంటి పన్నులు విధించుటలో తీవ్ర వ్యత్యాసములు వస్తున్నందున నగర పాలక సంస్థ పరిధిలో అన్ని ప్రాంతాల సముదాయాలకు ఒకే విధమైన పన్ను శాతం, నివాసేతర సముదాయాలకు ప్రస్తుతమున్న పద్ధతిలోనే ఆస్తి పన్ను శాతం విధుంచుటకు ఎన్ఎంసీ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించామనీ తెలిపారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఈనెల చివర్లో అందిస్తామని తెలిపిన నేపథ్యంలో మూడు వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు. అదే విధంగా కార్పొరేషన్ ఆయా విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయటం వారి వేతనాల పెంపు పై కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు దివంగత కె.ఎం.పాండు 78వ జయంతి...



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల సీని యర్ సిటిజెన్ హాల్ వద్ద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న దివంగత కె.ఎం పాండు 78వ జయంతి వేడుకలకు గురువా రం మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కేఎం పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.ఎం. పాండు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంద సంఘాల నాయ కులు సభ్యులు, మహిళ నాయకురాళ్లు, సీనియర్ సిటిజెన్ హాల్ వెల్ఫేర్ అసోసి యేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహులు దివంగత కె.ఎం పాండు 78వ జయంతి సందర్భంగా చింతల్‌లోని కె.ఎం. పాండు మార్గ్ వద్ద ఉన్న భాపు విగ్రహానికి మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యే కె.పి వివేకానం ద్ పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజ లకు ఎన్నో సేవలు అందించిన మహా నాయడుకు కే. ఎం పాండు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మెషీన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షు లు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్ల తదితరులు పాల్గొన్నారు.



ఈపీఎస్ 95 పెన్షన్ కనీసం రూ.9 వేలకు పెంచండి

నవతెలంగాణ-మల్కాజిగిరి

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మౌనం వీడి, ఈపీఎస్ 95 పెన్షన్‌ను కనీసం రూ.9 వేలకు ఉండేలా నిర్ణయం తీసుకోవాలని, దానిపై పెరిగే ధరలకు అనుగుణంగా కరువుభత్యం ఇవ్వాలని, ఈపీఎస్ పెన్షన్ దారులకు ఉచిత ఆరోగ్య పథకం ప్రకటించాలని, వారికి రాష్ట్ర ప్రభుత్వం "ఆసరా" పథకం కింద వృద్ధాప్య ఫించన్ ఇవ్వాలని, లక్షల కోట్ల రూపాయల ఈపీఎస్ పెన్షన్ నిధి ప్రయివేటుపరం కాకుండా కేం ద్ర ప్రభుత్వం కాపాడాలనే డిమాండ్‌తో 'తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్' (టాప్రా) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ విజయేందర్ రెడ్డికి మెమోరాడం అందజేశారు. ఈ మెమొరాండాన్ని దేశ ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర కార్మిక, ఉపాధి శాఖల మంత్రులను ఉద్దేశించి తయారు చేసి, జిల్లా కలెక్టర్ ద్వారా వారికి పంపవలసిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం గేట్ వద్ద జరిగిన ధర్నాలో టాప్రా రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షల మంది ఈపీఎస్ పెన్షన్ దారులు అనేక సంవత్సరాలుగా కనీస పెన్షన్ పెంచాలని చేస్తున్న విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి టి.బాలగంగాధరరావు మాట్లాడుతూ ఎనభై లక్షల మందిలో దాదాపు 40 లక్షల మంది ఈపీఎస్ పెన్షన్ దారులకు నెలకు వెయ్యి రూపాయలు అంతకు తక్కువగా అందుతోందని, గత ఇరవై సంవత్సరాలుగా పెన్షన్‌లో ఎటువంటి ఎదుగుదల లేదని అన్నారు. టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈపీఎస్ పెన్షన్ దారులు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వపై విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో తమ పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చేసే పార్టీకే ఓటు వేయాలని నిర్ణయించుకునే పరిస్థితి వచ్చేసిందని ఆయన అన్నారు. కలెక్టర్‌కు అందజేసిన కార్యక్రమంలో తమ కోర్కెలు సత్వరమే పరిష్కరించాలని ఈపీఎస్ పెన్షన్ దారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భగవంతరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు ఎస్.సమ్మయ్య, జి.ఆర్.విజయ్ కుమార్, సభ్యులు శ్రీమతి పద్మిని, రామేశ్వరం, రఘురామ్, మురళిమోహన్, తాతయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి



- ఎం.ఎన్.చారీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

విశ్వ బ్రాహ్మణ జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎన్ చారీ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉల్లోజు శ్రీనివాసా చారి అధ్యక్షతన కాప్రా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాప్రా, మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొడపర్తి సదాచారీ, ఉపాధ్యక్షులుగా కందారం సదానందచారీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వంగల శ్రీనివాస్ చారీ, ఆకారపు నట్రాజ్, గుడిపల్లి సోమయ్యచారీ, ఎర్రోజు సత్యనారాయణ, సాతెల్లి చంద్రమౌళిచారీలు పాల్గొన్నారు. విశ్వబ్రహ్మణులు అన్ని రంగాల్లో రాణించేందుకు సంఘటితంగా కదలాలని సంఘం సభ్యులు కోరారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : సదాచారి

మల్కాజిగిరి మండల విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తామని మండల అధ్యక్షులు కొడపర్తి సదాచారి, కందరం సదానందచారిలు అన్నారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర, జిల్లా స్థాయి పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ఉంటూ తోటి మిత్రుల సహాయ, సహాకారంతో సంఘం అభ్యున్నతి కొసం ఆహర్నిశలు పని చేస్తామన్నారు.

చెరువును కాపాడాలంటూ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల పరిధిలోని బైరాన్ చెరువు ఎఫ్టిఎల్‌ను కబ్జా చేస్తున్న ఏపీఆర్ అనే నిర్మాణ సంస్థ పై చర్యలు తీసుకోవాలని బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దారు ప్రభుదాస్‌కు గురువారం సీపీఐ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని బైరాన్ చెరువు (పెద్దకుంట) విస్తరణ మొత్తం 42 ఎకరాల 28 గుంటలు దానిని గతంలో కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారని అన్నారు. ఇప్పుడు అదే బైరాన్ చెరువు (పెద్దకుంట) ఎఫ్టిఎల్‌ను కబ్జా చేసి ఏపీఆర్ అనే నిర్మాణ సంస్థ అక్రమ నిర్మాణాలు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించు కోవడం పట్టించుకోవడం లేదని తెలిపారు. అలాగే ఏపీఆర్ అనే నిర్మాణ సంస్థ హెచ్ఎండీఏలో 14 ఎకరాల 19 గుంటలకు పర్మిషన్ తీసుకోవాలి కానీ, 15 ఎకరాల 26 గుంటలకు ఏపీఆర్అనే నిర్మాణ సంస్థ బైరాన్ చెరువు ఎఫ్టిఎల్‌ను కలుపుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టడం శోచనీ యమని అన్నారు. దీని పై మున్సిపల్ అధికారులను, టౌన్ ప్లానింగ్ అడిగితే అది హెచ్ఎండీఏ పరిధిలో ఉంద న్నారు. అక్కడి అధికారులనే అడగండని సమాధానం తెలుపడం విడ్డూరమని అన్నారు. దీని పై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, ఇన్‌చార్జీ సర్వేయర్ శ్రీనాథ్ మాకు సంబంధం లేదు అనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇరిగేషన్ అధికా రులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం వారి పనితీ రుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే బైరాన్ చెరువు ఎఫ్టిఎల్ కాపాడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ప్లాస్మా స్టెరిలైజర్ యంత్రం ఆవిష్కరణ

నవతెలంగాన-సిటీబ్యూరో



పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో ప్లాస్మా స్టెరిలైజర్ యంత్రం అందుబాటులోకి వచ్చింది. ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణతో కలిసి ఈ యంత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. రోబోటిక్ సంబంధించిన శస్త్ర చికిత్సలకు వినియోగించే పరికరాలను శుభ్రపరిచేందుకు (స్టెరిలైజర్) ఉపయోగిస్తా రు. అంతే కాకుండా ల్యాప్రోస్కోపీlaproscopy సర్జరీలకు వినియోగించే సూక్ష్మ పరికరాలను శుభ్రం చేస్తుంది. సాధా రణ స్టెరిలైజర్ మిషన్‌లో క్లీనింగ్ కోసం సుమారు రెండు మూడూ గంటలు పెట్టాల్సి ఉంటుంది. ఇందులో మాత్రం కేవలం 30నుంచి 45 నిమిషాల వ్యవధిలోనే ప్రక్రియ పూర్తవుతుంది. ఈ యంత్రం ద్వారా శుభ్రపరిచిన పరికరాలను వాడడం వల్ల.. శస్త్ర చికిత్స పూర్తయిన రోగులకు ఎలాంటి బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ సోకకుండా సురక్షితంగా ఉంచుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూరాలజీ హెచ్‌ఓడి రాహుల్ దేవరాజ్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటెరాలజీ డాక్టర్ వేణుమాధవ్,సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయండి



ఆలేటి ఎల్లయ్య
నవతెలంగాణ- వనస్థలిపురం

జీహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 19న మధ్యాహ్నం 1:30 గంటకు లోయర్ ట్యాంక్ బండ్ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు, ఈ ధర్నాకు సూపర్వైజర్లు, జవాన్ ఎస్ఎస్, సహకరిం చాల్సిందిగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య కోరారు. జీహెచ్ఎంసి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 24000 నిర్ణయించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుధ్య సేవలో ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని తదితర అంశాలపై ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి : మేయర్




నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 24వ డివిజన్ లోని ఏపీ ఆర్ ఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి స్వలాభం కోసమే పనిచేస్తున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇది గద్దర్ అన్న యుగం

- ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న
- గద్దర్ పేరున ఒక యూనివర్సిటీ అవసరం : అశోక్ తేజ
- అణగారిన వర్గాలకు అండగా ఉండే పాట : విమలక్క
- ఓయూలో 'గద్దర్ పాటతో ఒక రోజు' కార్యక్రమం



నవతెలంగాణ-ఓయూ

గద్దర్ అన్న యుగం ఇది అని ఎమ్మెల్సీ, కవి గోరేటి వెంకన్న అన్నారు. గద్దర్ అన్నకు అయిన పాటకు మరణం లేదని,ఆవేశం ఆట పాట కు కేరాఫ్ అని అన్నారు. భాషా సాహిత్యంలో రాజు అంటూ తను ఆద్యంతం నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకు న్నారన్నారు. గురువారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో ప్రజా వాగ్గేయకారుడు 'గద్దర్ పాటతో ఒక రోజు' కార్యక్రమం తెలుగు విభాగం హెడ్ ప్రో.చింతకింది కాశీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ గద్దర్ మరణించినా ఆయన ఆట పాటలు ఇక్కడ ప్రభావితం చేస్తాయని, కళారుపాల ద్వారా ప్రజల భాషల్లో పాటను వారి దగ్గరకు చేర్చారని, అన్ని రాష్ట్రాలకు ఆయన పాట వెళ్లిందన్నారు. మా భూమి సంధ్యక్క పాట పాడారు. సినిగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ. గద్దర్ పేరా యూనివర్సిటీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన, నాన్న స్ఫూర్తితో కొమరంభీమ్ పాట రాసినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే నంది అవార్డ్ ను తిరస్కరించి తన నాన్న పేరా అవార్డ్ స్వీకరించిన గొప్ప వ్యక్తి అని, ఆయన చచ్చి పోలె పాటల ప్రవాహం లా వచ్చి పోయిండు అని చెప్పారు. ఆయన పాంటలు ఎలా రాయాలో ఒకే పదాన్ని ఎలా పండిస్తారో అది ఆయనకే సాధ్యం అన్నారు. శరీరం తో పాడిన విలక్షణ గాయకుడు గద్దర్ అన్నారు. జయరాజ్, మాట్లాడుతూ గద్దర్ ను ఎవరితో పోల్చం లేం అని, ఎవరెస్టు శిఖరంలా ఎదిగి పేదల కోసం తూటాలు మేసిన ధైర్యశాలి అన్నారు. ఆయన నిబద్ధతతో ఉన్నారని తెలిపారు. నీలి సలాం లాల్ సలాం సిద్ధాంతం తో బుద్ధిస్టు గా ముందుకు సాగారన్నారు. విమలక్క మాట్లాడుతూ. నల్స్ బరి ఉద్యమంతో పాటుగా ఇటు ప్రజా నాట్య మండలి,అరుణోదయ కలసి పని చేసిందన్నారు. ప్రజా ఉద్యమకారులకు అన్ని వర్గాలు అండగా ఉండాలని కోరారు.గద్దర్ అన్న పోతూ కూడా 36 కేసుల్లో ఉండి పోయారని గద్దర్ ది ఆదివాసీల పాట,దళిత పాట,పీడిత వర్గాల పాట అన్నారు. ఏపూరి సోమన్న మాట్లాడుతూ. గద్దర్ గోరేటి వెంకన్న స్ఫూర్తితోనే ఇలా వచ్చాను అని, తిరుగుబాటు తో ప్రశ్నించే వారే అసలైన గద్దర్ వారసులు అన్నారు. గద్దర్ మూలాలు మారువ లేదన్నారు. అందెశ్రీ మాట్లాడుతూ హంతకులే గద్దర్ సంతాప సభలు పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మి నారాయణ,అందెశ్రీ,బి.నరసింగరావు, సంధ్యక్క,స్వర్ణ, మధుప్రియ, సురేందర్, యశపల్, గద్దర్ కూతురు వెన్నెల, నలిగంటి శరత్,తో నల్గొండ గద్దర్‌తో పాటుగా పలు జిల్లాల కవులు కళాకారుల పాల్గొన్నారు. ఆట పాటలతో గద్దర్‌కు నివాళులు అర్పించారు. ఆడిటోరియంలో జనంతో కిక్కిరిపోంది.

బెంగళూర్ కేంద్రంగా డ్రగ్స్ దందా..

నవతెలంగాణ-సిటీబ్యూరో

బెంగళూర్ కేంద్రంగా నడుస్తున్న డ్రగ్స్ దందాను హైదరాబాద్ నార్కోటిక్ పోలీసులు రట్టుచేశారు. నగరంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో గంజాయితో పాటు, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఓ నైజీరియన్, ఐదుగురు నిందితులతోపాటు మామూనూరు బెటాలియన్ కానిస్టేబుల్ ప్రశాంత్ నాయను అరెస్టు చేశారు. గురువారం బంజారాహిల్స్‌లోని కమాండ్‌కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ వివరాలను వెల్లడించారు. బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న డ్రగ్స్ కేసులో డేవిడ్ హుకా అనే నైజీరియన్‌ని అరెస్ట్ చేశామన్నారు. 8 ఏండ్ల క్రితం బెంగళూరుకు వచ్చారని ఇండియాకి వచ్చాక పాస్టర్‌గా అవతరమెత్తిన డేవిడ్ హుకా తన పేరును మార్చుకున్నాడని తెలిపారు. ఫేక్ వీసా, ఫేక్ ఐడీతో సిమ్ కార్డులు తీసుకుంటున్నాడన్నారు. ఇంటర్నేషనల్ సిమ్ కార్డులు వాడి పోలీసులకు దొరక కుండా జాగ్రత్త పడుతున్నాడని వివరించారు. ఆల్ ఇండియా నైజీరియన్ స్టూడెంట్ కమ్యూనిటీ అసోషియేషన్‌ను ఏర్పాటు చేశాడని తెలిపారు. డ్రగ్స్ , గంజాయి కేసులో నైజీరియన్స్ అరెస్ట్ అయితే వారికి బెయిల్ ఇప్పించడం వారిని వారి దేశాలకు పంపించడం వంటి విషయాల్లో డేవిడ్ బాధ్యత తీసుకుం టున్నాడని సీపీ తెలిపారు. ఇతని కోసం బెంగళూరులో మకాం వేసి పట్టుకు న్నామన్నారు. డేవిడ్ హుకా నుంచి 264 ఎండీ పిల్స్‌ని సీజ్ చేశామన్నారు. రూ.4 కోట్ల ఆస్తులు జప్తు చేయబోతున్నామని సీపీ స్పష్టం చేశారు.

మహబూబాబాద్‌కు చెందిన వీ.వీరన్న, ఏ.వీరన్న, ఎస్.మనోజ్, ఎం.మధు, టీ.ప్రశాంత్ నాయక్, ఎండీ జహీంగార్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేస్తున్న ఈ ముఠా నగరం, ఇతర ప్రాంతాలల్లో గంజాయిని సప్లయ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న లంగర్‌హౌజ్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. కోటి రూపాయల విలువగల 66కిలో గంజాయి, నాలుగు కార్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం, క్యాబినెట్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆగస్టు 15న విజయనగర్ కాలనీ బ్రాంచ్ నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులంతా జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని అందర్నీ ఎంతో అలరించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా టీఎస్ ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ మహమ్మద్ అమీర్, ప్రముఖ అతిథి భారతీయ సేవ జాతీయ అధ్యక్షుడు మొహమ్మద్ ఫయాజ్ ఉద్దీన్ దారులు విచ్చేసి క్యాబినెట్‌కు ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి అన్ని రంగాల్లో రాణించాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ నస్రిన్ కార్టూన్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



'స్వామి రామానంద తీర్థ తెలంగాణ విముక్తి పోరాట యోధులు'

నవతెలంగాణ-కల్చరల్

నైజాం పాలనలో తెలుగు భాష సంస్కృతిల పరిరక్షణకు ఉద్యమించిన స్వామి రామానంద తీర్థ కడదాకా తెలంగాణ విముక్తికి పోరాడారని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ కోలేటి దామోదర్ గుప్త అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగు తున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా స్వామి రామానంద తీర్థ సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దామోదర్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ స్థాపనలో కీలక పాత్ర పోషించి న రామానంద తీర్థ పూర్వ ప్రధాని పి.వీ. నరసింహారావుకు మార్గ దర్శి అని వివరించారు. జర్నలిస్ట్ జయ సూర్య మాట్లాడుతూ తెలంగాణ భాంత్‌లో విలీనం కావటంలో రామానంద తీర్థ కీలకంగా వ్యహరించారని గుర్తు చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సామజిక కార్యకర్త వై. ఎస్.అర్.మూర్తి, అపర్ణ పాల్గొన్నారు

గడువు పెంపు

ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఐ. ఐ. టీ. లాంగ్ టర్మ్ శిక్షణకు గురుకుల విద్యాలయాలలో దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 19 తేదీ వరకు పెంచినట్టు హైదరాబాద్ రంగా రెడ్డి ప్రాంతీయ అర్. సీ. వో ఒక ప్రకటన లో తెలిపారు



ఆలయాన్ని సందర్శించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు

నవతెలంగాణ -నాగోల్

హైదరాబాద్ లోని నాగోల్, సాయి నగర్ కాలనీ సాయి బాబా దేవాలయాన్ని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మెన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త సతీసమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీమణి ఉప్పల స్వప్న, కుమారుడు సాయితేజలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINICIPAL JUNIOR CIVIL JUDGE, CUM-XI ADDL. METRO-POLITIAN MAGIS-TRATE, CYBERABAD, AT: UPPARPALY
OS.NO. 399 OF 2023

BETWEEN:
Smt. Gaddam Chandrika Yadav & 3 others ...PLAINTIFFS
AND
1. The Thasildhar, Gandipet Mandal, Ranga Reddy District, State of Telangana.
2. All concerned. ...DEFENDANTS

Pls take Notice,
I submit that I have filed the above suit for declaration of legal status of heirs of Late Gaddam Sai Kiran S/o Gaddam Krishna against All concerned as Defendant No.2, the said Suit is posted for Your appearance on 05-09-2023 at 10:30 A.M. if you (All Concerned) don't appear in persons/s or through Your Advocate on the said Date, the case will be heard and determined in your absence.

(BY THE ORDER OF COURT)
P. HARI PRASAD REDDY
Advocate
Off: H.No.4-6-97, Rambagh, Attapur, Rajendranagar, Hyderabad, T.S.
CellNo.:8019500540

PUBLIC NOTICE

PUBLIC NOTICE The General public hereby informed that Smt. **GANDU KAVITHA W/O. SRI. GANDU RAJU** aged about 26 years, Occ: House wife, R/o. H. No. 9B/1235, Tattionnaram, Ranga Reddy District, Tclangana State., has approached the Malkojgiri Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. GANDU KAVITIIA and no claim or no objection of any kind thereafter will be entertained. **SCHEDULE OF THE PROPERTY All** that the House Bearing No. 9-B/1237, (PTIN No. 1176015395). land admeasuring 60 Sq. yds., or 50.16 Sq. rats., having plinth area of 100 Sft with A.C.C. Roof., in Gramakantam, Situated at R.K. Nagar, Thattiannaram Village, Hayathnagar Revenue Mandal, Now under Abdullapurmet Mandal, Under Pcdda Amberpet Municipality, Ranga Reddy District, within the jurisdiction of Sub-Registrar. Saroornagar, Tclangana State and bounded by: NORTH : Neighbours House, SOUTH : Neighbours House, EAST : 20' Wide Road, WEST: Neighbours House.

P. SRINIVASA RAO
ADVOCATE
FLAT No. A-14, G.F. SRINIVASA HEIGHTS APTS ADARSHNAGAR, UPPAL, HYDERABAD — 39
(M) 93466 66438

IN THE COURT OF THE HON-OURABLE X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT:HYDERABAD
O.S. No. 1112 Of 2023

Between:
G. Ravinder ... Plaintiff
AND
Kante Kalpana ... Defendant

To,
Kante Kalpana W/o Kante Suresh Aged: 48 Years, Occ: Business, R/o.1-1-300/42, Ashok Nagar, Chikkadpally, Hyderabad-20.
Please take notice that the above-named Plaintiff has filed Suit for Recovery of Money. The matter is posted on 15-09-2023 for your appearance at 10-30 A.M. You are hereby called upon to appear in the court on the above said date in person or through advocate, otherwise the matter will proceed in accordance with law.

(BY ORDER OF COURT)
VENKATESH DESHPANDE
Advocate
2-1-514/4/1, Street o.8, Nallakunta, Hyderabad-44
PH.9246546840 Email: vard1606deshpande@gmail.com

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL. METRO-POLITAN MAGISTRATE, CYBER-ABAD, AT : RAJENDRA NAGAR.
O.S. No. 750 of 2022

Between :
Mohammed Ilyas Hyder ... Plaintiff
AND
Rafath Sultana ... Defendant

To
Rafath Sultana, D/o Mr. Shaik All Ahmed Aged about 52 years, Occ: Service R/o H.No. 8-1-366/A/32, Janakinagar Colony, Hyderabad.
Please take notice that the above named plaintiff has filed a suit for perpetual injunction against you and the above case is posted on 31.08.2023 for your appearance and you are hereby directed to appear before the above Hon'ble court at 10.30 AM along with your pleader and if you fails to appear before the Hon'ble court then the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
DHARAM VEER SINGH
Advocate
11-6-650/651, Opp. Nampally Criminal Court, 2nd Gate, Red Hills, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XITH JUNIOR CIVIL JUDGE CITY CIVIL
O.S.NO.166 OF 2022

BETWEEN
Trinity Agency
Rep by Its Proprietor ...Plaintiff
And
Supraja Hospitals and others ....Defendants
V
To: 1. Supraja Hospitals(A unit of Sai Sravan Health Care,Private Limited) Rep by its Directors, P.No.79/North. 48.69,Sy.No,141 to 144, Nagole, Hyderabad-68.
2. Mrs.P.Padmavathi, W/o Mr P.Mallikarjun, Director of Supraja Hospitals.H.No.3-11-116/6 Sri Sai Gardens. Ramanthapur, Hyd-39.
3. Ch. Srinivas S/o Guruvaiah. Director of Supraja Hospitals, H.No.5-83/A, Flat No.101, Anantha Laxmi Nivas, V.V.Nagar, Street No.8, Habsiguda. Hyderabad-07.
Please take notice that the plaintiffs have filed the above suit for Recovery of money of Rs.4,61,689/. vide O.S.No.166 of 2022 against the Defendants and the same is posted for your appearance on 15.09.2023. Enter your appearance on 15.09.2023 at 10.30 a.m either in person or through your counsel failing which the matter would be decided experts.

(BY ORDER OF THE HON'BLE COURT)
T.DHARAMA Rao0,
G.Geetha
ADVOCATES
Office Address: Plot No.10, Karkhana Main Road, Opp:Renova Soumya Cancer Centre, 1st Floor (Shop Name:Meta Store) , Near Karkhana New Police Station, Karkhana,Secunderabad.500009.
MobileNo.9912838987

BEFORE THE XXVII ADDL., CHIEF JUDGE COURT, CCC. AT: SECUNDERABAD.
O.S.No. 86/2023

Between:
Masood Humayun and others
AND
All concemed and another ....Defendants

To All Concerned
Take notice that the above named Plaintiffs filed the above suit O.S:N0.86/2023, Before the XXVII ADDL.CHIEF JUDGE COURT, CCC, AT: SECUNDERABAD to Declare them as the only Legal Heim of late Late Mohd Ghouse and Late Khamar Banu.
Those who have any objection can appear and contest the matter before the court on 1409-2023.
colony,

//BY ORDER OF THE COURT//
Smt.R. Deepa,
Counsel for the Plaintiffs
H. No. 10-2-356, Venkata Sal Nilayam, Street No. 3, Ashwinl Colony, West Marredpally, Sec-bad-500026.
Ph:7893796385

IN THE COURT OF THE HONB`LE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S NO. 3712 OF 2023

Between:
Smt.BINDU HIMA TENNETI and another ....Petitioners.
AND
Tahshildar Nampally Mandal and All Concerned ....Respondent.

To,
Tahshildar Nampally Mandal and All Concerned,
Please take notice that the above named plaintiffs have filed suit for Declaration of Legal Status/Heir of Late. Adi Dayananda Reddy and Smt.Adi Bharathi. If any person are persons having any objection (s) in that regard may kindly approach the Hon`ble 3 rd Junior Civil Judge City Civil Court at Hyderabad on 30-08-2023 at 10.30 A.M. failing which the matter will be heard according to law.

// BY ORDER OF COURT//
Sd/-
M/s. SUNIL GAWSANE
Advocate
16-1-570, Saidabad,Hyderabad.
Cell No. 9491380880

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO. 2597 OF 2021

Between:-
State Bank of India Barkatpura Branch, Represented by its Branch Manager Smt Madhu Gautam W/o Sharad Singh, Aged: 39 yrs C/o 3-4-495/1, Jyoti Soudha Barkat pura, Hyderabad-5000027 ... Plaintiff
And
BARMAVATH RAVINDER NAIK S/o PAKEERA, Age: 30 yrs, R/o Plot No 257, Dawoodkhan Guda, Badangpet, Saroornagar, R.R District - 500058
Also at DIRECTOR GENERAL, TSSSPF HQ 4TH FLOOR , BHUDA BHAVAN, RANIGUNJ, SECUNDERABAD ... Defendant

To,
BARMAVATH RAVINDER NAIK S/o PAKEERA, Age: 30 yrs, R/o Plot No 257, Dawoodkhan Guda, Badangpet, Saroornagar, R.R District -500058
Also at DIRECTOR GENERAL, TSSSPF HQ 4TH FLOOR, BHUDA BHAVAN, RANIGUNJ, SECUNDERABAD
Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on 30-08-2023 for your appearance. You are hereby informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

//BY ORDER OF THE COURT//
C.V. SRINATH
Advocate
Office No 403 & 404, LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.

IN THE COURT OF HON'BLE. ADDL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRIC AT : IBRAHIMPATAN
O.S. NO. 1185 OF 2015

Between:
Akavaram Shambu Prasad ... Plaintiff
and
munugori Balanagaraju & others ....Defendants

To.
1) Smt. Munugoti Mounika W/o . M .Bala Nagarraju Aged 29 years Occ:House wife , R/o H No. 23/71, Nethajinagar Saroornagar, Hyderabad
2) K. Prasad, S/o Veera Brahmaiah Aged 48 years, Occ: Business R/o H.No. 2-343/14/A, Jillelaguda Hyderabad ... Defendants No. 2 and 3
Please take notice that the Plaintiff has filed the above SUIT for Specific performance against the Defendants in respect of Suit Schedule Property and the same has been posted for your appearance on 04-09-2023.
SCHEDULE OF PROPERTY All that the Plot Nos.27 to 29 each Plot admeasuring 100 sq. yards, totally admeasuring 300 sq. yards, in Survey Nos.439, 442, 443 and 444, situated at Yacharam village and Mandal, Ranga Reddy District and bounded by:NORTH: Plot No. 30, SOUTH: Plot No.25, EAST : 30' wide Road, WEST :Sagar Highway Road. Hence, you are make it convenient to appear before the Hon'ble Court, on 04-09-2023 at 10:30 AM. Otherwise the matter will be decided against you.

**\\ By order of the court **
M/s.
G. CHANDRA SHEKAR REDDY
Advocates
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad — 79

IN THE COURT OIN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI AMM AT:RAJENDRA NAGAR, RANGA REDDY
O.S.N0.253 of 2023

BETWEEN:
1. VernulaKanchana Raj, D/o. Late Umakanth Chitgopekar, W/o Vemula Arnarkanth Raj, Aged 58 years, Occupation: Doctor, R/o. Flat No-503, Whisper Meadows, Prabhu Nagar, Poranki, Krishna, Penamaluru, Andhra Pradesh.
2. ArchanaKashikar, D/o. Late UmakanthChitgopekar, W/o KamlakarKashikar, Aged 55 years, Occupation: Private Service, R/o. H.No.5-2-1015, N.S. Road, MoazzamJahi Market, Hyderabad, Telangana.
3. VandanaKapilesh, D/o. Late UmakanthChitgopekar, W/o HarashKapilesh, Aged 51 years, Occupation: Business, R/o. 3-5-6/B, near Max muller Bhavan, Ramkote, Hyderabad, Telanaga. Present Address at: Flat No.402, IVth floor, Arcadia Apartments, B-Block, Ramkote, Hyd, Telangana. ...PLAINTIFFS
AND
1. Ranjit Kumar Jena, S/o. Gopal Chandra Jena, Aged about 36 years, R/o. SanausaBaleswar, Odisha-756037.
Presently residing at K.V.Ranga reddy, Telangana-500014.
2. Y Sanjeeva Reddy, S/o. Late Y Mohan Reddy, Aged about 35 years, R/o.
3. All concerned ...DEFENDANTS

NOTICE

That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as owners of Schedule Property and consequently to declare them as legal heirs and successors of deceased Late UmakanthChitgopekar, who died intestate on 16-12-1995 leaving behind the Plaintiffs as his legal heirs and successors against you and another and the above suit is posted on 28-08-2023 for the defendants appearance. If any person/s is/are having any objections, claims, lights over the suit schedule property they may appear/ approach before the Hon'ble Court on 28-08-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.
SCHEDULE OF THE PROPERTY
The house bearing no MIG No.90, Constructed on Plot No.172, Forming part of Survey No.156/1, comprised of land admeasuring 300.00 square yards, equivalent to 250.83 square meters, situated at TNGO'S Colony, Mailardevpally Village, Rajendranaagr Mandal, R.R.Dist, T.S, having owned the same under a Regd. Release Deed Doc. No.1255/2013 dated.15- 02-2013, Bounded by : NORTH : Plot No.173,SOUTH:: Plot Nos.170/ A & 171, EAST: : Plot No.169, WEST: : Road 30 feet wide

(BY ORDER OF THE HON'BLE COURT)
Junnu Pawan Kumar
Advocate
Office:Plat No.58,Durga Nagar, Mailardevpally,Rajendranagar Ranga Reddy,T.S-500077.
Mob: 8919131685

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD
O.S. No. 3764 OF 2023

Between:
Kishan Lal Agarwal &others .... Plaintiffs
And
1. Mandal Revenue Officer, Bahadurpura Mandal.
2. All Concerned .... Defendant No. 1 & 2

NOTICE

To,
All Concerned
Please take notice that the Plaintiffs has filed the above suit for Declaration of Legal Heirs of Late Kamala Agarwal died on 26.05.2023 on the file of Hon'ble III Junior Civil Judge, City Civil Court, at Hyderabad, against you and the above suit is posted on 05.10.2023, for your appearance, therefore you are requested to make it appear on 05.10.2023 at 10.30 am with material evidence by person or through counsel before the Hon'ble Court. If you fail to appear on the said date the matter will be heard and decided in accordance with law.

(BY THE ORDER OF THE COURT)
ABHISHEK AGARWAL
Advocate
Flat No. 503, Kalika Nilayam, Advocates Colony, Gagan Mahal, Beside Legend Gulati, Domalguda, Himayathnagar, Hyderabad-29.
Cell: 9000111106

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XII ADDL. METRO-POLITAN MAGISTRATE, CYBER-ABAD, AT : RAJENDRA NAGAR.
O.S. No. 751 of 2022

Between :
Mohammed Abbas Hyder ... Plaintiff
AND
Rafath Sultana ... Defendant

To
Rafath Sultana, D/o Mr. Shaik All Ahmed Aged about 52 years, Occ: Service R/o H.No. 8-1-366/A/32, Janakinagar Colony, Hyderabad.
Please take notice that the above named plaintiff has filed a suit for perpetual injunction against you and the above case is posted on 30.08.2023 for your appearance and you are hereby directed to appear before the above Hon'ble court at 10.30 AM along with your pleader and if you fails to appear before the Hon'ble court then the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
DHARAM VEER SINGH
Advocate
11-6-650/651, Opp. Nampally Criminal Court, 2nd Gate, Red Hills, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE:RR DIST L.B NAGAR
I.A NO 31 OF 2023
IN
O.S. NO 962 OF 2018

Between
T.Rajnikanth .....Pet/Plaintiff
And
M.Satyanarayana & 2 others ....Res/defendants

To
1) M.Satyanarayana S/o Pattabhi
2) Nagalakshmi W/o Satyana rayana, 3) M.Vinesh Goud S/o Satyanarayana
All R/O 3-5-178 New ward office lane ,L.B. Nagar ,RR district 500074-TS
Please take notice that our client T.Rajinikanth has filed a suit for recovery vide OS 962 of 2018 and our client filed a petition for filing of documents with the permission of the Court in I.A. no 31 of 2023 on the file of II senior civil judge RR district L.B.Nagar The said I.A 31 of 2023 is posted for your appearance on 24-8-2023 at 10:30 otherwise the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
sdl-
R.STEVEN JAIDEEP
G.VENKATESHWAR RAO
ADVOCATES
5-9-163,Ground Floor,opp Methodist Church,Chapel Road,Hyderabad-TS
9848473119-9676989898

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM
O.S. NO. 85 OF 2021

Between:-
K. Nirmala .....Plaintiff
AND
S.Papaiah (died per LR's) and Others .....Defendants

To,
1. M/s. City Square Enterprises Private Limited, Rep. by S. Raghavendra, S/o. P.V. Sathyanarayana, Aged about 45 yea, Occ: Employee, R/o. 505, Fifth Floor Pavani Prestige, Ameerpet, Hyderabad - 500080. - DEFENDANT NO. 11
2. Pattem Nageshwar Rao, S/o. Late Pattem Venkat Swamy, Aged about 66 years, Occ: Business, R/o. 1-1-118, Sringeri Colony, Mohan Nagar, Saroornagar, Ranga Reddy District - 500035. - DEFENDANT NO. 14.
3. Krothapally Chella Kumari, W/o. K. Sudhakara Babu, Aged about 63 years, Occ: House Wife, R/o. Q. No. C/7 Senior Staff Quarters, A.G.N.R Agriculture Univercity, Rajendhra Nagar, Hyderabad - 500030. - DEFENDANT NO. 18
Take notice that the Plaintiff herein have filed the above suit for Partition and Separate Possession against the Defendants In respect of the suit schedule property. The above Suit is posted on 23-08-2023 for your appearance before the Honourable Court. Therefore you are hereby called upon to appear before the Honourable Court at 10:30 a.m. **23-08-2023** in person or through an advocate, failing which the matter will be decided on merits.

//By order of the Hon'ble court//
V.LAXMAN
V. Raju Goud
Advocates
Flat No.G1, Vijetha Laxmi Residency, Saleemnagar, Malakpet, Hyderabad.
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT:SECUNDERABAD
I.A. No. 741 of 2023
IN
I.A. No. 159 of 2023
IN
I.A.No. 2294 of 2002
IN
O.S. No. 2 of 1967

Between:
Komma Geetha, LR of Kura Nara.simha Rao W/o Late K.Vijaya Kumar, D/o Late Kura Narsimha Rao, Aged about 61 years, 0cc: House wife, R/o H.No. 3-3-807, Genera Bazar, Secunderabad ... Petitioner/ Proposed Respondent No.4 / Proposed defendant no.4
AND
1. Kura Visweswar Rao S/o Late K.Srinivas Rao Aged about 60 years, Occ: Business ...Respondent No.1 / Petitioner No.2 / Plaintiff No.2
5. R.Anadalu W/o R.Suresh, Aged about 55 years, Occ: House wife ...Respondent no.5
6. K.Y. Renuka W/o Ramulu, Aged about 52 years, Occ: House wife ...Respondent No.6
7. Mounika grand daughter of K. Srinivasa Rao Of Mrs. Nagakumari aged about22 years,Occ:Hosewife ...Respondent no.7
All are R/o H.No. 3-3-832, 1st floor behind A.N Cards, Near Dargah General Bazar, Secunderabad.
Please take notice that the petitioner has filed petition under order I rule 10(2) of CPC to impleaded as respondent no.4 in I.A. 2294 of 2002 and impleading as defendant no.4 in O.S. No. 02 of 1967 the above I.A. 741 of 2023 is posted on 05-10-2023 for the appearance of you Respondents/defendants, hence you are hereby directed to appear before the above said Hon'ble Court on 05-10-2023 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits

(By order of the court)
P.RAMARAO
ADVOCATE
O/o. 1-10-66, Road No. 8 A, Dwarakapuram colony, Dilsukhnagar, Hyderabad
Cell No.9866252423,

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : .AT HYDERABAD
O.S.No. 3857 of 2023

Between:-
Smt.Varaganti Shamantakamani & another .. Plaintiffs
A N D
1. The Tahsildar, Nampally,
2. All Concerned .. Defendants

To
All Concerned,
Please take notice that the above named Plaintiffs filed the above O.S. to declare the Plaintiiff's, absolute owners and possessors of suit schedule acquired the property i.e. Office No.9, Second Floor, area 565.93 Sq.Ft, forming part of the Second Schedule and property known as Lalgirbagh on the eastern side and bearing MCH No.5-4-183 to 211, 217 to 226, 236 to 244 near Mozamjahi Market Hyderabad, with an Undivided share of land admeasuring 12.57 Sq.Yard , as well as to declare the Plaintiff No.1 as wife and Plaintiff No.2 as daughter, herein as Legal Heirs of late Varaganti Balachary who died on 30-04-2021and the matter is posted to 12-10-2023 for appearance, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 12-10-2023 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will
be decided on merits.

// By order of the Court //
JUNNA HANMANT REDDY
Advocate
G-4, Flot.No.42, C.S.R. Estates, HUDA Complex, Saroornagar Hyderabad -500007
Cell :: 9989422169.

IN THE COURT OF THE HON'BLE METROPOLITAN SESSIONS JUDGE CYBERABAD CUM I ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, R. R DISTRICT, L.B.NAGAR, N.T.R NAGAR, AT : HYDERABAD
I.A.NO. 530 OF 2023
IN
O.P.NO. 16 OF 2013

Between:
K.Prabhakar (died)
Rep by his legatee and his natural sister Smt.K.Umabala, W/o.Late. Rachakonda Narasimha Sarma ....Petitioner / Petitioner
AND
All Concerned ...Respondents/Defendants

To,
All Concerned
The general public are hereby informed that the above O.P. was filed by Sri.K.Prabhakar before the Hon'ble I Additional District & Sessions Judge, R.R.District, praying the Hon'ble Court to appoint him as guardian to his minor son Master K.Pranav Teja for sale of 50% share of his minor son in respect of the property of Flat No.313 in Second floor in the Apartments known as Shanthi Gardens, Nacharam Village, Uppal Mandal, Medchal-Malkajgiri District standing in the name of his wife Late.S.Seetha Mahalakshmi and the Hon'ble Court was pleased to pass orders on 01.04.2013, permitting Sri.K.Prabhakar to sell the property and ordered for depositing the share of the minor son Master K.Pranav Teja to the credit of the above O.P. The property was sold and 50% of the sale proceeds belonging to the minor were deposited to the credit of the above O.P. Sri.K.Prabhakar died on 03.09.2021 and his minor son Master K.Pranav Teja who was suffering from DMD (Duchenne Muscular Dystrophy) also died on 26.12.2021 due to severe health problems. Sri.K.Prabhakar during his lifetime executed a registered WILL on 13.02.2019 bearing document No.27/2019 registered in the office of SRO Malkajgiri bequeathing his properties in name of his sister namely Smt.Kaza Umabala, W/o,Late.Rachakonda Narasimha Sa ma and for withdrawing the amounts lying to the credit of the above O.P. be o g o the minor.
As such Smt.Kaza Umabala is entitled to receive the amounts which are to the credit of the above O.P. Smt.Kaza Umabala filed a petition I.A.No.530/2023 permitting her to withdraw the amounts belonging to Master Pranav Teja and the petition is now posted to 31.08.2023 for filing objections by any party. If any person is having any claim or objections to it, they shall appear before the above court on 31.08.2023 at 10.30 am and file objections. Please note that if no objections are filed, it will be treated that there are no objections and the court will pas appropriate orders in the matter.

//BY ORDER OF THE COURT//
P.VENKATESWARA RAO
P. R: MANOHAR
Advocates
G-3, Sasirekha Apartments, Trimulgherry "X" Roads, Secunderabad — 500 015
Cell: 9391015458



స్వాతంత్య్రం వచ్చి 76 ఏండ్లు పూర్తయిన సందర్భంగా దేశభక్తి చాటుతూ ఎత్తైన భవనం నుంచి ప్రణవాస్‌వన్ సోమాజిగూడలో లేజర్ షో ప్రదర్శించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శన ముగింపు వేడుక రాత్రి ఘనంగా జరిగింది. ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ సమీపంలోని 5 మీటర్ల ఎత్తైన భవనంపై ముగింపు లేజర్ షోను సీఐడీ చీఫ్ మహేష్ భగవత్,(ఐపీఎస్)ను తిలకించారు. ఐదు నిమిషాల నిడివి గల ఈ ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుందనీ స్వాతంత్య్రం పొందడం నుంచి వేగవంతమైన పరోగతి వరకు దేశం సాధించిన విజయాలను ప్రదర్శించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ చైర్మన్ రవికుమార్ గుప్తా,డైరెక్టర్ శివ,ఈడి అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వినాయక విగ్రహ నిర్మాణ ప్రారంభ పూజలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్ పేట:

పండుగలు ప్రశాంత వాతావరణంలో స్నేహ పూర్వకంగా జరు పుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం కాచిగూడ యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వినాయక నవరాత్రుల ఉత్సవాల కోసం ఏర్పాటు చేసే గణేష్ విగ్రహ నిర్మాణ పనుల ప్రారంభానికి అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ , కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్‌తో కలిసి భూమి పూజ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, 45 సంవత్సరాలుగా ఈ శుభ కార్యక మాన్ని ఎంతో శోభాయమానంగా నిర్వహిస్తున్న సాయిబాబాని, వారి బృందం సభ్యులను అభినందించారు. స్థానిక ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం రూ.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బేగంపేట సర్కిల్‌కు చెందిన జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, హార్టికల్చర్, శానిటేషన్ తదితర శాఖలకు చెందిన అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఈ నిధులతో వీడీసీసీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం వంటి అభివృద్ధి చేపట్టనున్నట్లు వివరించారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అధికారులు వారంలో కనీసం మూడు రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ప్రజలు చెత్త వేయకుండా డస్ట్ బిన్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ నార్త్‌జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ శంకర్, ఎస్‌సీ అనిల్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీపీఎం ప్రభు, జీఎం కృష్ణ, ఎలెక్ట్రికల్ డీఈ శ్రీధర్, సుధీర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టోఫర్, శానిటేషన్ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ధర్నా





నవతెలంగాణ-బేగంపేట్

కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆగస్టు 15న సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా గురువారం డీఎంహెచ్ఓ హైదరాబాద్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షులు కుమారస్వామి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎంలు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వీరిని రెగ్యులర్ చేయడంతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి రాత పరీక్షల ద్వారా రెగ్యులర్ ఉద్యోగంలోను ఆహ్వానించడం అన్యాయమన్నారు. నోటిఫికేషన్ రద్దుచేసి కాంట్రాక్టు ఏఎన్ఎం లను వెంటనే ప్రభుత్వం బేషరతుగా రెగ్యులర్ చేయాలని, వైద్యారోగ్య శాఖలో కూడా రెగ్యులర్ చేయాలని నోటిఫికే షన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర నాయకులు కవిత, నగర ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ ప్రణయశీల పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కాట్రాంక్టు కార్మికులను

- **పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ డిమాండ్**

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 19వ తేదీన జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు అశోక్ అన్నారు. బోరబండలోని సర్దార్ పాపన్న కమ్యూనిటీ హాల్ వద్ద, సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు 24 వేల జీతం ఇవ్వాలి , కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆగస్టు 19వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు హెడ్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జూబ్లీహిల్స్ జోన్ నాయకులు రాపర్తి అశోక్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ నెలలో సమ్మెకు వెళ్తామని పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ జోన్ నాయకులునాగేష్, తులసి బాయ్, సుగుణ, నాగమణి , లింగం పాల్గొన్నారు.

24న 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్, ఐసీ-3 ఇనిస్టిట్యూట్ బెనిఫిట్ కాన్సర్ట్'



నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థుల కెరీర్ విషయంలో మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను సమకూర్చడమనే ఐసీ-3 ఇనిస్టిట్యూట్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో 24న 'కాన్సర్ట్ ఇన్ ది డార్క్: ఐసీ-3 ఇనిస్టిట్యూట్ బెనిఫిట్ కాన్సర్ట్' అనే మ్యూజికల్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు ఐసీ-3 ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు గణేష్ కోహ్లీ తెలిపారు. బేగంపేటలోని హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలోనూ జీవితంలో లక్ష్యాన్ని సాధించడానికి సహాయపడేందుకు వీలుగా అవసరమైన నిధుల సేకరణ చేపట్టామన్నారు. ఈ ఈవెంట్ విద్యార్థుల ఆత్మహత్యలను ఎదుర్కోవడానికి స్థిరమైన చర్యలను పరిశోధించడానికి, ఇన్‌స్టిట్యూట్ డ్రైవ్‌తో ముడిపడి ఉందన్నారు. ఐసీ3 ఇన్స్టిట్యూట్ భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యల పోకడలు, గణాంకాలపై శ్వేతపత్రాన్ని విడుదల చేసిందన్నారు. కాలేజ్ బోర్డ్ ఇండియా గ్లోబల్ అలయన్స్ వ్యవస్థాపక బృందం సభ్యుడు హరీష్ మీనన్ అధ్యక్షతన "విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడం, పరిశోధన, న్యాయవాద టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఆందోళన, నిరాశకు లోనుకాకుండా వారికి బోధిస్తూ, చిన్నారులకు సాధికారత కల్పించడానికి, శక్తి మేరకు కృషి చేయాలన్నారు తీసుకురావడంలో ఐసీ-3 ఇనిస్టిట్యూట్ దీర్ఘకాల విధానానికి మద్దతుదారునన్నారు.

90 ఏండ్ల వృద్ధుడికి విజయవంతంగా బీటింగ్ హార్ట్ బైపాస్ సర్జరీ



కార్డియాక్ సర్జరీ డైరెక్టర్ ప్రతీక భట్నాగర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాయ్‌పూర్‌కు చెందిన 90 ఏండ్ల పరశురాంకు క్వాడ్రాపుల్ బైపాస్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి కార్డియాక్ సర్జరీ డైరెక్టర్ ప్రతీక భట్నాగర్ గురువారం ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన నేతృత్వంలోని వైద్య బృం దంతో కలిసి టోటల్ ఆర్టరీ రివాస్క్యులరైజేషన్‌ని ఉపయో గించి కొట్టుకుంటున్న గుండెపై బైపాస్ సర్జరీ చేసినట్లు వారు తెలిపారు. కాళ్లకు ఎలాంటి కోతలు లేకుండా, ఓపెన్ హార్ట్ సర్జరీ కాకుండా, గుండెకు కోతలు లేకుండా, ఆగకుండా బైపాస్ ఆపరేషన్ చేశారు. పరశురాం తన నివాసంలో ఛాతీ నొప్పి రావడంతో స్థానిక ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణుల సలహా మేరకు హైదరాబాద్ కేర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం జాయిన్ అయ్యారు.మొదటగా కరోనరీ యాంజియోగ్రఫీ చేయగా బిగుతుగా ఉన్న ఎడమ ప్రధాన కరోనరీ ఆర్టరీ వ్యాధిని కలిగి ఉన్నటు నిర్ధారణ కావడంతో, అతని కర్ణికదడ (క్రమరహిత గుండె కొట్టుకోవడం)లో కూడా ఇబ్బంది పడడంతో బైపాస్ ఆపరేషన్ అవసరమని నిర్ధారించి శస్త్ర చికిత్స చేసినట్లు బృందం వెల్లడించింది. ఈ సందర్భంగా వైద్య బృదం శ్రమించి రోగికి ఎలాంటి ప్రమాదం లేకుండా శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి నట్లు ప్రతీకృట్నాగర్ తెలిపారు. ఇటువంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి అందులో 90 ఏండ్ల వ యస్సులో ఉన్న వ్యక్తికి కొన్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ ఫెయిల్యూర్ లాంటి రిస్క్ ఉంటాయని అతని బృందం ఈవయస్సులో అథెరో మా టస్ అయిన బృహద్ధమని గుండె గొప్ప రక్తనాళాన్ని తాక కుండా మొత్తం శస్త్రచికిత్స "అనార్టిక్" ఉపయోగించి మె దడు "స్ట్రోక్" సంభవించకుండా సులువుగా రోగికి సర్జ రీని పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఆస్పత్రి హెడ్ సీఓఓ శ్రీనీలేష్ గుప్తా మాట్లాడుతూ బీఐఎంఏతో బీటింగ్ హార్ట్సర్జరీ చేయడంలో డాక్టర్ భట్నాగర్ అంతర్జాతీ యం గా ఖ్యాతి పొందారన్నారు.ఈ సర్జరీకి కాళ్లలోఎలాంటి కోతలు అవసరం లేకుండా కేర్ హాస్పిటల్ బంజారాహిల్స్ అద్భుతమైన ఫలితాలతో ఈ హై-ఎండ్కరోనరీ బైపాస్ సర్జరీని నిర్వహించడానికి అవసరమైన అత్యాధునిక మౌలిక సదుపాయాలతో పాటు నిపుణులైన వైద్యులు ఉన్నారన్నారు.

సమస్య పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియో జకవర్గంలో డ్రయినేజీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అందుకోసం అత్యధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ము ఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని అనురాధ అపార్ట్మెంట్‌లో గత కొన్ని రోజులుగా డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందని అపార్ట్మెంట్ నివాసుల విజ్ఞప్తి మేరకు గురువారం వాటర్ వర్క్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ అడిక్‌మెట్ ఫ్లైఓవర్ ప్రాంతంలో తరచూ లీకేజీ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కారానికి అత్యధిక నిధులు కేటాయిస్తామని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఫ్లైఓవర్ కింద భాగంలో వాహనాల పార్కింగ్ పెట్టకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువనాయ కులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యకుర్తి ప్రభాకర్, సురేందర్, గ్యని, అపార్ట్మెంట్ నివాసులు వెంకటరమణ, నాయకులు పాల్గొన్నారు.

నగరం నడిబొడ్డున అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ

- హానర్ సిగ్నాటిస్'ను ఆవిష్కరించిన 'హానర్ హెూమ్స్'
- రేపు అట్టహాసంగా లాంచ్ చేయనున్న సంస్థ ప్రమోటర్-డైరెక్టర్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హానర్ హెమ్స్ వారు ప్రతిష్టాత్మకంగా తమ నాలుగవ ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ 'హానర్ సిగ్నాటిస్'ను ఆవిష్కరించారు. ఇప్పటికే గత ప్రాజెక్టులలో దాదాపు 32లక్షల చదరపు అడుగులు డెవలప్‌మెంట్ పూర్తి చేయగా, ప్రస్తుతం నగరం మధ్యలో కూకట్ పల్లి ఐడీఎల్ లేక్ సమీపంలో 56 ఎకరాల విస్తీర్ణం గల అతిపెద్ద స్థలంలో 12లక్షల చ. అడుగులు కలిగిన అల్ట్రా లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ 'హానర్ రిచ్ మాంట్' 28.4 ఎకరాలలో నిర్మాణంలో ఉంది. ఇప్పుడు మిగిలిన 27.5 ఎకరాల విస్తీర్ణంలో 78 లక్షల చదరపు అడుగుల నూతన ప్రాజెక్ట్‌ను ఈ నెల 19వ తేదీన కూకట్ పల్లి-హైటెక్ సిటీ సమీపంలో ఐడీఎల్ రోడ్ నందు గల తమ ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ వద్ద కస్టమర్ల సమక్షంలో అట్టహాసంగా లాంచ్ చేయబోతున్నట్టు సంస్థ ప్రమో టర్- డైరెక్టర్లు తెలియజేశారు.సంస్థ ప్రమోటర్ డైరెక్టర్లు పి. వెంకటేశ్వర్లు, ఎం.బాలు చౌదరి, వై.స్వప్నకుమార్, ఎస్.రాజమౌళితో సహా సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొననున్నారు.

హైదరాబాద్ నడిబొడ్డున 27.5 ఎకరాల అతిపెద్ద విస్తీర్ణం గల హానర్ సిగ్నాటిస్ ప్రాజెక్ట్ మొత్తం 18 టవర్లతో, 3 లెవెల్ పార్కింగ్, జీ+25 ఫ్లోర్లతో అలాగే 2 క్లబ్ హౌసులతో నిర్మాణం జరుగుతున్నది. ఇందులో 1,695 నుంచి 2,160 చ. అడుగుల 3బీహెచ్‌కే అపార్టుమెంట్లు, 2,475, 2875 స్టడీ రూమ్ కలిగిన 3.5బీహెచ్‌కే అపార్టుమెంట్లతో పాటు ప్రత్యేకంగా లాబీ, మెయిడ్ రూమ్ కలిగిన 3,815 చ. అడుగులతో ఒక ఫ్లోర్‌కు నాలుగు మాత్రమే కలిగి, అన్ని కార్నర్ ఫ్లాట్లు అయినటువంటి నాలుగు ఎక్స్‌క్లూసివ్ 4బీహెచ్‌కే టవర్స్ నిర్మిస్తున్నాము. ప్రాజెక్టు మొత్తం 3,266 అపార్టుమెంట్లతో నిర్మాణం జరుగుతున్నది. హైదరాబాద్ నగరం మధ్యలో ఇదే అత్యంత పెద్ద ప్రాజెక్ట్ కావడం విశేషం' అని పి. వెంకటేశ్వర్లు తెలిపారు.

హానర్ సిగ్నాటిస్‌లో మొత్తం 1లక్ష31వేల చ. అడుగు లపైగా ఉన్న రెండు క్లబ్ హౌసుల నిర్మాణం జరుగుతున్నది. ఒక క్లబ్ హౌస్ మొత్తం క్రీడలు, ఫిట్‌నెస్ ప్రాధాన్యంగా డిజైన్ చేయబడింది. ఇంకో విశేషం ఏంటంటే.. ఈ స్పోర్ట్స్ క్లబ్ హౌస్‌లో .. పురుషులు, స్త్రీలకు విడివిడిగా మొత్తం నగరంలోనే ఎక్కడా లేని విధంగా 20,000 ఎస్ఎఫ్‌టీ కలిగిన రెండు పెద్ద జిమ్‌లు, అలాగే రెండో క్లబ్ హౌస్‌లో ఆధునిక జీవనశైలికి కావాల్సిన విధంగా, ఇతర దైనందిన జీవనానికి అవసరమైన ఫంక్షన్ హాల్స్, క్లినిక్, లాకర్లతో కూడిన బ్యాంకు, సూపర్ మార్కెట్, ఇతర అన్ని సౌకర్యాలు లభ్యం కాను న్నాయి. 5 ఎకరాలకుపైగా ఉన్న సెంట్రల్ ఓపెన్ పార్క్ ఏరియా ఇంకా వెహికల్‌ఫ్రీపోడియం ఏరియా ఈ ప్రాజెక్ట్‌కు ఇంకో ప్రత్యేకత.

హానర్ సిగ్నాటిస్ విశిష్టతలు

- 27.5 ఎకరాలు
- జీ+25 ఫ్లోర్స్
- 3266 అపార్టుమెంట్లు
- 2 క్లబ్ హౌసులు
- 1695 నుంచి 3815 ఎస్ఎఫ్‌టీ
- 3815 ఎస్ఎఫ్‌టీ ఫ్లాట్లతో 4 ప్రత్యేక టవర్లు
- 2 స్విమ్మింగ్ పూల్స్
- 20,000 ఎస్ఎఫ్‌టీ అతిపెద్ద జిమ్
- 5 ఎకరాల సెంట్రల్ పార్క్
- వెహికల్ ఫ్రీ పోడియం లెవెల్
- ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్

ఈ సందర్భంగా స్వప్నకుమార్ మాట్లాడుతూ 'ఇన్ని విశేషాలు విశిష్టతలు కలిగినటువంటి మా ఈ ప్రాజెక్ట్ లాంచ్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలో ఫ్లాట్లు ఆఫర్ చేస్తున్నాము. సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే వారందరు మా ప్రాజెక్ట్ సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు' అని అన్నారు.

అలాగే బాలు చౌదరి మాట్లాడుతూ 'హానర్ సంస్థ అనతి కాలంలోనే రియల్ ఎస్టేట్ రంగంలో పలు సంచలనాలు సృష్టించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడంలో తమ కస్టమర్ల పాత్ర, వారి నమ్మకమే పెద్ద పునాది. మా ప్రాజెక్టులన్నీ అత్యున్నత ప్రమా ణాలతో నిర్మించామని ఇకపై కూడా నిర్మిస్తామని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నాము. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ తరువాత, 10 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ప్లానింగ్ స్టేజ్‌లో ఉన్నది' అని తెలిపారు.

చివరగా రాజమౌళి మాట్లాడుతూ 'పాతిక సంవత్సరాలకుపైగా కలిగిన తమ ఉమ్మడి వ్యాపార అనుభవం, ప్రయాణంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, జర్నలిస్ట్ మిత్రుల పాత్ర, సహకారం, ప్రోత్సాహం వెలకట్టలేనిది. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, యజమానులు, జర్నలిస్ట్ మిత్రులు, టీవీ, రేడియో, వెబ్‌సైట్, బ్లాగు తదితర అన్ని మీడియా సంస్థలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము' అని తెలిపారు.

అంధురాలి ఇల్లు కూల్చివేత

నిర్మాణానికి అనుమతి ఇవ్వాలంటూ డీటీకి వినతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కూలి, నాలి,పనులు చేసుకుని చిన్నపాటి గృహాన్ని నిర్మించుకునేందుకు ప్రయత్నించిన తన ఇంటిని స్థానిక నేతల ఒత్తిడి మేరకే రెవెన్యూ అధికారులు కూల్చి వేశారని జూబ్లీహిల్స్ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన ఓ అంధురాలు తీవ్రంగా రోధించిన ఘటన డివిజన్ పరిధిలో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రాజీవ్‌నగర్‌లోని ఎస్ఆర్పీ హిల్స్‌లో నివాసముండే చంద్రమ్మకు 1993వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్.127లోని 50 గజాల స్థలాన్ని ఇచ్చింది. ఇటీవల చంద్రమ్మ కంటిచూపు కోల్పోయి ప్రస్తుతం భిక్షాటన చేస్తూ జీవిస్తున్న చంద్రమ్మ కుటుంబం తాత్కాలిక ఇంటి నిర్మాణానికి పూ నుకుంది. కాగా స్థానిక నాయకులు డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారని, తనకు స్తోమత లేదని వేడుకున్న వినిపించుకోలేదని చంద్రమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. డబ్బు ఇవ్వలేదన్న అక్కసుతోనే ఇంటిని కూల్చివేయించారని కన్నీరు మున్నీరయింది. అనంతరం గురువారం ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ డీటీకి వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు స్పందించకపోతే తమకు ఆత్మహత్య శరణ్యమని తెలిపింది.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం



- జైస్వాల్ గార్డెన్ ప్రాంతంలో రూ. 44 లక్షలతో సీసీ రోడ్డు
- పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి పనులు ప్రారం భిస్తున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి గోల్నాక డివిజన్, జైస్వాల్ గార్డెన్ ప్రాంతంలో రూ.44 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అంబర్‌పేట నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో మౌలిక సౌక ర్యాల ఏర్పాటు విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి పనులు చేస్తున్నామని ఈ సందర్భంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, సురేష్ గౌడ్, మన్నె శ్రీనివాస్ యాదవ్, బి నర్సింగ్ యాదవ్, గండికోట జనార్దన్, నల్లగొండ నరేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాన్యువల్స్‌పై దృష్టి సారించండి



- నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత

నవతెలంగాణ-అంబర్‌పేట

మాన్యువల్స్ పై అధికా రులు దృష్టి సారించాలని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. గురువారం నల్లకుంట డివిజన్ పరిధిలోని న్యూ నల్లకుంట వద్ద, మ్యాన్ హెూల్స్ ప్రాబ్లం అధి కంగా ఉందని సానికులు ఫిర్యాదు చేయడంతో వెం టనే స్పందించిన కార్పొరేటర్ స్థానిక జలమండలి అధికారులతో కలిసి మ్యాన్ హెూల్స్ పరిశీలించి త్వరలోనే పాత దాని ప్లేసులో కొత్తగా నిర్మించి అవసరమైతే రేనివేషన్ చేయాలని సూచించారు.

ప్రతీ విద్యార్థికి సమానమైన విద్యా విధానం అమలు చేయాలి





- విద్యార్థులు సమిష్టి ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలి
- ప్రముఖ విద్యావేత్త ప్రొ. హరగోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్

పేద, ధనిక తేడా లేకుండా దేశంలోని ప్రతీ విద్యార్థికి సమానమైన విద్యా విధానం అమలు చేయాలని ప్రముఖ విద్యావేత్త ప్రొ.హరగోపాల్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. అందుకోసం విద్యార్థులు పోరాడాలన్నారు. గురువారం విద్యా నగర్‌లోని మార్క్స్ భవన్‌లో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమైన విషయం అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు. పాలకులు ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను నీరు గారుస్తు విదేశీ, ప్రయివేటు విశ్వ విద్యాలయాలను తీసుకొచ్చారన్నారు. ఉన్నత విద్యను అణగారిన కులాల విద్యార్థులకు అందకుండా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వాస్తవికతను, చరి త్రను వక్రీకరించేందుకు బీజేపీ నూతన జాతీయ విద్యావిధానం-2020 అమలు పరుస్తోందని, జ్యోతిష్యం, పాండిత్య శాస్త్రాలతో సిలబస్‌ను కాషాయికరిస్తున్నదని తెలిపారు. దేశంలో ఉన్న అనేక యూనివర్సిటీల్లో కోర్సు ఫీజులను, ఎగ్జామినేషన్ ఫీజులను పెంచారని దీనికి వ్యతిరే కంగా పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. విద్య. విజ్ఞానం పెంచేలా, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉండాలన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగాలను ప్రయివేటీకరిస్తూ దేశాన్ని అంబానీ, అదాని గుప్పిట్లో పెట్టారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో విద్యారంగం తీవ్రమైన అలసత్వం ఉందన్నారు. విద్యారంగం బాగోగులు తెలుసుకోవడానికి ఒకటంటే ఒక్క రివ్యూ కూడా చేయలేదన్నారు. విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్‌షిప్, రియంబర్స్మెంట్ నేటికీ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పి.మహేష్, ఎస్.వి.శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.శ్రీకాంత్, శ్యాం,రాజేశ్వర్,కిరణ్,సహాయ కార్యదర్శిలు తిరుపతి, చరణ్, మస్తాన్, రాష్ట్ర నాయకులు వేణు, శ్రీనివాస్, రాజేష్, సంతోష్, దేవేందర్, రాజేష్, చందర్‌రావు, కళ్యాణ్,పవన్, తిరుమల్,రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

అందం ఆత్మవిశ్వాసానికి బంధం

- సుమతి ఐపీఎస్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అందం ఆత్మవిశ్వాసానికి బంధంగా ఓ నూతన సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రతి వ్యక్తి అందంగా ఉండడానికి కోరుకుంటాడని రాష్ట్ర పోలీస్ శాఖ,మహిళా భద్రతా విభాగం డీఐజీ సుమతి బడుగుల అన్నారు. గురువారం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని నానక్ రామ్ గులో స్టార్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.గోపీచంద్ మన్నం, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రమేష్ గూడపాటి సమక్షంలో సీఐఐ ఐడబ్ల్యూఎన్ చైర్ పర్సన్ శ్రీవిద్యారెడ్డి, సుప్రసిద్ధ ఫ్యాషన్ ఐకాన్, అందాలసుందరి శిల్పారెడ్డిలతో పాటు డీఐజీ తదితరులు హాజరయ్యారై ఇల్యుమినా క్లినికల్ కాస్మెటాలజీ, క్లినికల్ డెర్మటాలజీ విభాగాన్ని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మనదేశంలో, మరీ ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇంత విస్తృతమైన స్థాయిలో, ఆత్మవిశ్వాసాన్ని అత్యధికం చేయగల విధంగా ఇన్ని అధునాతన అవకాశాలను అందుబాటులోకి తెచ్చినందుకు స్టార్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని అభినందిస్తూ మెరుగైన సేవలు అందరికీ అందే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం హాజరైన వక్తలు మాట్లాడుతూ ఫేస్లిఫ్ట్నుంచి బ్రెస్ట్ రిడక్షన్, ఆగ్మెంటేషన్, బాడీ కాంటూరింగ్, రీకన్స్ట్రక్టివ్ సర్జరీ, హ్యాండ్ సర్జరీ, బర్న్స్ ట్రామా, కంజెనిటల్, ఇన్ఫెక్టివ్, పోస్ట్-బెరియాట్రిక్ ట్రీట్మెంట్స్, సర్జరీలతోబాటు నాన్- సర్జికల్ చికిత్సలనూ పొందాలంటే - గతంలో యూరోప్, అమెరికా వంటి దేశాలకు వెళ్లి సౌందర్యరక్షణ,పోషణలతోబాటు ఆత్మవిశ్వాసాన్ని ద్విగుణీకృతం చేసే ఇంత అత్యావశ్యకమైన అవకాశాలను నేరుగా అందరి చేరువకే చేర్చినందుకు స్టార్ హాస్పిటల్స్ యాజమాన్యం ముందుచూపును అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇదే కాదు ఏ సమస్యలు, సందేహాలకైనా తగు పరిష్కారమార్గాలను సూచించడానికి తమ బృందం సిద్ధంగా ఉందని డా.రాజేష్ వాసు వ్యాఖ్యానించారు.

ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం



- ఏఐటియుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్ఎంలు యూపీఎస్సీ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, ఆర్‌బిఎస్‌కె ఎఎన్ఎంలు, ఆర్ సిహెచ్ ఏఎన్ఎంలు వంటి వివిధ కేటగిరీల 5,600 మంది ఏఎన్ఎంలు నిరసన కార్యక్రమాలు, నిరవధిక సమ్మెలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ విమర్శించారు.గురువారం రెండవ రోజు సమ్మెలో భాగంగా హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుతో చర్చించిన సందర్భంగా వారు మాట్లాడిన వైఖరి తీవ్ర ఆక్షేపణీయంగా ఉందన్నారు.ఇతర డిపార్ట్ మెంట్ లో లేని ఇబ్బందులు కేవలం మెడికల్ డిపార్ట్ మెంట్ లో ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఏఎన్ఎంల ముఖ్య డిమాండ్ అయినా ఉద్యోగాల క్రమబద్ధీకరణ విషయం ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం ప్రకటించాలని కోరారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నండూరి కరుణ కుమారి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు బాపు యాదవ్, ఏఎన్ఎంల సంఘం నాయకురాలు కె.తిరుపతమ్మ, కె.లలిత, శోభ, ఎ.గుణవతి, నాగమణి, లలిత, రేచల్ తదితరులు పాల్గొన్నారు.



హృదయం పదిలం

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ పోషకాలతో నిండిన ఆహారం తీసుకోవడం, తగినంత వ్యాయామం చేయడం తప్పనిసరి. అప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. కానీ చాలా మంది ఈ విషయాన్ని విస్మరిస్తూ ఉంటారు. ఫాస్ట్ ఫుడ్, ప్రోసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తింటూ ఉంటారు. వ్యాయామం చేయడాన్ని కూడా అంత సీరియస్‌గా తీసుకోరు. దీని కారణంగా దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. అందుకే శరీరం, గుండె ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. గుండె ఆరోగ్యంగా ఉండడం వల్ల మన శరీరానికి కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలి. అవి... జీవనశైలి మారడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు మన దరికి రావు. ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండవచ్చు. మానసికంగా ఆరోగ్యం గా ఉండగలుగుతాం. జీవితకాలం పెరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉండటం వల్ల ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఉండగలుగుతాం. మలి వయసులో సైతం ఇతరుల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు.

జాగ్రత్తలు పాటిస్తే ముందంజ...

తల్లిదండ్రులు పిల్లల హోంవర్క్‌పై శ్రద్ధ పెట్టి దగ్గరుండి చేయించగలిగితే వారు పాఠశాలలో ముందంజలో ఉంటారు. అయితే, హోంవర్క్‌లో సహాయం చేయడం అంటే గంటల కొద్దీ కూర్చోబెట్టడం కాదు, వారు చేస్తున్న వర్క్‌ను సులువుగా, సమర్థవంతంగా చేయడానికి ప్రోత్సాహం అందించాలి. ఇలా చేస్తే అలసిపోకుండా ఉంటారు. ఎక్కువ విశ్రాంతి సమయం ఉంటుంది. ఇందుకోసం తల్లిదండ్రులు పాఠశాలల్లో నిర్వహించే సమావేశాలకు హాజరై, పిల్లల హోంవర్క్‌లో మీ ప్రాధాన్యం ఎంతవరకు ఉండాలనేది తెలుసుకోవాలి. వెలుతురులో కూర్చుని వర్క్ పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలి. వర్క్‌ను బట్టి పేపర్లు, పెన్సిల్స్, గమ్, కత్తెర అందుబాటులో ఉంచాలి. పిల్లల ఇష్టాన్ని బట్టి ఏ సమయంలో హోంవర్క్ పూర్తి చేస్తారో వివరం తెలుసుకోవాలి. కొంతమంది పిల్లలు రాత్రి భోజనం తర్వాత చేయడానికి ఇష్టపడతారు. అందుకు సంబంధించిన ప్రణాళిక రూపొందించాలి. ఎక్కువ అసైన్‌మెంట్ ఉన్నప్పుడు, వర్క్ డివిజన్ చేసుకునేందుకు, అది పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందించాలి. వీలైతే ప్రతి గంటకు 15 నిమిషాల విరామం ఇవ్వాలి. టీవీ సౌండ్, ఎక్కువ సేపు ఫోన్‌కాల్స్, పెద్ద వాల్యూమ్‌తో సంగీతం వంటివి లేకుండా చూడాలి. స్వతహాగా ఆలోచించి తప్పులు సరిచేసుకునేందుకు సహకరించాలి. ఇలా చాలా విషయాలలో పిల్లలకు పూర్తిగా సహకరిస్తే వారు పాఠశాలలో అన్నింటిలో ముందుంటారు.

వాడిన పూలే వికసించులే...

పుట్టిన బిడ్డ నవ్వు పువ్వులా ప్రశాంతంగా ఉంటుంది. రంగురంగుల పూలు... తీరొక్క పూలు... ఎన్నో పేర్లు... ఎన్నెన్నో రకాలు. ప్రతి పువ్వు ఎన్నో అందాలను తన రెక్కల్లో దాచుకొని పరిమళాలను ఇస్తుంది. అందమైన పూలు లోకాల్ని అందంగా తీర్చడమే కాదు ఇంటి అలంకరణలో, ఫంక్షన్స్‌లో, పెండ్లి నుండి మనిషి జీవన యాత్ర కడవరకు తోడుగా అలంకారమై నిలుస్తాయి. ఎంతో అద్భుతంగా నిలిచే ఆ పువ్వులు నిశ్శబ్దంగా ఎండిపోవడమా! పనికిరాని చెత్తలో చేరడమా! అట్టి పూలకు తిరిగి జీవితం! ఎంత గొప్ప ఆలోచన! ఆ ఆలోచన ఓ వ్యాపారానికి మూలమైతే నిజంగా ఓ మంచి ప్రక్రియ. అలాంటి వినూత్న ఆలోచనే చేసింది మాయా వివేక్. ఆ వివరాలేంటో ఈ రోజు మానవిలో తెలుసుకుందాం...



సమాజం బాగుండాలి అంటే చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. ఎన్ని వేల అడుగులకైనా మొదటి అడిగే మూలమన్నట్టు గొప్ప గొప్ప విజయాలన్నీ చిన్న చిన్న ఆలోచనలతోనే మొదలవుతాయి. ఓ మంచి ఆలోచన ఆశయంగా మారి ఆచరణ రూపం దాల్చి లక్ష్యం సాధించబడుతుంది. అయితే ఆ ఆలోచన వ్యాపారానికి మూలమైతే సర్వదా సఫలీకృతమే. ఈరోజుల్లో రీసైకిల్ ద్వారా ఎన్నో కొత్త కొత్త వస్తువుల్ని తయారు చేయడం చూస్తున్నాం. ఆ పరంపరలో ప్రకృతిలో విరబూసిన పువ్వులు వాడిపోయిన తర్వాత వృధా కాకుండా తిరిగి మరో రూపంలోకి మార్చాలన్న ఆలోచనతో మాయా వివేక్ ఊర్వి సస్టైనబుల్ కాన్సెప్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను ప్రారంభించారు.

వినూత్న ఆలోచనలతో...

కర్నాటకలో సాధారణ కుటుంబంలో పుట్టారు మాయ. చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే తల్లిదండ్రుల సంరక్షణలో పెరిగారు. వారి ప్రోత్సాహంతోనే గుల్బర్గా యూనివర్సిటీలో ఉమెన్స్ స్టడీస్‌లో పీజీ పూర్తి చేశారు. తర్వాత కలకత్తాలో ఎగ్జిక్యూటివ్ లీడర్షిప్ ప్రోగ్రాం, ఐఐఎం కాశీపూర్‌లో ఎంటర్ప్రెనర్ స్టడీస్ పూర్తి చేసిన చైతన్య వంతమైన యువతి. తన ప్రతి ఆలోచన కార్యరూపం దాల్చే వరకు పట్టుదలతో శ్రమించే తత్వం ఆమె సొంతం. శ్రమను నమ్ముకున్న వ్యక్తి. ఏదైనా కొత్తగా ఆలోచించడం, సున్నితంగా స్వీకరించడం, ముఖ్యంగా నిత్య నూతన ఉత్సాహం, ఉత్తేజం కలిగి ఉండడం డైనమిక్ మహిళ మాయా వివేక్ ప్రత్యేకం.

ఆర్థిక స్వాలంబన అవసరం

చదువుకునే రోజుల్లో వ్యాపారం చేయాలనే ఆలోచన లేదు. పెండ్లి తర్వాత భర్త కుటుంబం నుండి ఆమెకు మంచి ప్రోత్సాహం దొరికింది. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉండాలని, మహిళలకు ఆర్థిక స్వాలంబన అవసరమని ఆమె అక్కడే నేర్చుకున్నారు. ఆ ఆలోచనతోనే 2000 నుండి 2018 వరకు ఫ్రైట్ ఫార్వర్డ్ ప్రొఫెషనల్‌లో కొనసాగారు. ఈ సమయంలో భారతదేశంలోని ఎన్నో ముఖ్య పట్టణాలతో పరిచయం ఏర్పడింది. ఆ అనుభవంతో పాటు వ్యాపార దక్షత కూడా నేర్చుకున్నారు. ఆ అనుభవమే ఊర్వి సస్టైనబుల్ కాన్సెప్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేయడానికి తోడ్పడింది. అది ఆమె 2019లో ప్రారంభించారు.



వృధా చేయకుండా

మన దేశంలో 18 నుండి 29 ఏండ్ల వయసు కలిగిన యువతుల్లో 3.5 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు. వారికి ఉపాధి కల్పించడం నా బాధ్యతగా భావించాను. ఓ వ్యాపారం ప్రారంభించాను కాబట్టి నాకు చేతనైనంతలో మహిళలకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నాను. మహిళలకు ఉపాధి దొరకడంతో పాటు ఫ్లోరి కల్చర్ ఓ పరిశ్రమగా మారిన తర్వాత పూల వ్యాపారం బాగా పెరిగింది. అయితే ఒక్క హైదరాబాద్ నగరంలోని గుడుల్లోనే సుమారు 1000 ఎంటీల పూలు వృధా అవుతున్నాయి. ఎంతో సహజంగా పూస్తున్న పూలు ప్రకృతి సిద్ధమే కాదు. కాలుష్యాన్ని తగ్గిస్తూ పరిమళాలను అందిస్తాయి. అలాంటి పూలు వాడిన తర్వాత వృధా చేయకుండా ఉత్పత్తికి ఉపయోగిస్తున్నాం. కాబట్టి ఇలాంటి సంస్థ స్థాపించి మహిళలకు ఉపాధి కల్పిస్తూ, కొద్ది వరకైనా పర్యావరణాన్ని కాపాడుతున్నందుకు సంతోషంగా ఉంది.

- మాయా వివేక్

ఓ వీడియో చూసి

ప్రతి మహిళలో నాయకత్వ లక్షణాలు సహజంగా ఉంటాయి. అవే ఆమెను ఉన్నత స్థాయికి తీసుకెళతాయంటారు మాయ. కుటుంబ బాధ్యతల్ని ఎంతో ఇష్టంగా, ప్రేమగా స్వీకరించే స్త్రీ వ్యాపార రంగంలో ఉంటే ఆ వ్యాపారం చాలా హుందాగా ఉంటుందంటున్నారు. పూలను రీ సైక్లింగ్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చిందని అడిగితే ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఓ సంస్థ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోను చూసి తనకు ఈ ఆలోచన వచ్చిందంటున్నారు. మాయా వివేక్ పూల వృధాతో పరిమళాల ఉత్పాదనను చేయడం ఓ గొప్ప పనిగా భావించారు. తన స్నేహితురాలు మైనల్ దాల్మియాతో కలిసి గుడిలో నుండి బయట చెత్తలో పడవేయాల్సిన పూలను తెప్పించి రీసైక్లింగ్ చేసి ఉత్పత్తులు తయారు చేయాలనే ఉద్దేశంతో సంస్థను స్థాపించారు. ఈ వ్యాపారంలో పనిచేసే ఉద్యోగులు కార్మికులంతా మహిళలే.



ప్రజలకు హాని కలిగించని...

కంపెనీకి వచ్చే పూలన్నీ హైదరాబాదులోని మాదాపూర్, జూబ్లీహిల్స్ మొదలైన ప్రాంతాల్లోని ఇంచుమించు 40 గుడుల నుండి తెప్పించుకుంటారు. అలా సేకరించి తీసుకొచ్చిన పూలతో అంగర్‌బత్తీలు, బ్యాంబు ఫ్రీ స్టిక్స్, ఎయిర్ ఫ్రెషనర్స్, రసాయన రహిత సబ్బులు, పెంపుడు జంతువులకు, చెట్లకు, ప్రజలకు హానీ కలిగించని ఫ్లోర్ క్లీనర్స్, సాయిల్ మిక్స్ స్కిన్ సేఫ్ కలర్స్, గిఫ్ట్ బాక్స్‌లు తయారు చేస్తున్నారు. ఇవన్నీ ప్రాసెస్ ద్వారా తయారు చేయడం మరో విశేషం. ఈ ఉత్పత్తులన్నీ హైదరాబాద్‌లోనే తయారు చేస్తారు. అయితే సంస్థ ప్రారంభించిన కొత్తలోనే కోవిడ్ రావడంతో కొన్ని ఇబ్బందులు ఎదర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం కూడా కాస్త కష్టంగా మారింది. అయినా ఆమె ఆశయం, ఆత్మవిశ్వాసం, తన చుట్టూ ఉన్నవారి ప్రోద్బలం ఆమెను దృఢంగా నిలబెట్టాయి. అయితే మన ఉత్పత్తి క్వాలిటీ ఉంటే, వినియోగదారులతో మన అప్రోచ్ బాగుంటే, ఆన్లైన్ షాపింగ్‌లో కూడా వ్యాపారం అభివృద్ధి చేయవచ్చంటారు మాయ వివేక్.

స్టోర్స్ సంఖ్య పెంచేందుకు

పచ్చదనానికి, ప్రకృతికి హాని కలిగించకుండా, మహిళల భాగస్వామ్యంతో పూల వ్యర్థాలతో ఉత్పత్తులు తయారు చేయడం ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. వి హబ్‌తో కలిసి తన వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నారు. ఒక్క హైదరాబాదులోనే ఊర్వికి 20 స్టోర్స్ ఉన్నాయి. అలాగే బెంగుళూరు, చెన్నైలో ఒక్కోస్టోర్ ఉంది. రానున్న రోజుల్లో స్టోర్స్ సంఖ్య పెంచాలని ఆలోచిస్తున్నారు. మాయా వివేక్ ఓ వ్యాపార వేత్తగా అనేక అవార్డులు కూడా పొందారు. ఉమెన్ ఇన్ ఇన్నోవేషన్ ఇండియా సస్టైనబులిటీ అవార్డు 2022 ,ఉమెన్ ఎంటర్ప్రెనర్ ఆఫ్ ద ఇయర్ 2021, గ్రాండ్ క్వీన్ లీడర్షిప్ అవార్డ్ 2020లో అందుకున్నారు. మహిళలకు వ్యాపారం సులభమైనది కాకపోవచ్చు. కానీ సాధించాలనే తపన, పట్టుదలతో పాటు వ్యాపార దక్షత ప్రదర్శిస్తే వారే నెంబర్ వన్ కావచ్చు. తమ వ్యాపారం ద్వారా ఆర్థికంగా బలపడటమే కాదు, ఎంతోమంది మహిళలకు ఉద్యోగాలు కల్పించవచ్చు అని నిరూపించిన మాయా వివేక్.

- డాక్టర్ బండారు సుజాత శేఖర్
9866426640



కారులో సీటెవరికో..?

(మొదటిపేజీ తరువాయి)

ఆయన శ్రావణమాసంలోనే శుక్రవారమే తొలి జాబితాను విడుదల చేయటం గమనార్హం. అదే ఒరవడిని ఇప్పుడు కూడా కొనసాగిస్తారని ఆయా నేతలు అభిప్రాయపడుతున్నారు. అలా కుదరకపోతే మరో మంచి రోజైన సోమవారం (ఈనెల 21) జాబితాను విడుదల చేసే అవకాశాలున్నట్టు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఏదేమైనా కుదిరితే శుక్రవారం లేదంటే సోమవారం... ఈ రెండు రోజుల్లో ఏదో ఒకరోజు మాత్రం కచ్చితంగా కేసీఆర్ తొలి జాబితాను విడుదల చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తోంది. దీంతో నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇంటిలిజెన్స్ వర్గాలు, పార్టీలోని సీనియర్లు, కేసీఆర్ చేయించిన సర్వేల ప్రకారం... మొత్తం 30 నుంచి 49 మంది సిట్టింగులను మార్చాలని తేలింది. లేదంటే ఆయా స్థానాల్లో గులాబీ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కోక తప్పదన్నది ఆయా రిపోర్టుల సారాంశం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభావం బాగానే ఉన్నా... క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేల వైఖరి, వ్యక్తిగత పోకడ, కార్యకర్తలు, ప్రజల పట్ల వారు అనుసరించిన పద్ధతి ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయనేది సర్వేల్లో తేలింది. అందువల్ల అలాంటి వారందర్నీ మార్చాలని నివేదికలు స్పష్టం చేశాయి. అయితే సీఎం మాత్రం 49 మందిని కాకుండా 18 నుంచి 20 మంది వరకూ మార్చి.. తొలి జాబితాను తయారు చేశారని సమాచారం. ఒకేసారి 49 మందిని మారిస్తే... బలమైన నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లటం.. లేదంటే రెబల్‌గా బరిలోకి నిలవటం తదితర తలనొప్పులను ఎదుర్కోవాల్సి వస్తుందని భావించటమే దీనికి కారణం. ఈ కోణంలో ఆలోచించిన సీఎం... 20 మంది సిట్టింగుల వరకూ మార్చి కొత్త వారిని ఎంపిక చేసినట్టు వినికిడి. ఇవిపోను మిగతా సిట్టింగుల నియోజకవర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నా... తాను ఒకటికి, రెండు సార్లు పర్యటించి, ప్రచారాన్ని కొనసాగిస్తే ఆ వ్యతిరేకత కొట్టుకుపోతుందనే ధీమాతో ఆయన ఉన్నారు. ఈ క్రమంలో కేసీఆర్ విడుదల చేయబోయే తొలి జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

బాండ్ ఇస్తేనే బీ ఫారం

(మొదటిపేజీ తరువాయి)

హోదా కూడా లేకుండాపోయింది. అప్పటికే వరుస పరాజయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్‌ను ఇలాంటి పరిణామాలు మరింత దెబ్బతీశాయి. ఈ క్రమంలో గత రెండు ఎన్నికల్లో పార్టీ ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా పార్టీ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని భావిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒక్కో నియోజకవర్గం నుంచి తీవ్రంగా పోటీ పడుతున్నారు. వారిని పిల్టర్ చేయడంతోపాటు కొన్ని షరతులను విధిస్తున్నట్టు తెలిసింది.

బీజేపీ పాఠాలు...కాంగ్రెస్ గుణపాఠాలు

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో ఒకటికి మించి మరొకటి ఉన్నది. ముఖ్యంగా బీజేపీ దాదాపు 18 రాష్ట్రాల్లో నయనో, భయానో ఇతర పార్టీలకు చెందిన అనేక మంది శాసనసభ్యులను లోబర్చుకున్న విషయం తెలిసిందే. మెజార్టీ లేని చోట కూడా ఈ ఫిరాయింపులకు పాల్పడి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. చాలా చోట్ల బలమున్న ప్రభుత్వాలను సైతం కూల్చి తమ వైపుకు తిప్పుకుంది. తెలంగాణలో కూడా ఒకానొక దశలో రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అనే పరిస్థితిని తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే గత పరిణామాలు పునరావృత్తం కాకుండా ఏఐసీసీ దూరదృష్టితో ఆలోచిస్తున్నదని పార్టీ నేతలు అంటున్నారు. ఇటువంటి క్లిష్ట సమయంలో రేవంత్‌కు పార్టీ పగ్గాలు అప్పగించిన తర్వాత మళ్లీ వేగం పుంజుకుంది. కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నప్పటికీ, ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల ఎంపికలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని భావిస్తున్నది. అందులో భాగంగా వారు గెలిచిన తర్వాత ఈజీగా పార్టీ మారకుండా కాపాడుకునేందుకు ఇటువంటి మెలికలు పెడుతున్నట్టు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి.

సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం తాడోపేడో

(మొదటిపేజీ తరువాయి)

చూపిస్తాం.. సమస్యలను పరిష్కరించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తాం.. తొమ్మిదేండ్లుగా రవాణారంగ కార్మికుల కోసం ప్రభుత్వం ఏం చేసింది..? కార్మికుల కోసం కేరళ రాష్ట్రం తరహాతో ప్రభుత్వమే ఒక యాప్ రూపొందించాలి" అని రాష్ట్ర రవాణారంగా కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం రాష్ట్ర రవాణారంగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర సదస్సు నిర్వహించింది. జేఏసీ నాయకులు కె.అజయ్ బాబు(సీఐటీయూ), యాదగిరి(ఏఐటీయూసీ), ప్రవీణ్(ఐఎఫ్‌టీయూ), శ్రీనివాస్(బీఆర్‌టీయూ) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగం ట్రాన్స్‌పోర్టు రంగమేనని ప్రభుత్వం గుర్తించాలని, ఈ రంగంపై ఆధారపడి 20లక్షల కుటుంబాలున్నా.. వీరికి ఎలాంటి భద్రతా లేదన్నారు. వీరి సంక్షేమం, భద్రత కోసం తక్షణమే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పొట్టగొడుతున్న ఓలా, ఉబర్, పోర్టర్ ఆన్‌లైన్ యాప్‌లను నిషేధించి.. రవాణరంగ కార్మికుల కోసం కేరళ తరహాలో సవారీ యాప్ తీసుకురావాలన్నారు. కార్మికుల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా త్వరలో సీఐటీయూ తరపున తాము 'రైడర్' యాప్‌ను తీసుకొస్తామని, అందుకు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే.. ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంవీ యాక్ట్.. ట్రాన్స్‌పోర్టు రంగం నుంచి కార్మికులను శాశ్వతంగా దూరం చేసి కార్పొరేట్ శక్తులను కూర్చోబెట్టేందుకేనన్నారు. కార్మికుల బతుకులు మార్చేలా, భద్రత కల్పించేలా ఎంవీ యాక్ట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎంవీ యాక్ట్-19లో తీవ్రమైన సెక్షన్లు పెట్టింది కానీ.. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. కేరళ, తమిళనాడులో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినప్పుడు ఇక్కడేందుకు సాధ్యపడదని ప్రశ్నించారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కంటే.. హెల్మెట్, యూనిఫామ్ లేదని చలాన్లు వేసే దానిపై ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని విమర్శించారు.

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రవాణారంగ కార్మికుల సమస్యల తక్షణ పరిష్కరానికి లక్షమంది కార్మికులతో 'చలో ప్రగతి భవన్' కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్టు రంగం కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సూర్యం మాట్లాడుతూ.. తక్షణమే ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలు పెంచి, రోడ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్‌లను రద్దు చేయాలన్నారు. ఆటో పర్మిట్లపై నిషేధం ఎత్తివేసి 25 వేల కొత్త ఆటో పర్మిట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు వి.మారయ్య(బీఆర్టీయూ), వి.కిరణ్(ఐఎఫ్‌టీయూ), అమానుల్లాఖాన్, షేక్ సలావుద్దీన్(క్యాబ్ జాక్ చైర్మెన్), సతీష్(క్యాబ్ జాక్ కో-కన్వీనర్) మాట్లాడారు. రవాణారంగ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలను ఉధృతం చేయడంతోపాటు మంత్రుల నివాసాలు, ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడించాలని సదస్సులో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో క్యాబ్ యూనియన్ నాయకులు ఎ.నగేష్, సతీష్, తిరమలేష్ గౌడ్, రాజు గౌడ్, బి.ఆంజనేయులు, కిరణ్, ఆటో యూనియన్ నాయకులు ఎం.ఏ.సలీం, ఏ.సత్తిరెడ్డి, మీర్జా రఫత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టుకు సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : ఇటీవలి ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మతపరమైన సంఘాల నాయకులు చేసిన ద్వేషపూరిత ప్రసంగాలపై సీపీఐ(ఎం) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ పిటిషన్ దాఖలు చేశారు. షహీద్ అబ్దుల్లా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో ఇంప్లీడ్‌మెంట్ పిటిషన్ దాఖలు చేశారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ లాంటి సంస్థల నాయకులు ఢిల్లీలోని నాంగ్లోయ్, ఘోండా చౌక్‌తో పాటు వివిధ ప్రదేశాల్లో జరిగిన బహిరంగ సభల్లో మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టారని సీపీఐ(ఎం) నేతలు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. 'రాజ్యాంగ విలువలు, లౌకికవాదానికి వ్యతిరేకంగా మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టారు. దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి సమావేశాలు జరుగుతున్నాయి. ముస్లిం సమాజంపై ఆర్థిక, సామాజిక బహిష్కరణ చేయాలంటూ పిలుపునిచ్చారు' అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 153బీ, 295ఏ, 505(1) మొదలైన అనేక సెక్షన్ల ప్రకారం ఈ ప్రసంగాలు స్పష్టమైన నేరం. అలాంటి వారిపై పోలీసులు, పరిపాలన వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టులు ఆదేశించిన తర్వాతే ఆ ప్రసంగాలు తాత్కాలికంగా ఆగాయి. విద్వేషపూరిత ప్రసంగాలకు పాల్పడే వారిపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లోని పోలీసు అధికారులకు గత ఏడాది అక్టోబర్‌లో ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా పిటిషన్‌లో ప్రస్తావించారు.

ఈ నెల ప్రారంభంలో గురుగ్రామ్, నుహ్ జిల్లాలో మత ఘర్షణలు చెలరేగాయి. హర్యానాలోని నుహ్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో ముస్లింలను బహిష్కరించాలని చేసిన పిలుపులపై చర్య తీసుకోవాలని కోరుతూ పది రోజుల క్రితం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కూడా సీజేఐ డివై చంద్రచూడ్ ముందు విజ్ఞప్తి చేశారు. ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వ్యక్తులను 'గద్దర్లు' (ద్రోహులు)గా ముద్ర వేయాలని వ్యక్తులను కోరిన సందర్భాలు ఉన్నాయని సిబల్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు.

షాహీన్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్ సోషల్ మీడియాలో కనిపించిన వీడియోపై ఆధారపడి ఉంది. ఇందులో సంహస్త్ హిందూ సమాజ్ హర్యానాలోని హిసార్‌లోని పొరుగు ప్రాంతం గుండా నడుచుకుంటూ పోలీసు అధికారుల సమక్షంలో నివాసితులు, దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేయడం స్పష్టంగా కనిపించింది.

మణిపూర్‌కు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

- నేటి నుంచి మూడు రోజుల పాటు పర్యటన

న్యూఢిల్లీ : అల్లర్లతో అట్టుడుగుతున్న మణిపూర్‌లో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పర్యటించనున్నది. నేటి (శుక్రవారం) నుంచి మూడు రోజుల పాటు ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను కలుసుకోనున్నది. అలాగే సహాయక శిబిరాలను సందర్శించి సమస్యలు తెలుసుకోనున్నది. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నేతృత్వంలో కేంద్ర కమిటీ సభ్యులు జితేంద్ర చౌదరి (సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కమిటీ కార్యదర్శి), సుప్రకాష్ తాలుక్దార్ (సీపీఐ(ఎం) అసోం రాష్ట్ర కార్యదర్శి), డెబ్లీనా హెంబ్రామ్‌లతో కూడిన నలుగురు సభ్యుల బృందం పర్యటించనున్నది. హింసాత్మక ఘటనలతో దెబ్బతిన్న ప్రాంతాలతో పాటు చురచంద్‌పూర్, మోయిరాంగ్, ఇంఫాల్‌లోని సహాయ శిబిరాలను కూడా సందర్శిస్తుంది. ప్రతినిధి బృందం ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అనుసూయా ఉయికేని, అనేక ఇతర పౌర సమాజ సంస్థలలో కూడా కలుస్తుంది.

ఏపీపీఎస్సీలో నారాయణ ఐఏఎస్ అకాడమి సత్తా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో నారాయణ ఐఏఎస్ అకాడమి సత్తాచాటింది. ఈ మేరకు నారాయణ గ్రూప్ డైరెక్టర్లు పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-1 పలితాల్లో 13 మంది డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైతే అందులో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావడం గర్వకారణమని తెలిపారు. ఎం భానుప్రకాశ్‌రెడ్డి, కె సాయి ప్రత్యూష, పి సువర్ణరెడ్డి డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికయ్యారని వివరించారు. పట్టుదల, నిరంతర కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదంటూ నారాయణ విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు.

న్యాయ శాఖకు ఆర్టీసీ బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

పంపారు. ఆసమయంలో గవర్నర్ స్థానికంగా లేకపోవడంతో బిల్లు రాజ్‌భవన్‌లోనే ఆగిపోయింది. అసెంబ్లీ సమావేశాలు ముగుస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో స్పందించిన గవర్నర్... ఆర్టీసీ బిల్లుపై పలు అభ్యంతరాలు, సందేహాలున్నాయనీ, వాటికి వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి సూచిస్తూ బిల్లుకు సమ్మతి తెలిపారు. అనంతరం ఆర్టీసీ బిల్లు-2023ను రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టింది. ఉభయ సభల ఆమోదం తర్వాత నిబంధనలమేరకు అసెంబ్లీ కార్యదర్శి బిల్లును మళ్లీ గవర్నర్ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపారు. అయితే, గతంలో తాము లేవనెత్తిన సందేహాలపై ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదని గవర్నర్ మళ్లీ వాటిని వెనక్కి పంపారు. ఆర్టీసీ బిల్లు వ్యవహారంలో గవర్నర్ లేవనెత్తిన సందేహాలకు న్యాయశాఖ కార్యదర్శి ఇచ్చే సమాధానం ఆధారంగానే ఆర్టీసీ బిల్లుపై గవర్నర్ నిర్ణయం ఉంటుందని గవర్నర్ ప్రెస్ సెక్రటరీ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మరో కీలక విజయం

(మొదటిపేజీ తరువాయి)

విడిపోయింది. దీంతో ల్యాండర్ మాడ్యూల్ చంద్రుని కక్ష్యలో సొంతంగా తిరగనుంది. చివరిసారిగా బుధవారం నౌక కక్ష్య వేగాన్ని తగ్గించినట్టు ఇస్రో ప్రకటించింది. శుక్రవారం సాయంత్రం డి-ఆర్బిట్ -1 ప్రక్రియ చేపట్టనున్నారు. అనంతరం ఈ నెల 20న మరోసారి డి- ఆర్బిట్ -2 ప్రక్రియ చేపట్టనున్నట్టు ఇస్రో ప్రకటించింది. ఆగస్టు 23న ల్యాండర్ చంద్రునిపై అడుగుపెట్టనున్నట్టు తెలిపింది. జీఎస్ఎల్‌వీ మార్క్ 3 ద్వారా జులై 14న ఇస్రో చంద్రయాన్-3ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి లూనార్ వేగాన్ని క్రమంగా తగ్గిస్తూ.. ఆగస్ట్ 5న చంద్రుని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. చంద్రయాన్-3 మిషన్ ల్యాండర్‌కు భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి పేరుపెట్టారు.

వేసవిలో పనిచేసిన వారికి సంపాదిత సెలవులివ్వాలి : టీఎస్‌జీహెచ్‌ఎంఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతేడాది వేసవి సెలవుల్లో విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను మంజూరు చేయాలనీ, అందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అసంపూర్ణమని తెలిపారు. వేసవి సెలవుల్లో పనిచేసిన కాలాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఈఎల్స్ ప్రిజర్వ్ చేయాలని సూచించారు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం వారు గతేడాది ఏప్రిల్ 25 నుంచి మే 21 వరకు పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించారని గుర్తు చేశారు. కానీ విద్యాశాఖ అధికారులు ఆ కాలానికి సంపాదిత సెలవులు మంజూరు చేయొద్దంటూ ఉత్తర్వులిచ్చారని తెలిపారు. నిబంధనల ప్రకారం పని చేసిన కాలానికి సంపాదిత సెలవులు తప్పనిసరిగా మంజూరు చేయాలని పేర్కొన్నారు.

సాంకేతిక విద్యాశాఖలో 485 మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపు

- ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంకేతిక విద్యాశాఖలో 485 మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిపాటు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత కల్లెపు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 228 మంది కాంట్రాక్టు ప్రాతిపది కన, 257 మంది ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని ఈ ఏడాదిపాటు ఏప్రిల్ ఒకటి నుంచి మార్చి 31 వరకు కొనసాగిస్తున్నట్టు తెలిపారు.



రవితేజ

టైగర్ దండయాత్ర మొదలైంది

రవితేజ, నూతన దర్శకుడు వంశీ కాంబినేషన్‌లో అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న పాన్ ఇండియన్ ఫిల్మ్ 'టైగర్ నాగేశ్వరరావు'. ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ గ్లింప్స్ యావత్ దేశాన్ని షేక్ చేశాయి. అలాగే ది గ్లోరీ ఆఫ్ ఇండియాస్ బిగ్గెస్ట్ థీఫ్-టైగర్ నాగేశ్వరరావు గ్లింప్స్ విడుదలై అందర్నీ అలరించింది. తాజాగా రిలీజైన టీజర్‌తో టైగర్ దండయాత్ర మొదలైంది. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, దేశంలోని అనేక ప్రాంతాలలో దొంగతనాలు చేసిన స్టూవర్ట్‌పురం దొంగ టైగర్ నాగేశ్వరరావు మద్రాస్ సెంట్రల్ జైలు నుండి పరారీలో ఉన్నారనే వార్తా కథనంతో టీజర్ ప్రారంభమవుతుంది. మునుపెన్నడూ ఇలాంటి ఘటన జరగకపోవడంతో పోలీసులు షాక్ అవుతారు.

టైగర్ జోన్‌లో పనిచేసిన మురళీశర్మ ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా టైగర్ నాగేశ్వరరావులోని అరుదైన నైపుణ్యాలను వివరిస్తారు.'నాగేశ్వరరావు పాలిటిక్స్‌లోకి వెళ్లుంటే వాడి తెలివితేటలతో ఎలక్షన్స్‌లో గెలిచేవాడు. స్పోర్ట్స్‌లోకి వెళ్లుంటే వాడి పరుగుతో ఇండియాకి మెడల్ గెలిచేవాడు. ఆర్మీలోకి వెళ్లుంటే వాడి ధైర్యంతో ఒక యుద్ధమే గెలిచేవాడు. దురదృష్టవశాత్తు, వాడొక క్రిమినల్ అయ్యాడు' అని టైగర్ నాగేశ్వరరావు సామర్థ్యాలను మురళీ శర్మ వివరిస్తారు.

టైగర్ నాగేశ్వరరావు చిన్నతనంలోనే నేరాలు చేయడం ప్రారంభించడంతో చిన్నప్పటి నుంచి వైల్డ్ స్వభావం కలిగి ఉంటాడు. రైలు ఎపిసోడ్ పాత్ర ధైర్యాన్ని చూపిస్తుంది. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 20న విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన- దర్శకత్వం : వంశీ, నిర్మాత: అభిషేక్ అగర్వాల్.

నవచిత్రం

చీకటి యుగాల నేపథ్యంలో భ్రమయుగం

ప్రత్యేకంగా హర్రర్, థ్రిల్లర్ జోనర్ చిత్రాలను నిర్మించడానికి నిర్మాత చక్రవర్తి రామచంద్ర స్థాపించిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మాణ సంస్థ గురువారం ప్రారంభమైంది. అలాగే ఈ సంస్థ ప్రారంభం రోజునే తాము నిర్మించబోయే మొదటి సినిమా 'భ్రమయుగం'ని ఘనంగా ప్రకటించడం విశేషం.



మమ్ముట్టి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ సదాశివన్ రచన-దర్శకత్వం చేస్తున్నారు. ఈ సందర్భంగా మమ్ముట్టి మాట్లాడుతూ, 'ఇదొక ఉత్తేజకరమైన చిత్రం. నేను మునుపెన్నడూ పోషించని పాత్రను పోషిస్తున్నందున ఈ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. దర్శకుడు రాహుల్ అద్భుత ప్రతిభ, నిర్మాతలు రామ్-శశిల అభిరుచి ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకం చేశాయి' అని అన్నారు. 'భ్రమయుగం' అనేది కేరళలోని చీకటి యుగాల నేపథ్యంలో సాగే కథ'అని రచయిత, దర్శకుడు తెలిపారు.

నిర్మాతలు చక్రవర్తి రామచంద, ఎస్.శశికాంత్ మాట్లాడుతూ,'మమ్ముక్కా అసమానమైన ఇమేజ్‌తో ఈ చిత్రం మరో స్థాయికి వెళ్తుంది. 'భ్రమయుగం' అనేది ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి మా దర్శకుడు రాహుల్ సృష్టించిన అద్భుత ప్రపంచం' అని చెప్పారు. ఈ చిత్రాన్ని కొచ్చి, ఒట్టపాలంలో భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నారు. వైనాట్ స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభంలో మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఇలాంటి పాయింట్‌తో సినిమా రాలేదు

సంతోష్ శోభన్ హీరోగా, రాశీ సింగ్, రుచిత సాధినేని హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్ కుమార్'. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై శివ ప్రసాద్ పన్నీరు నిర్మించిన ఈ చిత్రంతో రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) రిలీజ్ అవుతోంది.

ఈ సందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడుతూ, 'చాలా కాలం, చాలా తెలుగు సినిమాల్లో కళ్యాణ మండపం మీద క్లైమాక్స్ ఉండే సినిమాలు కొన్ని ఉన్నాయి. అక్కడకు హీరో వచ్చి హీరోయిన్‌కి, ఆమె ఫాదర్‌కి కలిపి ఏవో నాలుగు నీతులు చెప్పి హీరోయిన్‌తో వెళ్లిపోతాడు. కానీ.. అక్కడొకడు మిగిలిపోతాడు. వాడి పరిస్థితేంటో తెలీదు.. ఎంత మందికి కార్డులిచ్చాడో.. ఎన్ని అప్పులు చేశాడో..బట్టలు ఎలా కొనుకున్నాడో?.. అనే విషయాలను ఎవరూ పట్టించుకోరు. అలాంటి వాడిపై దర్శకుడు అభిషేక్ చేసిన సినిమానే 'ప్రేమ్ కుమార్'. వందేళ్ల భారతీయ సినిమాల్లో ఎన్నో క్యారెక్టర్స్, ఎన్నో సినిమాలు వచ్చాయి. ఓ ఆర్టిస్ట్ లైఫ్‌లో ఇప్పటి వరకు చెప్పని కథో, ఎవరు చేయని పాత్రను ఎలివేట్ చేయటం అనేది పూర్తిగా కొత్తగా ఉంటుంది. ప్రేమ్ కుమార్ అనే యువకుడు అతి తెలివి. అది వాడికి పనికి రాదు. దురదృష్టవంతుడు. ఏది స్టార్ట్ చేసినా వర్కవుట్ కాదు. చివరకు అనేక రిస్కులు చేసి పెళ్లి చేసుకుంటాడు. అభిషేక్ కొన్ని సినిమాల్లో నటుడిగా కూడా చేశాడు. తర్వాత దర్శకుడు కావాలని అనుకున్నప్పుడు ఈ కథను తయారు చేసుకున్నాడు. డైరెక్టర్‌గా ముందు తను నన్ను నమ్మాడు. అలాగే నాకు కథతోపాటు క్యారెక్టర్ బాగా నచ్చింది. పైగా ఇందులో కామెడీ బాగా ఉంది. ఎప్పటికప్పుడు భిన్నమైన సినిమాలు చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు రైట్ థియేట్రికల్ సక్సెస్ రాలేదు. నేను చేసిన సినిమాలన్నీ కరెక్ట్‌గానే ఎంచుకున్నానా? అంటే లేదనే అంటాను. కానీ ఈ సినిమా ఆ కొరతను తీరుస్తుందని అనుకుంటున్నాను. ఇందులో నా బాడీ లాంగ్వేజ్, డైలాగ్స్ అన్నీ కొత్తగా ఉంటాయి. జంధ్యాల, వంశీ, ఇవివి.. స్టైల్‌లో ఆకట్టుకుంటుందనుకుంటున్నాను. ప్రస్తుతం యువీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేయబోతున్నాను. అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో మరో సినిమా ఉంటుంది. త్వరలోనే వీటి వివరాలు చెబుతాను.

పెళ్లి పై సినిమాలు చేస్తుంటే మీ పెళ్లి గురించి ఇంట్లో అడగటం లేదా అనేది చాలా మంది అడుగుతున్నారు. అయితే మా ఇంట్లో దీనికి భిన్నంగా నెక్ట్స్ సినిమా ఎప్పుడు అని అడుగుతున్నారు. ఇప్పటికైతే పెళ్ళి ఆలోచన అస్సలు లేదు. పెళ్లి బట్టలు చూస్తుంటే డిప్రెషన్ వచ్చేస్తుంది.. పెళ్లి తతంగం వద్దనిపిస్తుంది. చేసుకుంటే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటాను (నవ్వుతూ).



సంతోష్ శోభన్

భిన్న కాన్సెప్ట్‌తో రాక్షస కావ్యం

నవీన్ బేతిగంటి, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'రాక్షస కావ్యం'. ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్‌లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నవీన్ రెడ్డి, వసుందరదేవి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. శ్రీమాన్ కీర్తి దర్శకుడు. గురువారం ఈ సినిమా టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బలగం దర్శకుడు వేణు యెల్దండి, హీరో తిరువీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిర్మాత దాముురెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాతో ఒక భిన్నమైన ప్రయత్నం చేశాం. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి ఒక కొత్త తరహా సినిమా నిర్మించాం. మా మూవీ ఒక డార్క్ కామెడీలా అనిపించవచ్చు. కానీ మంచి హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయి. ప్రతి క్యారెక్టర్ మీకు పరిచయం ఉన్నట్లు, కథ మన చుట్టూ జరుగుతున్నట్లు అనిపిస్తుంది' అని తెలిపారు.



'రాక్షస కావ్యం' చిత్ర బృందం

'నా లైఫ్ టైమ్‌లో గుర్తుండే సినిమా అవుతుంది. ఇదొక డిఫరెంట్ సినిమా అని చూశాక మీరే చెబుతారు. టీజర్ ఎంత బాగుందో సినిమా కూడా అంతే ఆసక్తికరంగా ఉంటుంది' అని హీరో నవీన్ బేతిగంటి అన్నారు.

దర్శకుడు శ్రీమాన్ కీర్తి మాట్లాడుతూ, 'పురాణాల్లోని జయ విజయులు ఒక్కో యుగంలో ఒక్కో రాక్షసుల్లా పుట్టారు. వాళ్లు ఇప్పుడు కలియుగంలోకి వస్తే ఎలాంటి పనులు చేస్తారనే ఫిక్షనల్ పాయింట్‌తో ఈ సినిమా ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరించే సినిమా ఇది' అని చెప్పారు.

ఉపాధి వర్క్‌సైట్‌లపై డ్రోన్ నిఘా

ఎంజీఎన్ఆర్ఈజీఏపై పర్యవేక్షణ పెంపు

- మోడీ సర్కారు నిర్ణయం
- రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు
- ప్రత్యేకంగా ఎలాంటి నిధులూ కేటాయించని వైనం
- కేంద్రం తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం





న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పథకంపై కేంద్రంలోని మోడీ సర్కారు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. కేంద్రం పలు చర్యలతో ఈ పథకాన్ని నీరు గార్చేయత్నం చేస్తున్నది. ఇందుకు మోడీ సర్కారు గతంలో తీసుకున్న నిర్ణయాలే దీనికి ఉదాహరణగా చెప్పొచ్చు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం గ్రామీణ ప్రాంతాల్లోని పేదలను ఆదుకున్న ఈ పథకంపై మోడీ సర్కారు చిన్న చూపే చూస్తున్నది. ఏటికేడు ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధిస్తూ 'ఉపాధి'కి గండి పడేస్తున్నది. అంతేకాకుండా ఆధార్‌కార్డును అనుసంధానిస్తూ కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన నిర్ణయం సైతం ఈ కోవకు చెందినదేనని నిపుణులు, విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

ఇప్పుడు మరొక ముందడుగు వేసిన కేంద్రం.. ఉపాధి పథకంపై డ్రోన్ నిఘాను తీసుకొచ్చింది. ఉగ్రవాదుల కదలికలు, శత్రుదేశాల సరిహద్దుల్లో అక్కడి సైనికుల కదలికల గురించి తెలుసుకోవడానికి ఉపయోగించాల్సిన డ్రోన్లను.. ఈ పథకం కింద వర్క్‌సైట్‌లలో ఉపయోగించనున్నారు. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నది. డ్రోన్లను ఉపయోగించాలన్న నిర్ణయం తీసుకున్న మోడీ సర్కారు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్ణయం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చటంలో భాగమేనని నిపుణులు, విశ్లేషకులు తెలుపుతున్నారు. అయితే, ఉపాధి హామీ పని నాణ్యతను పెంచటానికి, అక్రమాలను కట్టడి వేసే చర్యలో భాగంగానే వీటిని ఉపయోగిస్తున్నట్టు కేంద్రం సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నది.

పథకంపై ఇది సాంకేతిక జోక్యం

మంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం(ఎస్ఓపీ) ప్రకారం.. డ్రోన్‌లు నాలుగు రకాల పర్యవేక్షణ కోసం ఉపయోగించబడతాయి. అవి.. కొనసాగుతున్న పనులను సర్వే చేయడం, పూర్తయిన పనులను తనిఖీ చేయడం, ఇంపాక్ట్ అసెస్‌మెంట్, ఫిర్యాదుల విషయంలో ప్రత్యేక తనిఖీ. " ఉపాధి పనులలో అవినీతి గురించి అనేక ఫిర్యాదులు మాకు క్రమం తప్పకుండా అందుతున్నాయి. రియల్ టైమ్ మానిటరింగ్, సాక్ష్యాలను సేకరించడం కోసం డ్రోన్‌లు ప్రత్యేకంగా సహాయపడతాయి" అని డ్రోన్ల వినియోగంపై సంబంధిత అధికారిక వర్గాలు వెల్లడించటం గమనార్హం. ఉపాధి కార్మికులకు చెక్ పెట్టేందుకు ప్రవేశపెట్టిన రెండవ అతిపెద్ద సాంకేతిక జోక్యం ఇది అని కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఉగ్రవాదులు, శత్రుదేశాల మీద, దేశ రక్షన కోసం ఉపయోగించాల్సిన డ్రోన్లనుఉపాధి హామీ వంటి ఒక పథకంలో వినియోగించటం కార్మికులను అవమానించే చర్య అని ఆరోపించాయి. ఈ ఏడాది మే 2022 నుంచి కేంద్రం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొబైల్ ఆధారిత అప్లికేషన్‌ని ఉపయోగించి అన్ని వర్క్‌సైట్‌ల హాజరును తప్పనిసరిగా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కార్మిక సంఘాలు గుర్తు చేశాయి. "సమర్థవంతమైన పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం కోసం, వర్చువల్‌గా పనుల ధృవీకరణ కోసం అంబుడ్స్‌పర్సన్ డ్రోన్ టెక్నాలజీ సౌకర్యాలను ఉపయోగించవచ్చని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది" అని ఎస్ఓపీ పేర్కొన్నది. అంబుడ్యాస్‌పర్సన్‌లకు అవసరమైన విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

అదనపు నిధులు లేవు

అయితే, ఈ డ్రోన్‌లను మోహరించడానికి కేంద్రం రాష్ట్రాలకు ఎటువంటి అదనపు నిధులను అందించడం లేదు. మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్మినిస్ట్రేటివ్ హెడ్ నుంచి అవసరమైన నిధులను తీసుకోవలసి ఉంటుంది. ఇది రాష్ట్ర ఉపాధి బడ్జెట్‌లో దాదాపు 10 శాతం కావటం గమనార్హం. డ్రోన్‌లను కొనుగోలు చేయడం కంటే, ఈ ప్రయోజనం కోసం డ్రోన్‌లలో ప్రత్యేకత కలిగిన ఏజెన్సీలను నియమించుకోవాలని కేంద్రం.. రాష్ట్రాలను ఆదేశించింది. డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ ప్రయోజనాల కోసం డ్రోన్‌ల నుంచి సేకరించిన వీడియోలు, ఫోటోలను నిల్వ చేయడానికి కేంద్రీకృ డ్యాష్‌బోర్డ్‌ను రూపొందించాలని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.

'ఉపాధిని దూరం చేసే చర్య'

కేంద్రంలోని మోడీ సర్కారు ఉపాధి హామీ పథకంపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని కార్మిక సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. బడ్జెట్‌లో కోతలు విధించటమే కాకుండా.. సాంకేతికత పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధిని దూరం చేసే చర్యలను బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్నదని ఆరోపించాయి. ఇలాంటి నిర్ణయాలను మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

ప్రతిష్టాత్మక ఆసియా, ప్రపంచకప్ ముంగిట టీమ్ ఇండియా.. ఐర్లాండ్‌తో టీ20 సవాల్‌కు సిద్ధమైంది. సిరీస్ ఫలితంపై పెద్దగా ఆసక్తి లేదు, కానీ కీలక ఆటగాళ్ల మ్యాచ్ ఫిట్‌నెస్‌పై ఫోకస్ కనిపిస్తుంది. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ కృష్ణలు మ్యాచ్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని చూస్తుండగా.. యువ ఆటగాళ్లు సెలక్టర్ల మెప్పు కోసం బరిలోకి దిగుతున్నారు. భారత్, ఐర్లాండ్ తొలి టీ20 నేడు.

ఫిట్‌నెస్ పరీక్ష!

- పేసర్లు బుమ్రా, ప్రసిద్‌పై ఫోకస్
- ఐర్లాండ్,భారత్ తొలి టీ20 నేడు

రాత్రి 7.30 నుంచి స్పోర్ట్స్18లో..

నవతెలంగాణ-డబ్లిన్

భారత్, ఐర్లాండ్ టీ20 సవాల్‌కు వేళాయే. బుమ్రా సారథ్యంలో యువ భారత్ మూడు మ్యాచుల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వచ్చింది. ఆసియా కప్ ముంగిట జట్టు ఎంపిక కోసం కొందరు ఆటగాళ్ల మ్యాచ్ ఫిట్‌నెస్ దృష్ట్యా నేడు తొలి టీ20 కీలకంగా మారింది. భారత టెలివిజన్ మార్కెట్‌కు అనుకూలంగా రాత్రి 7.30 గంటలకు భారత్, ఐర్లాండ్ తొలి టీ20 ఆరంభం. ఐర్లాండ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ఆరంభం అవుతుంది.

బుమ్రాపైనే దృష్టి : కెరీర్‌లో సుదీర్ఘ విరామం అనంతరం బుమ్రా తిరిగి గ్రౌండ్‌లోకి దిగుతున్నాడు. వరుస గాయాలు, సర్జరీలతో ఇబ్బంది పడిన బుమ్రా.. వరల్డ్ కప్ కోసం సన్నద్ధమవుతున్నాడు. అందుకోసం, బుమ్రా తొలుత మ్యాచ్ ఫిట్‌నెస్ చాటుకోవాలి. ఎన్‌సీఏ ప్రాక్టీస్ గేముల్లో రోజుకు 12 ఓవర్లు సంధించినా.. టీ20ల్లో రెండు స్పెల్స్‌లో, కుదిరితే ఓ స్పెల్‌లో నాలుగు ఓవర్లు సంధించటం బుమ్రాకు తాజా సవాల్. ప్రసిద్ కృష్ణ సైతం వన్డే జట్టులో కీలకం. దీంతో ఈ ఇద్దరు మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తే.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు సెలక్షన్ కమిటీ పని సులువు కానుంది. ఇక కేరళ స్టార్ సంజు శాంసన్‌కు జట్టులో చోటుపై సస్పెన్స్ కొనసాగుతుంది. కరీబియన్ పర్యటనలో విఫలమైన శాంసన్‌కు ఐర్లాండ్‌తో సిరీస్‌లోనూ అవకాశం ఇవ్వాలా? లేదంటే యువ వికెట్ కీపర్ జితేశ్‌కు చాన్స్ కల్పించాలా? అనే సందిగ్ధత కొనసాగుతుంది. హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ మిడిల్ ఆర్డర్ తన స్థానం నిలుపుకోనున్నాడు. ఐర్లాండ్‌పైనా తిలక్ జోరు కొనసాగితే ఆసియా కప్ జట్టులోనూ తెలుగు తేజాన్ని చూసే అవకాశం లేకపోలేదు.



ఐర్లాండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్‌లో టీమ్ ఇండియా క్రికెటర్లు, సహాయక సిబ్బంది

ఇక ఐర్లాండ్‌కు భారత్‌కు మంచి రికార్డు లేదు. అయినా, అగ్ర జట్టుతో సిరీస్‌లో ఉన్నతస్థాయి క్రికెట్ నైపుణ్యం ప్రదర్శించేందుకు ఆతిథ్య జట్టు ఎదురుచూస్తుంది. కెప్టెన్ ఆండ్రూ బల్బిర్నె, హ్యారీ టెక్టర్, లార్కాన్ టక్కర్, లెఫ్టార్మ్ స్పిన్నర్ జార్జ్ డాక్‌రాల్‌లు భారత్‌కు సవాల్ విసరాలని చూస్తున్నారు. లెఫ్టార్మ్ సీమర్ జోశ్ లిటిల్ ఐపీఎల్ ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్ ఆటగాడు. భారత్‌తో సిరీస్‌లో లిటిల్ నుంచి బిగ్ ఇంపాక్ట్‌ను ఐర్లాండ్ ఆశిస్తోంది.

ఎదురులేదు : మలాహైడ్, ది విలేజ్ స్టేడియంలో భారత జట్టుకు ఎదురు లేదు. ఇక్కడ ఐర్లాండ్‌తో నాలుగు టీ20ల్లో తలపడిన టీమ్ ఇండియా నాలుగింటా విజయాలు సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన మూడు ఇన్నింగ్స్‌ల్లోనూ టీమ్ ఇండియా 200 పైచిలుకు పరుగులు పిండుకుంది. ఇక్కడ రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన జట్టుకు విజయావకాశాలు మెండు. కానీ భారత్ టాస్, పిచ్ పరిస్థితుల్లో సంబంధం లేకుండా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది.

ఆటలు

తొలి రోజు కాంస్యం

- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్



బాకు (అజర్‌బైజాన్) : ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్ తొలి రోజు పోటీల్లో భారత్ కాంస్య పతకం సాధించింది. వ్యక్తిగత విభాగంలో నిరాశపరిచిన భారత షూటర్లు.. జట్టు విభాగంలో మెరిశారు. శివ నర్వాల్, సరబ్జోత్ సింగ్, అర్జున్ సింగ్ చీమలు వ్యక్తిగత మెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో టాప్-8లో నిలువలేకపోయారు. కానీ టీమ్ ఈవెంట్‌లో చైనా, జర్మనీ తర్వాతి స్థానంలో నిలిచి మెడల్ సాధించారు. శివ (579), సింగ్ (578), అర్జున్ (577) కలిపి 1734 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. మహిళల వ్యక్తిగత విభాగంలో (10 మీ ఎయిర్ పిస్టల్) ఇషా సింగ్, పాలక్, దివ్యలు వరుసగా 32, 40, 66వ స్థానాల్లో నిలువగా.. జట్టు విభాగంలో 11వ స్థానంతో సరిపెట్టుకున్నారు.

ఐఏఏఎఫ్ ఉపాధ్యక్షుడిగా సుమరివిల్ల

- ఏఎఫ్ఐ చీఫ్ అరుదైన ఘనత



బుదాపెస్ట్ : భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) అధ్యక్షుడు, మాజీ ఒలింపియన్ అదిల్లె సుమరివిల్ల అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య (ఐఏఏఎఫ్) ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం బుదాపెస్ట్‌లో జరిగిన ఐఏఏఎఫ్ ఎన్నికల్లో సుమరివిల్ల నలుగురు వైస్ ప్రెసిడెంట్లలో ఒకరిగా ఎన్నికై, ఎగ్జిక్యూటివ్ బోర్డులో నాలుగేండ్లు కొనసాగనున్నాడు. అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్యలో గత రెండు పర్యాయాలు కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన సుమరివిల్ల.. ఈసారి ఎగ్జిక్యూటివ్ బోర్డులో అడుగుపెట్టాడు. ఓ భారతీయుడు ఐఏఏఎఫ్‌లో ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావటం ఇదే ప్రథమం. ఇక ఇంగ్లాండ్ మాజీ ఒలింపియన్ సెబాస్టియన్ ముచ్చటగా మూడోసారి ఐఏఏఎఫ్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికయ్యాడు. అధ్యక్షుడిగా సెబాస్టియన్‌కు ఇదే చివరి టర్మ్ కానుంది. రూల్స్ ప్రకారం మూడు పర్యాయాల కంటే ఎక్కువగా అధ్యక్ష పదవిలో కొనసాగేందుకు వీల్లేదు.

ప్రతిభే ప్రామాణికం

సెలక్షన్స్‌పై శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్



హైదరాబాద్ : ఓయూలోని సైక్లింగ్ వెలోడ్రోమ్‌లో జరుగుతున్న రెజ్లింగ్, సైక్లింగ్ సెలక్షన్స్‌ను శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ గురువారం పరిశీలించారు. ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలే గీటురాయిగా ఉండాలని, ప్రతిభ ఆధారంగా సెలక్షన్స్ చేపట్టాలని సూచించారు. మెరుగైన వసతులు, నిపుణులైన కోచ్‌లతో శాట్స్ అకాడమీలు తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగానికి పునాదులుగా నిలుస్తున్నాయని.. ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని స్టేడియం అడ్మినిస్ట్రేటర్ ఏకెఎస్ గోకుల్‌కు సూచించారు.

వ్యూహాత్మక కన్సల్టెంట్‌గా ఎమ్మెస్కే

ఐపీఎల్ ఫ్రాంచైజీ ఎల్ఎస్‌జీ నియామకం



ముంబయి : భారత మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సరికొత్త ఇన్నింగ్స్‌కు సిద్ధమవుతున్నాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌కు వ్యూహాత్మక కన్సల్టెంట్‌గా నియమితులయ్యాడు. జస్టిన్ లాంగర్‌ను చీఫ్ కోచ్‌గా ప్రకటించిన ఎల్ఎస్‌జి యాజమాన్యం.. తాజాగా ఎమ్మెస్కేను సైతం వ్యూహ బృందంలోని తీసుకుంది. ఆంధ్ర క్రికెట్‌కు గతంలో డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్‌గా పని చేసిన ఎమ్మెస్కే ప్రసాద్.. లక్నో సూపర్‌జెయింట్స్ టైటిల్ సాధించేందుకు అవసరమైన ప్రతిభాన్వేషణ, నైపుణ్యాభివృద్ధి, అకాడమీ నిర్వహణలో కీలక పాత్ర పోషించనున్నారని ఎల్ఎస్‌జి ఓ ప్రకటనలో తెలిపింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





'చలో అదానీ గంగవరం పోర్టు' ఉద్రిక్తం

- ఇసుప కంచెలను దాటుకుంటూ దూసుకెళ్లిన వైనం
- మా భూముల్లో నిర్మించిన పోర్టుపై అదానీ పెత్తనమేంటని ఆగ్రహం
- జీతాలు, ఇతర సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం
- తీవ్ర పోలీసు నిర్బంధం, లారీచార్జి



వేలాదిగా తరలివచ్చిన కార్మికులు

విశాఖపట్నం: జీతాలు పెంచాలని, ఇతర సమస్యలనూ పరిష్కరించాలని గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఆధ్వర్యాన విశాఖపట్నంలో గురువారం తలపెట్టిన 'చలో అదానీ గంగవరం పోర్టు' కార్యక్రమానికి వేలాదిగా కార్మికులు కుటుంబాలతో తరలివచ్చారు. పోలీసులు తీవ్ర నిర్బంధం ప్రయోగించినా వెరవకుండా ఇనుప కంచెలను దాటుకుంటూ పోర్టు మెయిన్ గేటు వద్దకు దూసుకెళ్లారు. అత్యంత తీవ్ర ఉద్రిక్తతల నడుమ పోర్టు ముట్టడి కార్యక్రమం సాగింది.

పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ క్రమంలో కొందరు కార్మికులకు గాయాలయ్యాయి. మహిళలు సొమ్మసిల్లిపడిపోయారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ సాగిన ఈ కార్యక్రమంలో అదానీ పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున కార్మికులు నినాదాలు చేశారు. తమ భూముల్లో పోర్టు కట్టి.. తమపైనే పెత్తనం ఏంటని మండిపడ్డారు.

తొలుత పోర్టు కార్మికులు పెదగంట్యాడలోని తమ దీక్షా శిబిరం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోర్టుకు మహా ప్రదర్శనగా బయలుదేరారు. పోలీసులు ఆ మార్గంలో మూడు చోట్ల ఇనుప కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. అడ్డుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. అవేవీ కార్మికుల పోరును ఆపలేకపోయాయి. సీపీఐ(ఎం) విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, బి.జగన్, నాయకులు కొవిరి అప్పలరాజు, వైసీపీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జనసేన కార్పొరేటర్ దల్లి గోవింద కార్మికులకు మద్దతు తెలిపి వారిని ముందుకు నడిపించారు. ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. కార్మికులు గాయపడ్డారు. ఇద్దరు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు. పోలీసులు ఎంత నిర్బంధం ప్రయోగించినా కార్మికులు వెనక్కి తగ్గకుండా భుజం భుజం కలుపుతూ ఐక్యంగా పోర్టు మెయిన్ గేటు వరకూ దూసుకెళ్లారు. జీతాలైనా పెంచండి.. మా సముద్రాన్నైనా మాకు ఇచ్చేయండి అని డిమాండ్ చేశారు. అక్కడకు ఆర్‌డీఓ హుస్సేన్ సాహెబ్ చేరుకున్నారు. నాయకులతో మాట్లాడిన అనంతరం ఆయన పోర్టు యాజమాన్యంతోనూ చర్చించారు. అదానీ పోర్టు యాజమాన్యం కొన్ని సమస్యలను పరిష్కరిస్తుందంటూ ఆయన చెప్పుకురాగా కార్మికులు సంతృప్తి చెందలేదు. అవసరమైతే గేటును బద్దలు కొట్టుకుని లోపలకు వెళ్తామని నినదించారు. ఆర్‌డీఓ స్పందిస్తూ సమస్యలను వినతిపత్రం రూపంలో తనకు ఇవ్వాలని కోరగా కార్మికులు అలాగే చేశారు. వాటిపై పోర్టు యాజమాన్యం నాలుగు రోజుల సమయం కావాలని అడిగింది.

దీంతో కార్మికులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. గడువులోగా సమస్యలను పరిష్కరించకుంటే మళ్లీ పోర్టును ముట్టడిస్తామని హెచ్చరించారు. పోర్టు ముట్టడి నేపథ్యంలో తలెత్తిన తోపులాటలో కొద్ది మంది పోలీసులకూ గాయాలయ్యాయి. పోలీసుల లాఠీచార్జిని సీపీఐ(ఎం) విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఖండించారు.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు షాక్..

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి పొంగులేటి ముఖ్య అనుచరుడు



నవతెలంగాణ..హైదరాబాద్ బ్యూరో

మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడు అయిన తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. నిన్న మొన్నటి వరకు పొంగులేటితో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన.. అంతర్గత విబేధాలతో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో హైదరాబాద్‌లో తన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి కూడా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ స్వభావం తెలుసుకోవడానికి తెల్లం వెంకట్రావుకు నెలకంటే ఎక్కువ సమయం పట్టలేదని అన్నారు.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా

న్యూఢిల్లీ: కర్నాటక ఫలితాలతో షాక్‌లో ఉన్న బీజేపీ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించింది. ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించకముందే.. బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. 90 మంది ఎమ్మెల్యేలు ఉండే ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి జాబితాలో 21 మంది అభ్యర్థుల్ని ప్రకటించింది. 230 మంది ఎమ్మెల్యేలు ఉండే మధ్యప్రదేశ్ కోసం తొలి లిస్టులో 39 మందిని ఖరారు చేసింది.

ఇంటర్ ప్రవేశాల గడువు 31 వరకు పొడిగింపు

- బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల గడువును ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో చేరేందుకు అవకాశముందని తెలిపారు. ప్రయివేటు కాలేజీల్లో చేరాలంటే రూ.750 ఆలస్య రుసుం చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ఈనెల 31 వరకు చేర్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆ కాలేజీల జాబితాను పొందుపర్చామని వివరించారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

మున్సిపాల్టీల్లో రూ.21 వేలు, జీహెచ్ఎంసీలో రూ.24 వేలు ఇవ్వాల్సిందే

- సెప్టెంబర్ 30న నిరవధిక సమ్మె

ప్రకటన : పాలడుగు భాస్కర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న సిబ్బందినందర్నీ పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీలో పనిచేసేవారికి రూ.24వేలు, మున్సిపాల్టీల్లో పనిచేసేవారికి రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 30న నిరవధిక సమ్మె ప్రకటన చేస్తామని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని సీఐటీయూ సెంట్రల్ సిటీ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. అందులో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింహులు, ఉపాధ్యక్షులు ఇ.అంజయ్య, ఆర్.వాణి, డి.కిషన్, గుర్రం అశోక్, బాలనర్సింహ్మ, జినక శ్రీను, కార్యదర్శులు రాజనర్సు, వెంకటస్వామి, ఎం.శ్రవణ్‌కుమార్, జి.యాదమ్మ, పుట్ట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..మున్సిపల్ కార్మికులు వేతనాల పెంపు, హక్కుల కోసం దశలవారీగా పోరాటాలను నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు కరపత్రాల పంపిణీ, 25 నుంచి 30 వరకు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని కార్మికులకు సూచించారు.

31 మున్సిపల్ కమిషనర్లు, చైర్‌పర్సన్స్‌కు వినతిపత్రాలు అందజేయాలనీ, సెప్టెంబర్ ఐదో తేదీన ఎమ్మెల్యేల ఇండ్ల వద్ద ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11న మంత్రులకు సామూహికంగా వినతిపత్రాలు అందజేత, 12 నుంచి 20 వరకు కార్మికుల నుంచి సంతకాల సేకరణ, 20 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాతా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. జీపుజాతా ముగింపు సందర్భంగా 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ప్రయివేటుకెళితే రూ.లక్ష అడిగారు...

- ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రిలో అరుదైన వ్యాధికి చికిత్స
- చెవి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట మండలం వెంకట్రావు పేటకు చెందిన విద్యాసాగర్ (52)కు గత మూడేండ్లుగా చెవిలో ఏర్పడిన వ్యాధికి కోఠిలోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిలో గురువారం శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. చెవి నుంచి నిరంతరాయంగా చీము కారుతుండటంతో పలువురు చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్యుల వద్ద చికిత్స తీసుకుని, కరీంనగర్‌లో రెండు సార్లు ఆపరేషన్లు చేయించుకున్నప్పటికీ నయం కాలేదు. కొన్ని రోజులకు మూతి వంకరపోయి, అన్నం తినడం కష్టంగా మారి, కనురెప్ప కూడా మూసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో హైదరాబాద్‌లోని ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చూపించగా, అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అతనికి ఎడమ చెవికి సంబంధించిన "టింపానో జుగులార్ పారా గాంగ్లియోమా, గ్రేడ్ 4 ఫేషియల్ పరాలిసిస్" (గ్లోమస్ ట్యూమర్) ఉన్నట్టు నిర్ధారించారు. ఇది చెవిలో ఉండే రక్తనాళాల నుంచి పుట్టిన గడ్డ లాంటిది. విపరీతమైన రక్తస్రావం జరిగే అవకాశం ఉన్నటువంటి గడ్డ ఇది. చెవి లోపలి వరకు వ్యాపించి ముఖ్యమైన భాగాలను తినేసింది. ఇంకొన్ని రోజులు ఆపరేషన్ చేయించుకోకుంటే అది మెదడుకు వ్యాపించి ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉండేది. ఆపరేషన్ అనంతరం పేషెంటు స్థిమితంగా ఉన్నాడు. ఉదయం 10 గంటలకు



మొదలుపెట్టిన శస్త్రచికిత్స సాయంత్రం 5.20 గంటలకు ముగిసింది. ఈ ఆపరేషన్‌లో ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో డాక్టర్లు రవిశంకర్, సత్య కిరణ్, ఆశీష్, మీనా, శ్వేత మత్తు వైద్యులు ఉమా, ఉమా ప్రదీప, సదానందం, నిఖిల తదితరులు పాల్గొన్నారు. వరుసగా ఇలాంటి అరుదైన ఆపరేషన్లు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని హాస్పిటల్ సూపెరింటెంట్ డాక్టర్ శంకర్ ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ప్రజలు ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

- నేడు, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉంది. ఈ అల్పపీడనం రాబోయే మూడు రోజుల్లో ఉత్తర ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా వెళ్లే అవకాశముంది. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వానలు, పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. శుక్రవారం నాడు ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి జిల్లాల్లో... శనివారం నాడు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేశారు. గురువారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలో 126 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మంచిర్యాల జిల్లా కొత్తపల్లి మండలం దేవులవాడలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. 26 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది.

బీసీ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తులు

కమిషనర్ బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే బీసీ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన బీసీ, ఈబీసీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద విదేశాల్లో పీజీ విద్యను అభ్యసించాలనుకునే బీసీ,ఈబీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2023) సెప్టెంబర్ , అక్టోబర్ సెషన్‌కు సంబంధించి అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వచ్చే నెల ఒకటి నుంచి చివర వరకు ముగుస్తుందని తెలిపారు. ఇతర వివరాలకు, ఆన్‌లైన్‌అప్లికేషన్లకు http://www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

కలెక్టరేట్లపై సోలార్ ప్లాంట్లు..

- సూర్యాపేటలో 20న సీఎం కేసీఆర్‌చే ప్రారంభం : తెలంగాణ రెడ్కో చైర్మెన్ వై.సతీష్ రెడ్డి.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాలుష్య రహిత తెలంగాణ నిర్మాణంలో భాగంగా జిల్లాలో కొత్తగా నిర్మితమవుతున్న కలెక్టరేట్ భవనాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో)చైర్మెన్ వై సతీశ్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లోని సోలార్ ప్లాంట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నట్టు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కాంప్లెక్స్)లో 200 కిలోవాట్ల గ్రిడ్ అనుసంధానిత సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను తెలంగాణ రెడ్కో సంస్థ ఏర్పాటు చేసిందని తెలిపారు. పార్కింగ్ స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా.. పార్కింగ్ ఏరియాపై భాగంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం కలెక్టరేట్ కాంప్లెక్స్ లో హైటెన్షన్ సర్వీస్ లో నెలకు దాదాపు 14 వేల యూనిట్లకు పైగా విద్యుత్ ను వినియోగిస్తున్నారు. లోటెన్షన్ సర్వీస్‌లో మరో 14 వేల యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగమవుతోందని పేర్కొన్నారు. నెలకు 28వేల యూనిట్లకు పైగా విద్యుత్ అవసరం కాగా.. 200 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో 24వేల యూనిట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట జిల్లా సమీకత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కాంప్లెక్స్)లో 100 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దీని ద్వారా ఏటా లక్షా 44 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో 100 కిలోవాట్ సామర్థ్యంతో సోలార్ ప్లాంట్, కామారెడ్డి కలెక్టరేట్ కాంప్లెక్స్ లో మరో 100 కిలోవాట్ల సామర్థ్యం ఉన్న ప్లాంట్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ సోలార్ ప్లాంట్ ల నిర్వహణ బాధ్యతలు 20 ఏళ్ల పాటు తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివద్ధి సంస్థ చూసుకోనుందనీ, వినియోగ దారులకు ఇబ్బంది లేకుండా ప్లాంట్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా సంస్థే వాటిని సరిచేస్తుందని తెలిపారు. ఇతర కలెక్టరేట్ కాంప్లెక్స్‌లు, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసేందుకు అధికారులు చొరవ చూపాలని సతీశ్‌రెడ్డి కోరారు.

గోగూండా బిట్టూ బజరంగ్‌కి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

గురుగ్రామ్ : పోలీసులపై దాడి, బెదిరింపుల కేసులో అరెస్టయిన గో గూండా బిట్టూ బజరంగ్ అలియాస్ రాజ్‌కుమార్‌కు గురువారం నుహ్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఎసిపి ఉషా కుండా ఫిర్యాదు మేరకు నుహ్ సదర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం... 'నల్హార్ గుడికి కత్తులు, త్రిశూలాలు తీసుకుని వెళ్తున్న బిట్టూ భజరంగ్, అతని మద్దతుదారులను ఎసిపి ఉషా కుండు నేతృత్వంలో పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. బిట్టూ నాయకత్వంలోని మూక పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసింది. చంపుతామని బెదిరించింది. వాహనాల నుంచి ఆయుధాలను కూడా లాక్కుంది'. ఈ నెల 15న ఫరీదాబాద్‌లో బిట్టూను అరెస్టు చేశారు. అప్పటి నుంచి నుహ్ సదర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న బిట్టూను గురువారం నుహ్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఫరీదాబాద్ జిల్లా నీమ్కా జైలుకు తరలించారు.

మద్యం సిండికేట్

దరఖాస్తు చేసుకోకుండా అడ్డంకులు

- కమిషనర్ ఆఫీసు ప్రత్యేక కౌంటర్‌కు 100 దరఖాస్తులు
- ఇప్పటి వరకు 45వేలకుపైనే
- ఖజానాకు రూ.900కోట్ల ఆదాయం
- నేడు ఆఖరు తేది
- ఈ నెల 21న లాటరీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మద్యం దుకాణాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరగాలి. రాష్ట్రంలో ఏ మద్యం దుకాణానికైనా దరఖాస్తు చేసుకోవడానికి ఆయా జిల్లాలతో పాటు, హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. దరఖాస్తుల సమర్పణలో ఎవరైనా సిండికేట్‌గా ఏర్పడినా, ఎవరినైనా అడ్డుకున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరికీ అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేవారికి, సహకరించే వారిపై గట్టి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి' అని ఉన్నతాధికారుల సమావేశంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గతంలో స్పష్టంగా ప్రకటించారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. సిండికేట్ వ్యవహారం జోరుగా సాగుతున్నది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాలతోపాటు యాదాద్రి-భువనగిరి జిల్లా సిండికేట్ ప్రభావం తీవ్రంగానే ఉందని పలువురు బాధితులు చెబుతున్నారు.

రాష్ట్రంలో 2023-25 రెండేండ్లకుగాను మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం ఆబ్కారీ శాఖ ఈనెల 4న నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. శుక్రవారం సాయంత్రం 6గంటలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రకటించారు. 21న లాటరీ ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు 786 షాపులను ప్రత్యేకంగా కేటాయించారు. వీటిలో గౌడ కులస్తులకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయించారు. ఎస్టీలకు కేటాయించిన వాటిలో 95 దుకాణాలు షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయి. నాన్ షెడ్యూల్ ఏరియా గిరిజనులకు 36 దుకాణాలను కేటాయించారు.

నేడే ఆఖరు

మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరించడానికి శుక్రవారం సాయంత్రం 6గంటల వరకే గడువు ఉంది. దరఖాస్తుదారులు 6గంటల వరకు కౌంటర్ పరిసర ప్రాంతంలో చేరుకుంటే వాళ్ల దరఖాస్తులను సైతం తీసుకునేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఈనెల 21న లాటరీ నిర్వహించనున్నారు.

45 వేల దరఖాస్తులు... రూ.900 కోట్ల ఆదాయం

రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటి కోసం ఇప్పటివరకు 45వేల దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం సాయంత్రం 6గంటల వరకే గడువు ఉండడంతో వాటి సంఖ్య 50వేలు దాటే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అయితే 2021-2023 రెండేండ్లకుగాను 37,500 దరఖాస్తులు వచ్చాయి. అంటే దరఖాస్తుల ద్వారానే మొత్తం రూ. 750కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి మాత్రం గతం కంటే 7500 దరఖాస్తులు అధికంగా వచ్చాయి. 45వేల దరఖాస్తుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.900కోట్ల ఆదాయం వచ్చింది. శుక్రవారం సాయంత్రానికి దరఖాస్తులు 50వేల మార్క్ దాటే అవకాశముందని అధికారుల అంచనా. దీంతో ఆదాయం రూ.1000కోట్లే చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టే.



స్పెషల్ కౌంటర్‌కు



సిండికేట్ కారణంతో ఆయా జిల్లాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇబ్బంది తలెత్తకుండా హైదరాబాద్ లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. సిండికేట్ బెదిరింపులకు భయపడిన వాళ్లంతా హెడ్ ఆఫీసు కౌంటర్‌లో దరఖాస్తులను అందజేస్తున్నారు. గురువారం వరకు 100పైగానే దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. శుక్రవారం వరకు వీటి సంఖ్య 200లకు పెరిగే అవకాశమున్నట్టు సమాచారం. సిండికేట్‌గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా పరిస్థితి అలానే ఉందని పలువురు బాధితులు వాపోతున్నారు.

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో..

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మద్యం దుకాణాలకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రావడంలేదని తెలిసింది. ఉమ్మడి మెదక్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో ప్రభుత్వం ఆశించినంతగా ఆదరణ లేదు. అయితే ఒక్క నిజామాబాద్ నగరంలోని దుకాణాలకు తప్ప మిగిలిన జిల్లాల్లోని దుకాణాలకు గతేడాది వచ్చిన దరఖాస్తులకు సమానంగా అప్లికేషన్లు వచ్చినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ జిల్లాల్లో మద్యం టెండర్ల ప్రక్రియను పర్యవేక్షించడానికి ఓ ఉన్నతాధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ హటావో... దేశ్ - మహిళ బచావో..

- అక్టోబర్ 5న చలో ఢిల్లీ
- మహిళలు బతకలేని దేశంగా మారింది : ఐద్వా జాతీయ కన్వెన్షన్

న్యూఢిల్లీ : మహిళలు స్వేచ్ఛగా, గర్వంగా జీవించే హక్కును నిరాకరిస్తున్న దేశంగా భారత్ మారిందని ఐద్వా జాతీయ కన్వెన్షన్ తెలిపింది. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నదని, ఇది మనుస్మృతి, మతతత్వంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. 'ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని తరిమికొట్టండి, దేశాన్ని రక్షించండి, మహిళలను రక్షించండి (బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ హటావో.. దేశ్ బచావో, మహిళ బచావో) అనే నినాదాలు చేస్తూ అక్టోబర్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ మార్చ్‌కు కన్వెన్షన్ పిలుపునిచ్చింది. గురువారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జరిగిన కన్వెన్షన్‌లో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 1,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో హింసకు గురైన 15 మంది మహిళలు సదస్సులో మాట్లాడారు.



బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వ మహిళా వ్యతిరేక మత రాజకీయాలను నిరసిస్తూ వేలాది మంది మహిళలను సమీకరించాలని కన్వెన్షన్ తీర్మానించింది. ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రయత్నాలను సదస్సు ఖండించింది.

మహిళలపై దాడులు పెరిగాయి : బృందాకరత్

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రమాణాల నుంచి రక్తహీనత కాలమ్ మినహాయించబడిందని ఐద్వా సీనియర్ నేత బృందాకరత్ విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనీ, ఆహార పదార్థాలపైనా జీఎస్టీ విధించారని ఆరోపించారు. పెరుగుతున్న నిరుద్యోగం మహిళలకు అభద్రతను కలిగిస్తున్నదని అన్నారు.

ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నీటి సరఫరా, విద్యుత్, రవాణా, పారిశుద్ధ్య రంగాల ప్రయివేటీకరణను విమర్శించారు.

ఆరోగ్యంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చులో భారీగా కోత విధించడం వల్ల మహిళలపై భారం పడుతుందన్నారు. మహిళలపై దాడులు పెరుగుతున్నాయనీ, 2021లో సగటున రోజుకు 86 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు.

కత్వా, ఉన్నావ్, హత్రాస్‌లలో మహిళలపై దాడులకు పాల్పడిన వారికి రాజకీయ ప్రోత్సాహం ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పోక్సో చట్టాన్ని తప్పించేందుకు కఠోర ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, మణిపూర్ అల్లర్లు, హర్యానా వివాదంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ కన్వెన్షన్ లో ఐద్వా అధ్యక్షురాలు పికె శ్రీమతి టీచర్, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే డిక్లరేషన్ పత్రాన్ని సమర్పించారు. వివిధ సెషన్లలో చర్చలు జరిగాయి. ఈ కన్వెన్షన్‌లో సుభాషిణి అలీ, ఎస్. పుణ్యవతి, సిఎస్ సుజాత, ఆశా శర్మ, ప్రొఫెసర్ అర్చనా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సొంతంగా ఆలోచించే శక్తి లేని బీజేపీ సర్కార్...

- కేసీఆర్ పథకాలను కాపీ కొడుతున్న మోడీ : తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు ప్రజా సంక్షేమం పట్ల సొంతంగా ఆలోచించే శక్తి లేదని తెలంగాణ ఫుడ్స్ ఛైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల సంక్షేమం సీఎం కేసీఆర్ తెచ్చిన పథకాలను కాపీ కొట్టి, పేర్లు మార్చి కేంద్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు తెస్తే కేంద్రం కిసాన్ సమ్మాన్ యోజన, బీఆర్‌ఎస్ సర్కార్ మిషన్ భగీరథను విజయవంతం చేస్తే, బీజేపీ సర్కార్ హర్ ఘర్ జల్ అనీ, సీఎం కేసీఆర్ దళిత బంధు, బీసీ ఆర్థిక సాయం, మైనార్టీలకు సాయంతో ముందుకొస్తే, పీఎం మోడీ విశ్వకర్మ అంటున్నారని ఎద్దేవా చేశారు. దీంతో సీఎం కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరమనే విషయం స్పష్టమైందని తెలిపారు. కేంద్రం కాపీ కొడుతున్న విషయం బీజేపీ నేతలకు కనిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు.

ఆందోళకరంగా గర్భాశయ క్యాన్సర్ కేసులు

న్యూఢిల్లీ : గర్భాశయ క్యాన్సర్ కేసులు, మరణాల విషయంలో ఆసియాలో మన దేశం ఐదో స్థానంలో ఉంది. అంతర్జాతీయ పరిశోధకులు ఇటీవల 'ది లాన్సెట్'లో ప్రచురించిన పత్రం ఈ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను విశ్లేషించింది.



ఈ వ్యాధి మన దేశంలో ఆందోళనకర స్థాయిలో ఉన్నదని తెలిపింది. ఎయిమ్స్ (న్యూఢిల్లీ), పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా క్యాన్సర్ సెంటర్, హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్, వారణాసిలోని టాటా మెమోరియల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ నివేదికను రూపొందించారు.

2020లో ప్రపంచంలో చోటుచేసుకున్న గర్భాశయ క్యాన్సర్ మరణాలలో 90% మరణాలు పేద, ఓ మాదిరి ఆదాయం కలిగిన దేశాలలో జరిగినవేనని నివేదిక తెలిపింది. ఆ దేశాలలో వ్యాధి ముదురుతున్న దశలోనే 60% మంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. అదే సంపన్న దేశాలలో అయితే ఆ దశలో మరణిస్తున్న మహిళలు 30% మాత్రమే. ఆసియాలో కొత్తగా 3.5 లక్షల గర్భాశయ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని, ప్రపంచంలో నమోదైన కేసులలో ఇవి 58% అని నివేదిక తెలియజేసింది. 2020లో ఆసియాలో రెండు లక్షల మంది మహిళలు ఈ వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన పపిల్లోమా వైరస్ నివారణకు పెద్ద ఎత్తున వాక్సినేషన్ చేపట్టాలని పరిశోధకులు సూచించారు.

టెట్‌కు తగ్గిన ఆదరణ

- ఈసారి 2.91 లక్షల దరఖాస్తులు
- గతంకంటే 1,51,314 తక్కువ
- సెప్టెంబర్ 15న రాతపరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు గడువు బుధవారం అర్ధరాత్రి 12 గంటలతో ముగిసింది. అయితే టెట్‌కు ఆదరణ తగ్గింది. ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు మొగ్గు చూపలేదు. గతసారి కంటే ఈసారి 1,51,314 దరఖాస్తులు తగ్గడమే ఇందుకు నిదర్శనం. ఇంకోవైపు ప్రాథమిక పాఠశాలల్లో బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు బీఎడ్ అభ్యర్థులు అనర్హులంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో పేపర్-1కు దరఖాస్తులు తగ్గడానికి కారణంగా ఉన్నది. ఇప్పటికే టెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎక్కువ మంది మళ్లీ దరఖాస్తు చేయలేదు. ఇవన్నీ కారణాలతో ఈసారి దరఖాస్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. గతేడాది జూన్ 12న నిర్వహించిన టెట్‌కు పేపర్-1కు 3,51,476 మంది, పేపర్-2కు 2,77,893 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ ఏడాది పేపర్-1కు 2,69,557 మంది, పేపర్-2కు 2,08,498 మంది కలిపి 2,91,058 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 టెట్ రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

టెట్ దరఖాస్తుల వివరాలు

టెట్ నిర్వహణ తేదీ	దరఖాస్తులు	
	పేపర్-1	పేపర్-2
2022, జూన్ 12	3,51,476	2,77,893
2023, సెప్టెంబర్ 15	2,69,557	2,08,498

రాష్ట్రంలో వైద్యసేవలు భేష్

- జాన్ కైపర్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వైద్యసేవలు బాగున్నాయని నెదర్లాండ్స్ వైద్యారోగ్యశాఖ మంత్రి జాన్ కైపర్స్ కితాబిచ్చారు. గురువారం ఆయన తన ప్రతినిధులతో కలిసి నిమ్స్‌లోని క్యాన్సర్, యూరాలజీ విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు బాగున్నాయని ప్రశంసించారు. నిమ్స్ ఆస్పత్రి ప్రతిష్ట గురించి విని స్వయంగా చూసేందుకు వచ్చినట్టు తెలిపారు.

అవతరించిన ఆరోగ్య తెలంగాణ

- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పటిష్టమైన చర్యలతో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా అవతరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ తెలిపింది. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం తెలంగాణలో 56 మెడికల్ కాలేజీలుండగా, అందులో ప్రభుత్వ రంగంలో 28 ఉన్నాయి.. ఎంబీబీఎస్ సీట్లు 2,850 నుంచి 8,515కు పెరిగాయి. పీజీ మెడికల్ సీట్లు 2,890, సూపర్ స్పెషాలిటీ సీట్లు 206 అందుబాటులో ఉన్నాయి. డాక్టర్, నర్సింగ్, పారామెడికల్ పోస్టులు 22,455 భర్తీ చేశారు. కొత్తగా మరో 26,978 పోస్టులు మంజూరు చేశారు. భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. జీహెచ్‌ఎంసి ప్రాంతంలో ఉన్న 350 బస్తీ దవాఖానాలుండగా, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 434 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.



రాష్ట్రవ్యాప్తంగా 20 తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ లున్నాయి. "ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఆరోగ్యశ్రీ" పథకాలను 18 మే 2021న విలీనం చేశారు. దీంతో ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి గరిష్ట కవరేజీ పరిమితి రూ.2 లక్షల నుండి రూ.5 లక్షలకు పెరిగింది. ఎంప్లాయీ అండ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం కింద 344 ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల్లో 12,04,654 మంది ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలందుతున్నాయి. 2022 వరకు 67,049 మంది రోగులు డయాలసిస్ కోసం ప్రభుత్వం రూ.698.08 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 108 అంబులెన్స్‌లు 455 వాహనాలు, 102 వాహనాలు 300 పని చేస్తుండగా, కొత్తగా 33 నియోనాటల్ అంబులెన్స్‌లను ప్రారంభించింది.



నిమ్స్ ఆస్పత్రిని 1,800 పడకల నుంచి 3,800కు, నాలుగు టిమ్స్ ఆస్పత్రుల్లో 4,000 పడకలు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మరో 2 వేల పడకలు అదనంగా సమకూరనున్నాయి. ఒక్కో పల్లె దవాఖానాకు రూ.20 లక్షలతో పక్కా భవనాలను నిర్మిస్తున్నది. కంటి వెలుగు మొదటి విడతలో 1.54 కోట్ల మందికి, రెండో విడతలో 1.61 కోట్ల మందికి పరీక్షలు నిర్వహించారు. పాలియేటివ్ కేర్ కోసం రాష్ట్రంలో 33 సంరక్షణ, సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఆర్టీపీసీఆర్ ల్యాబొరేటరీలు

ప్రస్తుతం రాష్ట్రంలో 27 ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌లు పనిచేస్తున్నాయి. కరోనా కంటే ముందు రాష్ట్రంలో ఆర్టీ పీసీఆర్ ల్యాబ్ కేవలం ఒకటి మాత్రమే ఉండేది. నిమ్స్‌లో ఏర్పాటు చేసిన కొబాస్ 8800 మెషిన్ రోజుకు 4000 కరోనా పరీక్షలు చేస్తుంది. మరో 8 ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌లను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో కనీసం ఒక్క ఆర్టీపీసీఆర్ ల్యాబ్ అయినా సేవలందించే అవకాశం ఏర్పడింది.

బీఎస్‌ఎన్‌ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల కన్నెర్ర

- ఔట్‌సోర్సింగ్ పేరుతో ఉద్యోగాలు ఊడగొడుతున్నారని మండిపాటు
- మోడీ ప్రభుత్వ విధానాలపై పోరాడాలని నిర్ణయం

కోల్‌కతా : మోడీ ప్రభుత్వ విధానాల కారణంగా బీఎస్‌ఎన్‌ఎల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడింది. ముఖ్యమైన ప్రయోజనాలను రద్దు చేయడం, ఉద్యోగ భద్రత కరువవడంతో వారి జీవితాలలో అనిశ్చితి నెలకొంది. 'బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థలో గత 20-25 సంవత్సరాలుగా ఉద్యోగులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయాల్సి రావడం దురదృష్టకరం. గతంలో వారికి కనీస వేతనాలు లభించేవి. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు చేకూరేవి. అయితే ఆ తర్వాత సర్వీస్ లెవల్ ఒప్పందం పేరుతో వాటన్నింటినీ ఉపసంహరించారు. కాంట్రాక్ట్ కార్మికులను వేధించేందుకు నూతన వేతన ఒప్పందాన్ని ఓ సాధనంగా వాడుకుంటున్నారు' అని తపస్ రంజన్ ఘోష్ అనే కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు.



కాంట్రాక్ట్ కార్మికులు అందరినీ ఈ ఒప్పందం పరిధిలో చేర్చలేదు. అప్పటి వరకూ వీరందరినీ బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థే నియమించేది. ఎప్పుడైతే ఒప్పందం అమలులోకి వచ్చిందో అప్పుడే ఈ బాధ్యత నుండి బీఎస్‌ఎన్‌ఎల్ వైదొలిగింది. దీంతో కాంట్రాక్ట్ కార్మికులకు లభిస్తున్న చట్టబద్ధమైన ప్రయోజనాలన్నీ పోయాయి. కొందరికి నెలకు ఐదు వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇటీవల కోల్‌కతాలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వ నిర్వాకం బయటపడింది. ప్రభుత్వ రంగంలోని బీఎస్‌ఎన్‌ఎల్‌ను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్న వైనంపై సమావేశంలో చర్చించారు. 4జీ, 5జీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడంతో పోటీ మార్కెట్‌లో ఇతర సర్వీసు ప్రొవైడర్ల నుండి సవాళ్లు ఎదుర్కొంటున్నామని పలువురు ప్రతినిధులు వాపోయారు. ప్రారంభంలో టెలికం శాఖ అధీనంలోనే టెలిఫోన్ మౌలిక సదుపాయాల వ్యవస్థ పని చేసేదని వారు గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా చేపట్టిన ఔట్‌సోర్సింగ్ ప్రక్రియ కారణంగా సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

గతంలో ఐదారు వేల మంది సిబ్బంది ఉంటే ఇప్పుడు వారిలో ఆరేడు వందల మంది మాత్రమే పని చేస్తున్నారని ఘోష్ చెప్పారు. యాజమాన్య బాధ్యతను నిర్వహించేందుకు బీఎస్‌ఎన్‌ఎల్ సుముఖంగా లేదని తెలిపారు. 'టెలికం శాఖ నుండి బీఎస్‌ఎన్‌ఎల్‌కు మారేటప్పుడు కాంట్రాక్ట్ కార్మికులను క్రమేపీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత దీనిని తుంగలో తొక్కారు. 23 సంవత్సరాల పాటు కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసినా అతనిని సర్వీస్ లెవల్ ఒప్పందం పేరుతో ఇంటికి సాగనంపారు' అని ఆయన వివరించారు.

ఏడవ వేతన కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని 22 రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు డిమాండ్ చేశారు. పైగా తమకు కాంట్రాక్టర్లు సకాలంలో జీతాలు కూడా ఇవ్వడం లేదని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా యాభై వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు లే-ఆఫ్ ఇవ్వాలని బీఎస్‌ఎన్‌ఎల్ యాజమాన్యం పథకం పన్నిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ప్రారంభించాలని సమావేశానికి హాజరైన ప్రతినిధులు నిర్ణయించారు.

తీస్తాకు అనుమతి నిరాకరణ

- ఐఐఎస్‌సీ నిర్వాకం
- సిబ్బంది జోక్యంతో సద్దుమణిగిన వివాదం

బెంగళూరు : నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ)లో విద్యా స్వేచ్ఛకు మరో ఎదురు దెబ్బ తగిలింది. 'మత సామరస్యం-న్యాయం' అనే అంశంపై ప్రసంగించేందుకు వెళుతున్న పౌర హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌ను బుధవారం సంస్థ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. చివరికి అధ్యాపకుల జోక్యంతో అనుమతించారు. ఐఐఎస్‌సీలోని ఓ విద్యార్థి సంఘం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సాయంత్రం ఐదు గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా దానికి కొద్ది గంటల ముందు అనుమతి నిరాకరిస్తున్నట్లు సమాచారం పంపారు. చివరికి అధ్యాపకుల జోక్యంతో తీస్తా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. వాస్తవానికి ఆడిటోరియంలో కార్యక్రమం జరగాల్సి ఉండగా క్యాంపస్‌లోని ఓ క్యాంటీన్ వెలుపల జరపాల్సి వచ్చింది. నలభై మంది విద్యార్థులను ఉద్దేశించి



తీస్తా, నలుగురు అధ్యాపకులు ప్రసంగించారు.

'చాలా రోజుల క్రితమే విద్యార్థి సంఘం అనుమతి తీసుకుంది. అయినప్పటికీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం జరిగింది' అని ఓ అధ్యాపకుడు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు చాలా మంది వచ్చారని, అయితే వారిని లోపలికి అనుమతించలేదని ఆయన చెప్పారు. రాజ్యాంగం భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించిందని, విద్యా సంస్థలు చర్చలను అడ్డుకునేందుకు ప్రయత్నించడం సబబు కాదని సమావేశానికి హాజరైన మరో సంస్థకు చెందిన అధ్యాపకుడు ప్రధానిల్ రాయ్ అన్నారు. కాగా ఈ సమావేశానికి అనుమతి ఇవ్వాల్సిందిగా 'బ్రేక్ ది సైలెన్స్' అనే విద్యార్థి సంఘం చాలా రోజుల క్రితమే ఐఐఎస్‌సీ అధికారులను కలిసిందని, అయితే వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదని 'టెలిగ్రాఫ్' పత్రిక తెలిపింది. చివరికి సమావేశం జరగాల్సిన రోజు ఓ విద్యార్థికి సమాచారం అందించారని, ఆడిటోరియంలో కార్యక్రమాన్ని నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారని వివరించింది.

కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఐఐఎస్‌సీ ఇలాంటి చర్చా కార్యక్రమాన్ని అడ్డుకోవడం ఇది మొదటిసారి కాదు. నటాషా నర్వాల్, దేవాంగన కలిగ హాజరవ్వాల్సిన ఓ కార్యక్రమాన్ని కూడా గత నెలలో అధికారులు రద్దు చేశారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు 2019లో వీరిద్దరినీ జైలుకు పంపారు. వీరి కార్యక్రమాన్ని రద్దు చేసిన అనంతరం 500 మందికి పైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ఐఐఎస్‌సీకి ఓ బహిరంగ లేఖ రాస్తూ విద్యా స్వేచ్ఛకు అటంకాలు సృష్టించవద్దని కోరారు.

బిజినెస్


ఈ నెల 25 నుంచి అతిపెద్ద అగ్రిటెక్ ఎక్స్‌పో



హైదరాబాద్ : ఆగస్టు 25 నుండి 27 వరకు అగ్రిటెక్ ఇండియా 2023 అతిపెద్ద అగ్రి ఎక్స్ పోను ఏర్పాటు చేస్తున్నామని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. బెంగళూరులోని బిఐఇసిలో మూడు రోజులపాటు 14వ ఎడిషన్ అగ్రిటెక్ ఇండియా 2023 అతిపెద్ద అగ్రి ఎక్స్ పో జరుగనుందని నిర్వాహకులు నక్వీ తెలిపారు. ఇందులో వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, వ్యవసాయ డ్రోన్లు, విత్తనాలు, వ్యవసాయ రసాయనం, గ్రీన్‌హౌస్, హైడ్రోపోనిక్స్, పరికరాల సరఫరాదారులు ఒకే వేదికపైకి రానున్నారని తెలిపారు. 20కి పైగా దేశాల నుండి వందలాది మంది ఎగ్జిబిటర్లు పాల్గొనున్నారని పేర్కొన్నారు.

వచ్చే మూడేళ్లలో 25% విద్యుత్ కార్లే..!

- మెర్సిడజ్ బెంజ్ ఇండియా సిఇఒ వెల్లడి



హైదరాబాద్ : వచ్చే మూడేళ్లలో తమ మొత్తం కార్ల అమ్మకాల్లో 25 శాతం విద్యుత్ వాహనాల వాటా ఉండొచ్చని మెర్సిడజ్ బెంజ్ ఇండియా ఎండి, సిఇఒ సంతోష్ అయ్యర్ తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ వాహనాల వాటా 4 శాతంగా ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన కొత్త జిఎల్‌సిని ఆవిష్కరించారు. ఇది పెట్రోల్, డీజిల్ వర్షన్లలో లభిస్తుందన్నారు. ఎక్స్‌షోరూం వద్ద జిఎల్‌సి 300 ధరను రూ.73.5 లక్షలుగా, జిఎల్‌సి220 డి ధరను రూ.74.5 లక్షలుగా నిర్ణయించామన్నారు. వచ్చే 12-18 మాసాల్లో మరో మూడు, నాలుగు కొత్త ఇవి కార్లను విడుదల చేయనున్నామని తెలిపారు. క్రమంగా ఈ రంగంలో తమ సామర్థ్యాన్ని పెంచనున్నామన్నారు. ఇప్పటికే తమ వినియోగదారులు ఇంటి వద్దనే ఇవి స్టేషన్లను ఏర్పాటు చేసుకున్నారన్నారు. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికీ ఇవిలపై రోడ్ ట్యాక్స్‌ను విధిస్తున్నాయని.. వీటిపై మినహాయింపును ఇవ్వాలని ఆయన కోరారు. భారత్‌లో రూ.2,700 కోట్ల పెట్టుబడులు పెడుతున్నామన్నారు.

నగరంలో తొలి స్టోర్‌ను తెరిచిన బే విండో

హైదరాబాద్ : ఫర్నిచర్, గృహాలంకరణ రంగంలోకి ప్రవేశిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్తలు సిద్ధాంత్, శివాని ఆనంద్‌లు ప్రకటించారు. ఈ క్రమంలోనే "బే విండో"ను ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్‌లో 30వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నూతన స్టోర్‌ను గురువారం వారు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధాంత్ మాట్లాడుతూ.. ఖాజానా గ్రూప్ నుండి వచ్చిన తాము నాణ్యతపై రాజీ పడకుండా అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. వచ్చే మూడేళ్లలో 10 నగరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

2030 నాటికి ఒఎన్‌జిసి లక్ష కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఒఎన్‌జిసి) ఈ దశాబ్దం ముగింపు నాటికి తక్కువ కార్బన్ ఇంధన రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఇందులో పునరుత్పాదన ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ విభాగాలపై దృష్టి పెడుతున్నట్లు తెలిపింది. కార్బన్ తగ్గించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలని నిర్దేశించుకున్నట్లు వెల్లడించింది. దేశంలో రెండు గ్రీన్ ఫీల్డ్ ఒ2సి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. కానీ ఆ వివరాలను వెల్లడించలేదు. పునరుత్పాదన ఇంధన రంగంలో 10గిగావాట్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది.

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌కు రూ.400 కోట్ల రెవెన్యూ

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ రూ.400 కోట్ల రెవెన్యూ సాధించినట్లు తెలిపింది. ఏడాదికేడాదితో పోల్చితే 41 శాతం వృద్ధి చోటు చేసుకున్నట్లు పేర్కొంది. మూడు మాసాల కాలంలో ఈ మార్క్ స్థాయిలో రెవెన్యూ సాధించడం ఇదే తొలిసారి అని తెలిపింది. బ్యాంక్ నికర లాభాల్లో 143 శాతం వృద్ధి నమోదయ్యిందని వెల్లడించింది.

ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ చైర్మెన్‌గా డాక్టర్ మధుశేఖర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ (ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యూ) పాలకమండలి చైర్మెన్‌గా డాక్టర్ మధుశేఖర్ బద్ధం నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండేండ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు గురువారం వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఎ.ఎం.రిజ్వీ ఒక ప్రకటన విడుదల చేశారు.

సమస్యలు పరిష్కరించారు...

- సీఎంకు, మంత్రి గంగులకు కృతజ్ఞతలు : రేషన్ డీలర్ల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి గంగుల కమలాకర్ కు రేషన్ డీలర్ల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల గృహ సముదాయంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను జేఏసీ అధ్యక్షులు నాయికోటి రాజు తదితర నాయకులు కలిశారు. తెలంగాణ రాకముందు తమకు మెట్రిక్ టన్నుకు రూ.200 ఉన్న కమిషన్ రూ.1,400 పెంచారనీ, ఎంఎల్‌ఎస్ పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం కోసం వే్బ్రిడ్జీల ఏర్పాటు, కరోనాతో చనిపోయిన డీలర్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం, అంత్యక్రియల కోసం రూ.10 వేల తక్షణ సాయం, షాపుల రెన్యూవల్ గడువు ఐదేండ్లకు పెంపు, వయో పరిమితిలో సడలింపులిచ్చారని తెలిపారు.

ఇంజినీరింగ్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ షురూ

- అందుబాటులో ఉన్న సీట్లు 19,724
- 22 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- షెడ్యూల్ మార్పులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. అయితే ఈ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్టీయూ మహబూబాబాద్, జేఎన్టీయూ పాలేరులో రెండు ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (కేపీఆర్ఎం), టీఆర్ఆర్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ (టీఆర్ఆర్ఎం) రెండు ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో కొత్త కోర్సులకు ప్రభుత్వం అనుమతిచ్చిందని పేర్కొన్నారు. శుక్రవారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. గురువారం నుంచి ఈనెల 22 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 26న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. అదేరోజు నుంచి 28 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. 27 నుంచి 29 వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. లేదంటే కేటాయించిన సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఈనెల 26న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలను విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో కన్వీనర్ కోటాలో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండు ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీల్లో 360 సీట్లు, రెండు ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో కొత్త కోర్సుల్లో 315 సీట్లు కలిపి మొత్తం 675 సీట్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయి. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.